
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



1-6-79
75 పైసలు



"అల్లావుద్దీన్ అద్భుతదీపం" శ్రీప్రియ



డూండీ సమర్పించు త్రిమూర్తి కంబైన్స్
సాటిలేని మేటి యాక్షన్ చిత్రం!
తప్పక చూడండి!
దొంగలకు సవాల్
దర్శకత్వం కె.యస్.ఆర్.దాస్
నిర్మాతలు పి.బాబ్జీ.
యు.సూర్యనారాయణబాబు
లక్ష్మీఫిలింస్
DIMPLE

1-6-79

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 1-6-'79
సిద్ధార్థినామ సం. వైశాఖ జ్యేష్ఠ శు. షష్ఠి
సంపుటము 72 : సంచిక 38

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*


పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

బొమ్మ :
ఎ టి రూ ప
(...)

కోస్తాను కుళ్లగించిన పెను తుఫాను

నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో అపారమైన విపరీత నష్టాన్ని కలిగించిన పెనుతుఫాన్ వెలిశాక కానవచ్చిన అనేక భయానక విషాద దృశ్యాలలో కొన్ని యిక్రింద చూపిస్తున్నాం.







ముఖచిత్రం

ముద్దుగారేయశోద చిత్రములోని నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావుగారి ఆంధ్రపత్రిక వారపత్రిక (18.5.79) మా కెంతో అందంగా ఆంధ్రుల ముద్దుల కొడుకుగా నిజంగా కనిపించినారు. కథలలో విముక్తి కథ చాలా బాగున్నది. రచయిత శ్రీ చిప్పకుర్తి సీతారామ్ బాబు గారికి నా ధన్యవాదాలు.

ఎస్. వి. వెంకట్రావు, (అదోని).

* * *

18.5.79 సంచిక యొక్క పత్రిక ముఖచిత్రం ప్రశంసించదగినది. ఈ ముఖచిత్రాన్ని అలంకరించిన డా. అక్కినేని నాగేశ్వరరావుగారు నిజంగా మునుపటి వారిగానే కన్పిస్తున్నారు. నిజం చెప్పాలంటే పత్రిక ముఖచిత్రం అంటే అన్న మాటను [illegible] కమలహాసన్ ఫోటో వేయమన్నట్టుగా ఉంది.

[illegible], (మద్రాసు.)

* * *

18.5.79న అక్కినేని నాగేశ్వరరావుగారి ముఖచిత్రం చాలా రోజుల తరువాత మా ఆంధ్ర పత్రిక వారపత్రికపై చూడగలిగాం. [illegible] అందించిన [illegible], అద్భుత భావంతో వ్రాసిన రచయితలకు మా కృతజ్ఞతలు. ముఖచిత్రం చూడటానికి, కథలు చదవటానికి మంచి ఇలు [illegible] కూడా [illegible].

వెంకటరమణ [illegible] పట్నాయక్,
వెంకటరమణ [illegible]. (బరంపురం.)

కథలు

11.5.79 [illegible] ముఖచిత్రం సంచిక చాలా బాగుంది. ఇక ఎల్. ఆర్. [illegible] వ్రాసిన కథలు చాలా బాగుంది. కార్టూన్లు బాగున్నాయి.

[illegible] గోపాలరావు, (విజయవాడ.)

* * *

18.5.79న వెలువడిన ఆంధ్ర పత్రిక వారపత్రిక నాగేశ్వరరావు ముఖచిత్రంతో వెలువడిన సంచికలోని విముక్తి కథ చదివాను. ఈ కథలో [illegible] అవకాశాలు, [illegible] అతనిలోని బలహీనతను రచయిత చాలా చక్కగా చిత్రీకరించారు.

ఎస్. శ్రీదేవి, (ఇంకొల్లు)

(50వ పేజీ చూడండి)

రాగరశ్మి

సీరియల్

మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

(గత సంచిక తరువాయి)

4

"ఏమిటి బాబాయ్ నాతో మాట్లాడరు? నాకు బోరు కొట్టేస్తోంది ప్రయాణం" శిల్ప గారాబంగా అంది పొద్దున.

రాత్రంతా కృష్ణని కదిలించలేదు శిల్ప. తెల్లవారినా కూడా తనతో ఏమీ కృష్ణ మాట్లాడకపోయేటప్పటికి శిల్పకి అసహనంగా వున్నట్టు తోచింది.

"లేదమ్మా. మాట్లాడతాముగా? మళ్ళీ తిరిగి వచ్చాక నేను ఒంటరి వాణ్ణవుతానే అని ఆలోచిస్తున్నాను.." కృష్ణ అన్నాడు ప్రశాంతంలోకి వస్తూ!

"ఏం కాదు, నాతో - అబద్ధాలాడుతున్నారు ఆంటీ గురించి ఆలోచనలు - కదూ?" శిల్ప అంది నవ్వుతూ.

బాబాయ్ ఆలోచనలు సమయం దొరికితే గతంలోకి వెళ్తాయని శిల్పకి బాగా తెలుసు!

"అసాధ్యురాలివే..." నవ్వాడు కృష్ణ.

ఆ తరువాత ఓపికగా శిల్పతోనే కబుర్లు చెప్తూనే వున్నాడు — బెంగుళూరు చేరేవరకూ!

బెంగుళూరు స్టేషన్లో కృష్ణ మిత్రుడొచ్చి కలుసుకున్నాడు. ఆ రోజుకి తమింట్లో బస ఏర్పాటు చేశాడు కూడా. స్నానం - భోజనం కానిచ్చుకుని విశ్రాంతి తీసుకున్నారు కాసేపు!

సాయంత్రం ఇంటికోసం బయల్దేరారు. ముందు ఆ స్నేహితుడు తన ఇంట్లోనే ఒక రూము ఇద్దామనుకున్నాడు కానీ వీలుపడలేదు. ఆ రూములో ఆ క్రిందటి రోజునే ఆయన భార్యవైపు బంధువు వచ్చి తన కొడుక్కి రూము కావాలన్నాట. అతడు యూనివర్సిటీ స్టూడెంటు. తప్పనిసరై ఇవ్వాల్సి వచ్చిందిట!

ఆయనందుకు క్షమాపణ చెప్పుకుంటూ "శిల్పకి ఇల్లు కుదిర్చే పూచీ నాది. ఆ తరువాత ఆమెకు కావలసిన సదుపాయాలన్నీ చూసే బాధ్యత కూడా నాదే" అన్నాడు కృష్ణతో.

కృష్ణ కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

ఆ తరువాత జయనగర్‌లోనే వాళ్ళింటికి రెండు వీధులవతల మేడమీద భాగంలో ఒక రూము దొరికింది. ఆ ఇంటివాళ్ళు భార్య, భర్త, ఇద్దరు పిల్లలు. ఆడపిల్ల కాస్త అటూ ఇటూగా శిల్ప ఈడుదే! ఇంటి యజమాని నంజుండరావుగారు చాలా మంచి వారనీ, గౌరవనీయులనీ చెప్పాడు కృష్ణ స్నేహితుడు.

శిల్ప కూడా ఆ ఇల్లు చూసి, నచ్చిందంది. గది కూడా విశాలంగా వుంది బాత్‌రూమ్‌తో కలిసివుంది. అన్ని సదుపాయాలూ వున్నాయి. ఆ రోజే అడ్వాన్సు ఇచ్చి, ఆ ఇంట్లో చేరారు - కృష్ణ, శిల్ప.

అడ్వాన్సు తీసుకుంటూ అడిగాడు ఇంటాయన ఇంగ్లీషులో - "ఆ అమ్మాయి - ఏ కేవౌతుంది" అని!

"మా పెత్తల్లి మనుమరాలు —" అన్నాడు అప్రయత్నంగానే.

"ఈ రోజుల్లో ఈ బంధుప్రీతి ఎక్కడా చూడం - మీరు నిజంగా చెప్పుకో తగిన వారే..." అన్నాడాయన ప్రశంశా పూర్వకంగా.

జరిగిన కథ 1 : శిల్పకి బెంగుళూరు లోని కెనరా బాంక్‌లో ఉద్యోగం రాగా, కృష్ణ అక్కడ చేర్పించటానికి వెళ్తుంటే రైలు కోసం పరుగెడుతున్న చిత్రను చూచి అతని మనస్సు గతంలోకి పరుగెడుతుంది.

నవ్వాడు కృష్ణ జవాబుగా. ఆ రాత్రి మిత్రుడింట్లోనే భోంచేసి పడుకోడానికి మాత్రం తమ రూముకి వచ్చేశారు. వచ్చాక అంతా సర్దింది శిల్ప. అందంగా అమర్చి వుంది గదంతా. చాలా సేపు ఇంటాయన - కృష్ణ మాట్లాడుకుంటూ కూర్చున్నారు.

శిల్ప, ఇంటి వాళ్ళమ్మాయి అర్చన, మంచి స్నేహితులయి పోయారు.

"మీ అమ్మాయి కొచ్చిన భయమేమీ లేదండి! మీరు నిశ్చింతగా వుండచ్చు. మా అమ్మాయిలాగా చూసుకుంటాం -" అన్నాడాయన కృష్ణతో.

"ఏం. లేదండి - ఎప్పుడూ పరాయి చోట వుండి ఎరగదు. అందులో ఆడపిల్ల గనా. అందుకే కొంచెం బెదుర్తూ అంతే" అన్నాడు కృష్ణ థాంక్స్ చెప్తూ.

* * *

పొద్దున హోటల్నించి కాఫీ తెప్పించుకుని తాగారు. ఇంటివారి పనివాడు తెచ్చిచ్చాడు. అతనే శిల్పకి కూడా పని చేసి పెడతానన్నాడు. స్నానం గట్రా కానిచ్చుకుని రెడీ అయ్యారు.

శిల్ప బాంక్‌కి బయల్దేరింది. కృష్ణ కూడా వెంటే వున్నాడు.

ఉద్యోగంలో జాయిన్ అయింది శిల్ప.

బ్యాంక్ మేనేజర్నీ, తోటి ఉద్యోగుల్లో కొందర్నీ కలుసుకుని మాటాడాడు కృష్ణ.

ఇంటికొచ్చాక లంచికావని ఏంతో నచ్చిందని చెప్పింది శిల్ప. ఆ ఊరు కూడా బాగ నచ్చింది ఆమెకి. కృష్ణ ఆమెని బజారు తీసికెళ్ళి కావలసిన సామాన్లన్నీ కొని పెట్టాడు.

ఒక కిరోసిన్ స్టవ్, కొన్ని గిన్నెలు, సీసాలు, డబ్బాలు, కప్పు సాసర్లు, ఒక కూజా, కొన్ని చెప్పులు, పచ్చ్చడారాలు కొనుక్కుంది శిల్ప.

ఆ రోజు రాత్రికి హోటల్లో భోంచేసారు.

ఇంటికొచ్చాక శిల్ప, అర్చన కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు.

కృష్ణ, సంజీవరావుగారు కొన్ని విషయాల గురించి చర్చించుకుంటూ కూర్చున్నారు. అర్చన బి. ఏ. చదువుతోందనీ, వాళ్ళబ్బాయి అర్జున్ పదవ తరగతి చదువుతున్నాడని చెప్పాడాయన. కొంచెం సేపటికి అర్చన తల్లి వైదేహి కూడా వచ్చి కూచుంది వాళ్ళ దగ్గర.

వున్నారు. అన్నిటికీ వాళ్ళ సలహాలు తీసుకో. వాళ్ళు చాలా మంచి వాళ్ళు. అది మన అదృష్టం. వస్తా తల్లీ..."

అన్నిటికీ తలూపింది శిల్ప. స్టేషన్‌కి వస్తానంటే తనే వద్దన్నాడు మళ్ళీ వంటరిగా వెళ్ళాలి, ఇంటికి అని!

ఆటో కనుమరుగయ్యేదాకా చెయ్యూపుతూనే వుంది శిల్ప


మలుపు తిరిగాక కళ్ళు వత్తుకున్నాడు కృష్ణ. మనసంతా శూన్యంగా అనిపించ

ఒంటరి తనంలోని వెలితి తీక్ష్ణంగా కనిపించసాగిందతడికి.

తోటపని చేస్తుంటే ఆ అమ్మాయే తలపుకు రాసాగింది. పువ్వులన్నిట్లోనూ ఆమె వదనమే ద్యోతకమవుతోంది.

ఇట్లా గడుస్తున్నాయి రోజులు.

అంతలో రిజల్ట్సు వచ్చాయి. ఎం.ఎస్ సి. ఫస్ట్ క్లాసులో పాసయ్యాడు కృష్ణ. ఆ ఆనందాన్ని పంచుకోవడానికి రామయ్య తాత లేదు కృష్ణకి.



ఆవిడ్ని చూశాక నిశ్చింత అనిపించింది కృష్ణకి. మంచి కళ, వర్చస్సు ఉన్న ముఖం ఆవిడది! మాటల్లో, ఆప్యాయత ఆదరణ వుట్టిపడుతుంటాయి. కానీ ఆవిడకి కన్నడం తప్ప మరే భాషరాదు.

"అయితే ఏం? సహృదయత్వముంది. అది ముఖ్యం అన్నిటికంటే" అనుకున్నాడు.

ఆ తరువాత రోజు పొద్దున తిరిగి హైదరాబాద్‌కి ప్రయాణమయ్యాడు కృష్ణ. వెళ్తున్నప్పుడు శిల్పకి కన్నీరాగలేదు. కృష్ణ హృదయం బరువెక్కింది.

"అమ్మా శిల్పా జాగ్రత్త తల్లీ. ఏమవసరం వచ్చినా నాకు రాయి. ఆరోగ్యం జాగ్రత్త. నీ కండగా అంకుల్, ఆంటీ

సాగిందతడికి. రైల్లో కూర్చున్నాడు అన్యమనస్కంగా.

'హిగ్గిన్స్ బాదమ్స్'లో కొన్న కొన్ని పుస్తకాలను తిరగేయసాగాడు. కాని మనసు వాటి మీదికి పోలేదు. చికాగ్గా వుంది. ఆ చికాకును పోగొట్టడానికన్నట్లు, మనసు మళ్ళీ మధుర స్మృతుల పై తెర తొలగించింది.

గతంలోకి వెళ్ళాడు కృష్ణ.

5

సెలవులు చాలా బోర్‌గా వున్నాయి కృష్ణకి. గార్డెనింగ్ చెయ్యడం, పుస్తకాలు చదవడం, ఎప్పుడూ చేసేవే- ఇష్టమైనవే, కానీ ఈసారి మాత్రం విసుగ్గా వుంది.

ఆ అమ్మాయి వుంటే అనిపించింది. తన మనసు తనకే అర్థం కాకుండా వుంది. కొద్దిపాటి పరిచయంతోనే తనలో ఇంతగా పాతుకుపోయిందేమిటి ఆ అమ్మాయి? పేరు కూడా తెలీదే కనీసం. ఆమె వివరాలు అసలే తెలీవు. ఏం కోరుతున్నాడు తను, ఆ అమ్మాయినించి? ప్రేమా? స్నేహమా?? తనకే తెలియడంలేదు. ఏ పనీ లేని తన మనసు ఊరికే ఇట్లా పరుగులు తీస్తోంది.

పని కల్పించుకోవాలి అనుకున్నాడు.

ఉద్యోగాలకి ప్రయత్నాలు ప్రారంభించాడు, ఇంటర్వ్యూలకి వెళ్ళి వస్తున్నాడు.

ఒకరోజు సాయంత్రం ఏదో పుస్తకం



తెలుగు దేశంలో గద్య సాహిత్యంలో వస్తు రూపేణా - కథనం లోను కూడా "తిరుగుబాటు" తీసుకువచ్చిన "చలం" గారు - కొంతకాలం నిరీశ్వరవాదియై పిదప సుమారు ఒక పాతిక సంవత్సరాలుగా రమణాశ్రమవాసియై ఆధ్యాత్మిక చింతనలో కాలం వెళ్ళబుచ్చుతూ ఆధ్యాత్మిక రచనలు చేస్తూ కొంతకాలంగా తీవ్ర అస్వస్థులై తమ 85 వ ఏట తిరువణ్ణామలైలో మే 4వ తేదీ రాత్రి యిహలోక యాత్ర చాలించారు. గుడిపాటి వెంకటచలంగార్ని 'చలం' గానే అందరికీ తెలుసు. "మైదానం", "బ్రాహ్మణీకం", "ఓ పువ్వు పూసింది", "దైవమిచ్చిన భార్య" లాంటి ఆయన రచనల పునర్ముద్రణలు యిప్పటికీ పాఠకులను ఉర్రూతలూగిస్తూనే వున్నాయి— "చలం" ఒరవడి తెలుగు కథలో "పెడదారి" తనానికి 'నాంది' అనే వాదంతో— "చలం"గారు ఆదిలో ప్రతిపాదించిన "స్వేచ్ఛ" సిద్ధాంతాలంటే యిష్టం లేనివారు కూడా ఏకీభవిస్తారు. చక్కని మాటలతో పెద్ద పెద్ద భావాలకు అర్థమయ్యే అందమైన చిన్న బొమ్మలు చెయ్యడం 'చలం' ప్రత్యేకత... బహు వివాదగ్రస్తమైన సాహిత్యమూర్తి ఆయన. మరిలేడు.. ఆయన రాసిన భగవద్గీతా వ్యాఖ్యానం, ఏసు జీవితం వంటి గ్రంథాలే నిలుస్తాయో, "మైదానం" హంపీ కన్యలు నిలుస్తాయో మరో ఐదేళ్ళతర్వాతకాని చెప్పలేం. [★★★]

రాగ రేఖలు

చదువుతూ కూర్చున్నాడు గదిలో. అంతలో రామయ్య వచ్చాడు.

"బాబూ... ఆయన... వచ్చారు..."

ఎవరన్నట్లు కళ్ళతోనే ప్రశ్నించాడు కృష్ణ.

"అదే బాబూ... ఆ ఎదురింటాయన.. వాళ్ళ అమ్మాయి మన యింటికి... తోట చూడటానికి వచ్చేది...?"

చటాలున లేచి వాకిట్లోకి వచ్చాడు. ఆయనని రెండు మూడుసార్లు చూశాడుగానీ పరిచయంలేదు కృష్ణకి.

"నమస్కారం, రండి, రండి" అంటూ ఆహ్వానించాడు.

ఆయన లోపలికి వచ్చి కూచున్నాడు. ఉపోద్ఘాత మేమీలేకుండానే ప్రారంభించా డాయన. "నా పేరు వెంకట్రావు. మా ఆవిడ సుభద్ర. మాకు చిత్ర ఒక్కర్తే కూతురు..."

అయితే ఆ అమ్మాయి పేరు చిత్ర అన్న మాట! మనసులో అనుకున్నాడు కృష్ణ.

"మా అమ్మాయికిప్పుడు పదహారేళ్ళు. మా వయసు సంధ్యాసమయానికి వస్తోంది. కానీ... కానీ... అదేమి విచిత్రమో... భగవంతుడు మాకీవయసులో మళ్ళీ బంధాలూ, బాధ్యతలూ పెడుతున్నాడు. మా ఆవిడ, మళ్ళీ ఇన్నేళ్ళకి... అదే... ఇన్నేళ్ళ తర్వాత..! గర్భవతి... !

మొదట్లో చాలా సిగ్గుపడింది. విచారించింది మా సుభద్ర. ఏవో మందులుమింగి పోగొట్టుకోవాలని చూసింది. కానీ, విధి విలాసం. ఏదీ, దానిని పోగొట్టలేదు. తత్ఫలితంగా ఆమె ఆరోగ్యం దెబ్బతింటుందేమోనని భయంతో నేను దానికి అడ్డు చెబుతూ వచ్చాను.

ఈ మధ్య ఆమె ఆరోగ్యం అంతగా బాగాలేదు. ఈ కానుపు ఎట్లా అవుతుందో... అని భయంగా వుంది. లేడీ డాక్టరుకి చూపిస్తూనే వున్నాను. "పెద్ద వయసు కదా – కాస్త కొంచెం కష్టం కావచ్చు-" అంది ఆవిడ.

ఇంతకీ విషయమేమంటే మాకు పని మనిషి లేదు. మొదట్నించీ మా ఆవిడకి పనిమనిషిని పెట్టుకోవడం అలవాటులేదు. అంతపనీ తనే చేసుకుంటుంది.

ఆరు నెలలు నిండినప్పటినించీ కొంచెం ఆవిడకే చేసుకోవడం కష్టంగా వుంది. పదిహేను రోజులుగా పనిమనిషి కోసం ప్రయత్నం చేస్తున్నాను. ఎవరూ నిలకడగా వుండడం లేదు. మంచి మనిషిగా వుండాలి. మాకు ఆ తరువాత కూడా మనిషి అవసరం వుంటుంది.

మాకు మంచి మనిషి దొరికే వరకూ కాస్త రామయ్యని... సహాయంగా పంపగలరేమోనని... అడగడానికి వచ్చాను. ఎంతో లేదు... పొద్దునో గంట – సాయంత్రమో గంటా చాలు."

"ఓ తప్పకుండా... తప్పకుండా... పంపిస్తాను. నాకూ ఇక్కడ పెద్ద పనేముంది? నాకు పెద్ద దిక్కుగా వున్నాడు. నమ్మకస్తుడు. చాలా మంచివాడు. నన్ను తండ్రికన్నా ఎక్కువగా కనిపెట్టుకుంటాడు. మీరేదైనా చెప్పి చేయించుకోండి. గంట కాకపోతే రెండుగంటలు ఉంచుకోండి. మీరేమీ సంకోచించవద్దు. మావలన ఇంకె సహాయం కావాలన్నా చేస్తాము..." అన్నాడు కృష్ణ.

"చాలా చాలా థాంక్సండీ! ఈ విషయం చాలా రోజుల్నించీ అడుగుదామని అనుకుంటూనే- మళ్ళీ మనకి అసలు పరిచయమన్నా లేదే ఎట్లా అడగడం- అని వెనకాడుతూ వుండిపోయాను..."

"భలే వారే... మీరంతగా మొహమాట పడవద్దు. నేను మీకంటే చిన్నవాణ్ణి. ఇంకే అవసరం వచ్చినా నాకు కూడా చెప్పవచ్చు మీరు..."

"చాలా సంతోషమండీ ! మీతో పరిచయ మవడం నా అదృష్టం" అన్నాడు వెంకట్రావుగారు.

ఆ తరువాత చాలాసేపు ఏవో విషయాలు మాట్లాడుకున్నారు. మాటల మధ్యలో ఆయన అన్నాడు — "మా చిత్రని పిలిపించుకోవచ్చు – కానీ దానిదదో తరహా తొందరపాటు ఎక్కువ దానికి... చటుక్కున మాట అనేస్తుంది... ఇంకా చిన్నతనంఅనుకోండి" ఆ తరువాత ఆయన లేచాడు.

రామయ్యని అప్పుడే ఆయన వెంటే పంపించాడు కృష్ణ.

అప్పట్నించీ రామయ్య వాళ్ళింట్లో చాలా సహాయంగా వుంటూ వచ్చాడు.

వెంకట్రావుగారు, కృష్ణ తరచు కలుసుకుంటూనే వున్నారు. సుభద్రమ్మ,

గాయ ఎండన పదార్థాలన్నీ రామయ్య ద్వారా కృష్ణకి పంపించేది.

ఆవిడా పరిస్థితిలో కూడా కష్టపడతూ, ప్రేమగా తనకి అవన్నీ పంపించడం, కృష్ణకి సంతోషంగానూ, బాధగనూ వుండేది.

అప్పుడప్పుడూ వాళ్ళింటికి కృష్ణని భోజనానికి కూడా పిలిచేవాళ్ళు. కానీ, అది ఆవిడకింకా శ్రమ పెట్టడం అవుతుందని, కృష్ణ వెళ్ళేవాడు కాదు.

ఆవిడ చాలా సన్నగా బలహీనంగా వుండేది. శరీరం మొత్తం మీద కడుపు మాత్రమే కనబడేది. కాని ఆవిడ కళ్ళల్లో మాత్రం మాతృత్వపు మమత కనబడేది కృష్ణకి.

తనకి ఊహ తెలియక ముందే చని పోయిన తల్లిని గుర్తుకు తెచ్చుకునేవాడు ఆవిడ్ని చూసి కృష్ణ.

'అమ్మా' అని పిలిచి మాట్లాడేవాడు— ఏదన్నా మాట్లాడాల్సి వస్తే!

నెలరోజులు గడిచాయి.

నొప్పులొస్తున్నాయి సుభద్రమ్మగారికి. ఆ క్రిందటే రోజే చిత్ర పరీక్షలు పూర్తైంది. రామయ్య వచ్చి సుభద్రమ్మగారికి నొప్పు లొస్తున్నాయని చెప్పంగానే పరుగెత్తుకు వచ్చాడు కృష్ణ.

వెంకట్రావుగారు కంగారుపడి పోతు న్నారు. చిత్ర తల్లి దగ్గరే కూర్చునివుంది. కృష్ణ వెళ్ళి టాక్సీ తీసుకు వచ్చాడు. రామయ్యా కృష్ణ కలిసి సుభద్రమ్మగార్ని మెల్లగా నడిపించుకు వచ్చి టాక్సీ ఎక్కించారు. చిత్ర కూడా ఎక్కింది, తల్లితో. వెంకట్రావుగారు కూడా ఎక్కారు.

"కృష్ణా నువ్వు కూడా రా నాయనా. నాకేమిటో భయంగా వుంది" అన్నారు రావుగారు.

కృష్ణ కూడా కారులో ఎక్కాడు.

ఆ నెల రోజుల్లోనూ కృష్ణకి వాళ్ళ దగ్గిర బాగా చనువు ఏర్పడడం చేత, వాళ్ళు, 'మీరు' అనడం మానుకున్నారు కృష్ణని.

ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో చేర్చారు సుభద్రమ్మగార్ని. డాక్టర్ని కలిశారు కృష్ణా, వెంకట్రావుగారూ కలిసి.

డాక్టరు పరీక్షచేసి పురుడు అప్పుడే రాక పోవచ్చని చెప్పింది.

చిన్న చిన్న నొప్పులు కూడా భరించలేక పోతోంది సుభద్రమ్మగారు.

ఆ రోజల్లా గడిచింది. భోజనం, నిద్రా కూడా లేకుండా వుండిపోయారిద్దరూ వెంక ట్రావుగారూ, చిత్రాను.

కృష్ణ తను కాసేపు వుండి వచ్చేశాడు.

మళ్ళీ సాయంత్రం వెళ్ళాడు. పరిస్థితి అట్లాగే వుంది. ఆ తరువాత రోజు మధ్యాహ్నానిక్కూడా పురుడు రాలేదు.

డాక్టర్‌కి అనుమానంవచ్చి 'ఎక్స్‌రే' తీయిం చింది. ఎక్స్‌రే తీసి చూస్తే లోపలి బిడ్డ అడ్డం తిరిగివుంది. కాన్పు కష్టంగా అవు తుంది. ఈ నొప్పులతో పురుడు రాదు. పెద్ద ఆపరేషన్ చెయ్యాలన్నారు. అంత 'ఎక్విప్‌మెంట్' ఇక్కడ లేదు. ఉస్మానియా ఆస్పత్రికి తీసుకుపోవాలన్నారు.

అక్కడి డాక్టర్‌కి పరిస్థితి వివరిస్తూ ఒక ఉత్తరం రాసిచ్చింది ఆవిడ లేడీడాక్టరు. వెంటనే టాక్సీలో ఉస్మానియా హాస్పిటల్‌కి వెళ్ళారు.

సుభద్రమ్మగారు ఢీలా పడిపోయింది. అసలేమాత్రం ప్రాణలేదు ఆవిడలో! ఆవిడ్ని చూస్తుంటే ఆపరేషన్‌కి తట్టుకుంటుందా అనిపిస్తోంది కృష్ణకి.

ఎన్నో తతంగాలు జరిగాక ఆమెని చేర్చు కున్నారు హాస్పిటల్లో. డాక్టర్ యిచ్చిన ఉత్తరం చూపించాక కాస్త శ్రద్ధ వహిం చారు.

ఆపరేషన్‌కి తీసికెళ్తూంటే సుభద్రమ్మ గారు భర్త చెయ్యి పట్టుకుని "ఏమండీ... నేనింక బతకను. చిత్రను... పిల్లల్లోయే వాళ్ళ్ని..." అంటూ మరి మాట్లాడలేక కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"అంత మాటనకే సుభద్రా... నువ్వు లేకపోతే నేనూ లేనే..." అంటూ ఏడిచారు వెంకట్రావుగారు.

కన్నీళ్ళు తుడుచుకుంది చిత్ర.

"అమ్మా... చిత్రా... నాన్నగార్ని చూసుకుంటావు కదూ?"

ఆ దృశ్యం కృష్ణని కదిలించింది.

"నాయనా కృష్ణా! పుట్టబోయే నా కొడుకు నీలాగే వుండాలనుకునేదాన్ని. నీ అంత వాడయ్యాక వాణ్ణి చూసి మురిసిపోవా లనుకునేదాన్ని. కాని... కాని... నాకా అదృష్టం లేదేమో..."

కృష్ణ ఆవిడ్ని ఓదార్చాడు.

ఆవిడ్ని లోపలికి తీసికెళ్ళారు.

తలుపులు మూసేశారు.

ఎర్రలైటు బల్బు వెలిగింది.

కృష్ణ కూడా ఎంతో ఆందోళనగా వాళ్ళతో క్షణాలు లెక్కపెట్టుకుంటున్నాడు వాళ్ళ.

* * *

తలుపులు తెరుచుకున్నాయి. డాక్టర్లు నిర్లిప్తంగా బయటికొచ్చారు. "సారీ వెంక ట్రావుగారూ... సారీ... మా ప్రయ త్నాలు మేము చేశాం. తల్లీ... బిడ్డా... కూడా... ఇద్దరూ దక్కలేదు..."

పిడుగులవర్షం కురిసింది. మరుక్షణం



వెంకట్రావుగారూ - చిత్రల రోదనలు మిన్ను ముట్టాయి!

కృష్ణ శిలా ప్రతిమ లాగా నిలిచి పోయాడు

రావుగారు పిచ్చివాడై పోయాడు!

*   *   *

ఆ ఇంటి వైపు వెళ్ళడానికి చాలా బాధగా వుంది కృష్ణకి. కొద్దిపాటి పరిచయమే అయినా సుభద్రమ్మగారిలో మాతృప్రేమను చవి చూశాడు కృష్ణ. వింత బాధగా వున్నా తను వెళ్ళకుండా వుండడం అన్యాయం అనిపించింది కృష్ణకి.

ఆ రోజు అతడు వెళ్ళేటప్పటికి వింతో నిరాసక్తంగా వున్నాడు వెంకట్రావుగారు. శూన్యంలోకి చూస్తూ కూర్చుని వున్నాడు. గడ్డం పెరిగి వుంది. కళ్ళు గుంటలు పడ్డాయి. ఏడ్చి ఏడ్చి కన్నీళ్ళు ఇంకి పోయాయా అన్నట్లుగా వున్నాయి ఆ కళ్ళు.

కృష్ణని చూసి కూర్చోమన్నట్లు సైగ చేశాడాయన.

ఏం మాట్లాడాలో అతడికి తోచలేదు. అయినా గొంతు పెగల్చుకొని అన్నాడు — "మీరిట్లా బాధపడుతూ వుంటే — మీ ఆరోగ్యం పాడవుతుంది. మీ ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలి గదా? మీరే ఇట్లా

రాగ రేఖలు

వుంటే ఇంక చిత్రని ఓదార్చే వారెవరు? మీరు... ఆ సంగతి మర్చిపోవడం కష్టమే నమ్మకోండి. అయినా సాధ్యమైనంత వరకు గుండెదిటవు చేసుకోవాలి. చిత్రకోసమైనా మీరు మళ్ళీ మామూలు మనిషి కావాలి..."

"ఏట్లా చెప్పను... నీకెట్లా చెప్పను?" గొణిగాడాయన.

"ఏమిటి? నాతో చెప్పండి. నేను చెయ్యగలిగేదేమన్నా వుంటే తప్పక చేస్తాను. మీరు మాత్రం ధైర్యంగా వుండాలి..." ఆయన ఏదో చెప్పబోయి సందేహిస్తున్నాడని గ్రహించాడు కృష్ణ.

"నన్ను మీ ఆత్మీయుడుగా భావించి చెప్పండి..." అంతకన్నా ఏమనాలో తోచక మౌనంగా వుండిపోయాడు కృష్ణ.

"ఏంలేదు బాబూ... నాకు నీ కంటే దగ్గరవాళ్ళు ఎవరున్నారు? నాకు...నాకు... నా భార్య పోయిన బాధకంటే ఎక్కువయిన బాధ మరోటుంది..."

ఆశ్చర్యంగా చూశాడు కృష్ణ రావుగారి మాటలకు.

"అవును. నాయనా! అదే... అదే. స్వంత కూతురిచేత ద్వేషింపబడడం..."

"ఏమిటి? మీరనేది? చిత్ర..?!"

"అవును.. నాకా... చిత్రకి నేనంటే పడడం లేదు నాతో అసలు మాట్లాడడం లేదు నా పొడే గిట్టడంలేదు దానికి! నేనంటే... నేనంటే అసహ్యించుకుంటోంది బాబూ... ఇది ఇది నేను భరించలేకపోతున్నాను. నాకు అదంటే ప్రాణం... నాకు జీవితంలో వున్న ఒకే ఒక ఆశ - ఆలంబన అదే కదా బాబూ? కానీ దానికి నేను అక్కర లేదు...నేను - కూడా...అవాడే...ఎందుకు పోలేదా అని బాధపడుతున్నాను—"

ఆ తరువాత ఏమీ మాట్లాడ లేక బావురు మన్నాడాయన

ఏమిటి - ఏమిటి పరిస్థితి? చిత్రకెందుకు తండ్రంటే కోపం?

అదే అడిగాడు.

"అదే నాకూ అర్థం కావడం లేదు బాబూ?!"

"తల్లిపోయిన బాధతో అట్లా వుందేమో? నేను చిత్రతో మాట్లాడతాను. మీరు బాధపడకండి. చిత్ర చాలా మంచిపిల్ల. మూర్ఖురాలు కాదు. కారణమేమిటో నేను కనుక్కుంటాను. మీరు విచారించవద్దు..."

"వద్దు కృష్ణా! నీతో చెప్పినట్లుగా దాంతో మాట్లాడకు. అయినా అదికూడా ఇవాళే వద్దు. ఇంకో రోజు మాట్లాడు — నువ్వన్నట్లు బహుశా - తల్లిని కోల్పోయిన బాధతోనే అట్లా ప్రవర్తిస్తోందేమో..."

"కొందరికి మనసులోని బాధను ఎట్లా పోగొట్టుకోవాలో... ఎట్లా బహిర్గతం చేయాలో తెలిక... అట్లా ప్రవర్తిస్తూ వుంటారు. ఇంకా విపరీతంగా కూడా ప్రవర్తిస్తారు — మరి కొందరు. ఆ తెగలోకే చెందిందనుకుంటాను చిత్ర..."

అంతలో చిత్ర రావడంతో మాటలు ఆపేశారు.

కాసేపు ఏవేవో పొడిగా మాట్లాడింది చిత్ర. కృష్ణ గమనిస్తూనే వున్నాడు.

తండ్రిఅడిగే ప్రశ్నలకు తండ్రి వైపన్నా చూడకుండానే సమాధానాలు ఇస్తోంది చిత్ర!

ఇంటికి వచ్చాక "పేరుకి తగ్గట్టే, చిత్రమైన మనస్తత్వం" అనుకున్నాడు కృష్ణ.

(ఇంకా ఉంది)



'నరసనవరస' — ఇటీవల కొత్త ఢిల్లీలో ఆరు సార్లు దిగ్విజయంగా ప్రదర్శించిన శ్రీ గణేష్పాత్రో రచన "ఆగండి ఆలోచించండి" నాటికలో ఒక దృశ్యం. (ఎడమనుండి కుడికి) శ్రీయుతులు ఏడిద గోపాలరావు, వెంకటరావు, బి. ప్రేరాజు, మోహనరావు, హరిశ్చంద్రరావు.

హైదరాబాద్ నోట్‌బుక్

అమృతాంజనం నినాదాల పోటీ.

అమృతాంజనం కంపెనీ నిర్వహించిన నినాదాల పోటీలో ప్రథమ ద్వితీయ బహుమతులను ఏప్రిల్ మూడవ వారంలో .... జరిగిన సమావేశంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివలెంక రాధాకృష్ణ విజేతలకు అందచేశారు. సికిందరాబాద్ వాస్తవ్యురాలు శ్రీమతి తుల్జాకు ప్రథమ బహుమతిగా ప్రీమియర్ పద్మిని కారు, వారణాసి వాస్తవ్యులైన శ్రీ ఎం. ఎస్. శర్మకు ద్వితీయ బహుమతిగా పదివేల రూపాయలు లభించాయి. కంపెనీ నిర్వహణాధికారి శ్రీ ఎ. సుందరం స్వాగతం చెప్పారు. మార్కెటింగ్ మేనేజర్ శ్రీ నాగేశ్వరరావు నినాదాల పోటీని గురించి వివరించారు. బహుమతి విజేతలు కృతజ్ఞత ప్రకటించిన పిదప, అమృతాంజనం కంపెనీ హైదరాబాద్ శాఖ మేనేజరు శ్రీ ఎం. ఎస్. ... వందన సమర్పణ చేశారు.

వెనుకబడిన తరగతుల మహాసభ :

రాష్ట్ర వెనుకబడిన మహాసభలు ఏప్రిల్ 28, 29 తేదీలలో లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రత్యేకంగా నిర్మించిన ... నగర్‌లో వైభవోపేతంగా జరిగాయి. ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ... లోని పలు ప్రాంతాలలో వెనుకబడిన కులాలు ఇప్పటికీ ... వివాదంతో ద్వారకాలం ... వారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధనలో ... ప్రభుత్వం ... ముఖ్యమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో అన్నారు. 28వ తేదీ మహాసభ ... సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ ... ప్రత్యేక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు. అధ్యక్షత వహించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ... ప్రసంగంలో ... రాజకీయాది కారణాల ... కులాలు, వర్గాలుగా ... సంఘటిత సమాజంగా రూపొందించడానికి ... అవకాశాలు కల్పించాలి అన్నారు. కర్నాటక సాంఘిక సంక్షేమ మంత్రి, కర్నాటక వెనుకబడిన వర్గాల శాఖామంత్రి ప్రసంగించారు. ఉద్యోగాల నియామకాల్లో, విద్యాసంస్థలలో ఈ విషయాలలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ... పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం ... ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి 29వ తేదీ రాత్రి జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల నియామకంలో వెనుకబడిన వారికి రిజర్వేషన్లు పొడిగించడం విషయంలో వెనుకబడిన తరగతుల కమిషన్ పరిశీలిస్తున్నదని దాని అధ్యక్షుడు శ్రీ బి. పి. మండల్ తమ ప్రసంగంలో అన్నారు. 29 సాయంకాలం ... నుంచి లాల్‌బహదూర్ స్టేడియం వరకు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. మహాసభ 215 తీర్మానాలు చేసింది. 1980 నుంచి 20 సంవత్సరాల పాటు వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు పొడిగించాలి అనేది ముఖ్యమైన తీర్మానం.

17 కోట్ల సంవత్సరాల నాటి ... :

ఆదిలాబాద్ జిల్లాలోని యామనపల్లి అనే గ్రామం సమీపంలో పదిహేడు కోట్ల సంవత్సరాల నాటి పురాతన పక్షి శిలీభూత అవశేషాలు లభించాయి. జంతుశాస్త్ర సర్వేక్షణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. స్వామినాథన్ ఏప్రిల్ 25వ తేదీన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఈ సంగతి వెల్లడించారు. ఈ విషయం పది సంవత్సరాల త్రవ్వకాల ఫలితమని ఆయన అన్నారు. 18 కోట్ల సంవత్సరాల నుండు కూడా పక్షులుండేవని ఈ పరిశోధన రుజువుచేస్తుందని ఆయన అన్నారు. పశ్చిమ జర్మనీలోని బవేరియా రాష్ట్రంలో జరిగిన త్రవ్వకాలలో 14 కోట్ల సంవత్సరాలకు పూర్వపు పక్షి అవశేషాలు కనిపించాయని, యామనపల్లి పక్షి అవశేషాలు అంతకంటే ప్రాచీనమైనవని శ్రీ స్వామినాథన్ తెలిపారు.

ఒకప్పుడు విష్ణుకుండినుల రాజధాని :

హైదరాబాదుకు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న కీసరగుట్ట ఒకప్పుడు ... నిర్మించిన విష్ణుకుండినులకు రాజధానిగా ఉండేదని, ... తెలుసు ... పరిశోధనలో తేలింది ... శతాబ్దం నుండి ఆరవ శతాబ్ది వరకు విష్ణుకుండినులు ఆంధ్రదేశాన్ని పాలించారు. కీసరగుట్ట త్రవ్వకాలలో మరుగుపడిన ఆంధ్రదేశ చరిత్ర కొంతకొంత ఎన్నో బయటపడ్డాయని, వాటితో అక్కడ ఒక మ్యూజియం నెలకొల్పదలచామని పురాతత్వశాఖ డైరెక్టరు డాక్టరు రమేశన్ ఏప్రిల్ 28న తెలియజేశారు. ఈ ప్రాంతాన్ని విహార యాత్రాస్థలంగా అభివృద్ధి పరచదలచినట్లు టూరిస్ట్ ఆఫీసర్ డాక్టర్ వి. వి. కృష్ణశాస్త్రి తెలియజేశారు.


సినీవాలీ కళాసమాఖ్య :

డాక్టర్ ... ఏప్రిల్ నెలలో ఆదివారం రవీంద్రభారతిలో సినీవాలీ కళాసమాఖ్య ప్రారంభోత్సవం జరిగింది. సమాఖ్యను ... శ్రీ పాండురంగాచార్యులు ఆవిష్కరించారు. సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ కందాళై రామానుజాచార్యులు, డాక్టర్ కె. వి. ఆర్. నరసింహాచార్యులు, ... కరస్పాండెంటు, ... సమాఖ్య ఆశయాలు వివరించారు. శ్రీయుతులు ఎ. నాగేశ్వరరావు, ... వీరవెంకన్న, టి. శేషాచార్యులు ... ఆంధ్రా మ్యూజిక్ అండ్ డ్యాన్స్ స్కూలు వారు భరతనాట్యం ప్రదర్శించగా, డాక్టర్ కృష్ణ ... చిత్రాలు ప్రదర్శించారు.

ఉవాచ :

"ఆదిలాబాద్ జిల్లాలో అతి ప్రాచీన పక్షి అవశేషాలు లభించాయట. ఆహా, మన రాష్ట్రం ఎంత గొప్పదో!" అన్నారు ఒక ఆంధ్ర ప్రముఖుడు. "ప్రతిభావంతులకూ మనలో గొప్ప ఆదాయాలకు అంతఃకలహాలకూ ఆదివాల నాయకత్వం చేసి ప్రసిద్ధి కలిగినా మన రాష్ట్రం ... !" అన్నారు పక్కనున్న ఒక పెద్దమనిషి కలుగజేసుకుని.

— తిరుమల రామచంద్ర



వారఫలం

1-6-1979 శుక్రవారం మొదలు
7-6-1979 గురువారం వరకు

మేషం:— ఆర్థికపరమైన వ్యవహారం కొంత ఇబ్బంది. డబ్బు అదుపులో పెట్టుకోండి. ప్రత్యేక ఖర్చులు పంపిణీ జరుగుతుంది. దాన్ని అదుపులో పెట్టుకోవాలి. రాబడి సామాన్యం. ఆదాయం తేకపోదేం. స్త్రీలకు అన్ని కార్యాల్లో, హడావుడి బినా పిపించులాంటి. స్త్రీలకు ఆనందంగా, మంచి విశ్వాసారం.

వృషభం:— అధికంగా ఖర్చులు చేయవద్దు పోకండి. సహాయంగా ప్రతివారిని నమ్మి స్వభావం మరి ఏహా ప్రవృత్తిని అతిక్రమించరాదు. పరులేమి చెప్పినా వినండిగాని అమలులో పెట్ట బోకండి. లాభదాయకమైన వారమే. వ్యాపారస్థులకు ఊహించని పర్యటన లాభం. స్త్రీలకు ఆరోగ్యవృద్ధి నాల్గురోజులు దాచుకునే అవకాశం ఉంటుంది.

మిథునం:— వారం అంతా విరామం లేని కృషిని ప్రదర్శిస్తారు. ఆరోగ్యంలో కొంతమార్పు కని పిస్తుంది. అంటే, మెరుగయ్యే విధంలోనే. వృత్తిలో కూడ ప్రగతిని సాధించే మార్పు కనిపిస్తుంది. చిరకాలంగా, లభించే అవకాశం లభిస్తుంది. ఆలోచనల ప్రకారంగా దైవానుకూలతవలన పనులు అనుకూలంగా జరుగుతాయి. స్త్రీలకు నిరాటంకంగా సాగిపోవడం పాల్గొనటం జరుగుతుంది.

కర్కాటకం:— ఎక్కువ అండదండలవల్ల, ప్రోత్సాహ సహకారంలోనే అంతమ్మకు పొగుడుతు తారు. ప్రమోషన్ కొరకు ఆలోచనవున్న ఉత్సాహాలకు అవసరం ఈ వారం. ఒకమ్మకథన లాభం ప్రాప్తి. స్త్రీలకు ఆరోగ్య భాగ్యం సమకూడుతుంది. వారి శక్తి సామర్థ్యాలు ప్రదర్శించే కాలమని తెలుసుకోవాలి.

సింహం:— ఒక్క విషయాల్లో, భాగస్వామ్య విషయంలో పేచీలు లేక తీర్మానమయ్యే అవకాశం ఉంది. ఈ వారం, మీ బుద్ధి క్రొత్త విషయాలపై ప్రసరింపజేయగలరు. మెలగుకుంటారు. ఆదాయాభివృద్ధి చెప్పుకోదగ్గది. శక్తిసామర్థ్యాలకు పరీక్షా సమయం. స్త్రీలకు సుఖంతో సౌఖ్యంకు లోటులేదు.

కన్య:— గ్రహబలాలపరిహారాలు జరపటం. ఆది గ్రహ బాధ క్రమంగా తగ్గిపోవడం పట్టే పోతాయి. మీ కార్యక్రమాలు దిగ్విజయమవ్వే వారంరోజులు అంటే గ్రహబలాధిక్యం సువారమే. కృషితో మీరుయాల్లో అనుకూలమైన వారం. స్త్రీలకు అధికార ప్రాబల్యాన్ని, ఆదాయాన్ని వృద్ధి! చేసుకున్నారు.

తుల:— ఉద్యోగ విషయ అనుకూలమైన గ్రహస్థితి గలవారం. పన్ను విషయ విధుల్లో ఉత్తర ప్రత్యుత్తరాల హడావిడి ఉంటుంది. ఒకటి రెండు రక్తపోటువల్ల బాధ కొంత సుఖకారుతుందని చెప్పవచ్చు. ఇంధు తాపిడి కూడ ఉంటుంది. స్త్రీలకు, ఆరోగ్యం ఉంటుంది.

వృశ్చికం:— గొప్పంది స్నేహపరులు సహాయం చేరువారు. వారి స్వతంత్ర పెడాలకు లొంగి పోవద్దు. మీ కార్యక్రమం సాఫీగా సాగి పోతుంది. రాబడివిశేషంగా ఇంటాపులు రావచ్చు. ఆదాయం కష్టం. స్త్రీలకు ఉత్సాహ జనకమైనవారం. అభివృద్ధి ప్రయత్నాలు ఫలిస్తాయి.


ధనుస్సు:- భగవద్భక్తి అతిశయం కావటంలో, పట్టుదల కార్యాచరణలో నిపుణత్వాలు చూపుతారు. అన్ని రంగాల్లో మీకు లాభదాయకమే. ఆర్థికంగా అభివృద్ధికి పెట్టేదినాలే. మాటకు విలువ పెరుగుతుంది. స్త్రీలకు కూడ ఆదాయం అభివృద్ధి ఉద్యోగదినాలే. కుటుం బంలో శాంతి ఉంటుంది.

మకరం:— సాంఘిక వ్యవహారాల్లో, సహా ఒక విషయాల్లో, లాభదాయకమే. సన్నిహిత మిత్రులు అన్ని విధాల సాయం చేస్తారు. ఎవరితో సంభాషణలో వస్తుంపాటించటం ఎంతైనా అవసరం. ఆర్థికంగా అంతా చేకూరుతుంది. స్త్రీలకు అన్ని రంగాల్లో అనుకూలం.

కుంభం:— గ్రహాలు కొంతం దాకా అనుకూలం. గ్రహానుకూలత ఈ వారం కొంత అనుకూలమే. విశేషంగా ప్రయత్నించి అను కూలం పొందడానికి అవకాశం కొంత ఆదాయం ఉన్నది. లాభదాయకమైన కాలం. స్త్రీలకు అనేక రీతుల లాభదాయకం. ఆరోగ్యం బాగుం టుంది.

మీనం:— ప్రయత్నాలు ఫలిస్తాయి ఉద్యో గంలో కృషి రాణిస్తుంది. లాభం సమీపకాడే దినాలు, అంతా అనుకూలంగా వరించకపోడా ఉంటుంది. తోటివారి సహాయం ఎప్పుడూ అందుతుంది. స్త్రీలకు వినోదాలు కాలక్షేపాలలో కాలం గడు స్తుంది. సుఖ సంతోషాలుంటాయి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి.



నా జీవితమే ఒక కథ

డా॥ చంద్రిక

"ఏమిటారు అపోహ పడుతున్నారు నన్ను అపార్థం చేసుకోకండి" దీనంగా అంది కవిత

"ఏ అపోహా! నా కళ్ళతో నేను చూసిన దానిని కాదంటావా?" డి. ఎస్. పి. కూతురు శశిరేఖ దాదాపు అరుస్తోంది.

ఆమె కేకలకు ఆ వార్డులో పనిచేస్తున్న వాళ్ళంతా పోగయ్యారు.

"ఏమిటి ఏమయ్యింది?" డా. రాజారావు వస్తూనే అడిగాడు.

"చూశారా డాక్టరుగారూ! యిది నా భర్తతో సరాగాలాడుతుండటం నా కళ్ళారా చూశాను" సభ్యతా సంస్కారాలను వదిలేసి సాటి స్త్రీని దోషిలా చూపించింది శశిరేఖ. డాక్టరు రాజారావు కవితకేసి, శశిరేఖ భర్త రామూకేసి చూశాడు రామూ నిశ్శబ్దంగా కళ్ళు మూసుకుని నీరసంగా వున్నా పడుకుని వున్నాడు.

కవిత బుగ్గ కందిపోయి, ఆమె తల అవమాన భారంతో వంగిపోయి వున్నాయి. యింత అందమైన [illegible] అందగాడు, పెద్ద హోదాలోవున్న తనని నిరాకరించింది. ఎంతోమంది అమ్మాయిలు అనంటే పడి ఛస్తారు కాని కవిత లొంగిపోలేదు తనకి. అలాంటి కవిత సామాన్యంగా వున్న రామూతో సరసాలాడిందంటే నమ్మలేక పోతున్నాడు. అయినా అదను దొరికింది కదా అని ఆమెమీద పగ తీర్చుకుందామనే దుర్బుద్ధి పుట్టింది అతనికి మామూలు మగవాడికి మల్లేనే.

సాధారణంగా మగవాడు తనకు లొంగని స్త్రీ మీద కత్తికట్టి ఆమెను నాశనం చేయటానికి ప్రయత్నిస్తాడు. కాని అతని అంతరాత్మకు అటువంటి స్త్రీ మీద సదభిప్రాయం వుంటుంది. మగవాడు తనకు లొంగని స్త్రీకి అనేక విధాలుగా ఆమెకు సహాయపడ్తాడు కాని ఆమెమీద సదభిప్రాయం వుండదు.

"యీమె మీద కేసు పెట్టాలి డాక్టర్" డి. ఎస్. పి కూతురు లాగానే మాట్లాడింది శశిరేఖ.

ఆ సమయంలో రమ్మూ మీద కోపం వచ్చింది కవితకు. తనూ రామూ ప్రేమించుకొన్నారు. కాని పెళ్ళి చేసుకోలేకపోయారు. అందుకు కారణాలు సాధారణంగా అన్ని ప్రేమ కథల్లో వుండే లాంటివే. అతని చెల్లెళ్ళ పెళ్ళి చేయాలి అంటే అతను నాగాం కట్నం తీసుకోవాలి. అది తనవాళ్ళు యివ్వలేరు. కుటుంబం కోసం త్యాగం చేయాల్సి వచ్చింది. ఏమీ అనుకోకు కవీ! అన్నాడు ఆనాడు. ఆ తరువాత ఏడేళ్ళకు యిప్పుడు యిక్కడ అతన్ని పేషెంటుగా తను, తనని నర్సుగా అతను చూసుకోవటం తటస్థించింది. యివేళ తనకు స్పెషల్ వార్డులో డ్యూటీ పడటంతో యిక్కడ రామూని చూడటం జరిగింది. తనని చూడగానే 'కవీ' అని ఉద్వేగంగా పిలిచాడు రామూ. అతని ఆ పిలుపు 'ఏదో అయిపోతుంటుంది తనకు 'యీ ఏడేళ్ళనుంచీ ఎంత బాధ పడుతున్నానో ఎంత దురదృష్టవంతుణ్ణి నిన్ను వదులుకున్న నేను' అంటూ అతను తలని తన గుండెలకానించాడు.

"రమూ బాధపడ ప్రయోజనం లేదు కదా మన జీవితాలు యింతే గీతలు. అయినా నీ మనస్సులో నేనే వున్నందుకు అదృష్టవంతురాల్ని" తృప్తిగా అంటూ అతని తల మీద చేయి వేసింది అదే సమయంలో శశిరేఖ రావటం తన చెంప చి

పెడీమని కొట్టటం, కొట్టి గొడవ ప్రారంభించటం జరిగిపోయాయి. రామూ సర్ది చెప్పమ్మగా. అలాగ వుండిపోతాడేం. యీ శశిరేఖ యింకొకతనితో పార్కులకు అదీ వస్తుండటం వాళ్ళిద్దరూ అక్కడ ప్రేయసీ ప్రియుల్లా ప్రవర్తించటం తన కళ్ళారా విన్నాగార్ను చూసింది.

"మూడు వెళ్ళం కొట్టిన రాయి లా మాట్లాడదు. ఏ వుద్యోగం లేయించకపోతే నేనూ..." ఆడపులిలా ఘర్జించింది శశిరేఖ. ఆమెకు అక్కడ డాక్టర్ రాజారావు వున్నాడనే జ్ఞానం కూడా లేకపోయింది.

"ఏమిటండీ వింతచెప్పినా అర్థం చేసు కోరు. అసలూ నేనూ చిన్ననాటి స్నేహితు లం అవకాశాలున్న మా మధ్య చెడు సంబంధం ఏంలేదు మీకుమల్లే నేను భర్త చాటున మగాళ్ళతో పార్కులకీ అదీ ..." నేనిమాటలు పూర్తికాకుండానే.

"నోర్ముయ్ యూ గెటవుట్" రామూ ఘర్జించాడు

కవిత నివ్వెరపోయింది. ఏ తప్పు చేయని తనని అతని భార్య అన్ని అంటుంటే విమ్మకు నీరెత్తినట్టూరుకున్న రామూ అతని భార్య గుట్టు బయట పెట్టేసరికి విలాగు అంటున్నాడు.

బయట మనిషిని ఎవరు అవమాన పరిచినా పరవాలేదు కాని భార్య చెడ్డదైనా ఆమెను ఎవరూ ఏమీ అనకూడదని అనుకునే సామాన్య మగాడు అనిపించుకున్నాడు రామూ అనుకుంది కవిత అతన్ని ఎంత ఘనంగా వూహించుకునేది.

"మీ పద్ధతి నాకేం నచ్చలేదు సిస్టర్ వెళ్ళండి" డా. రాజారావు కోపంగా అన్నాడు.

డ్యూటీకి బయల్దేరుతున్న కవితకు "నిన్ను సస్పెండు చేశారట" గది గుమ్మం లోనే ఎదురయి చెప్పింది, తోటి నర్సు కమల.

"ఇందులో డాక్టరు రాజారావు కూడా కలిశాడు ఆ రామూతో" కమల బాధగా అంది

"రామూకు, రాజారావుకు నేనేం అపకారం చేశాను" దుఃఖంతో కవితగొంతు పూడిపోయింది.

"పిచ్చిదానా. రాజారావుకు లొంగకపోవటమే అతనికి నువ్వు చేసిన అపకారం.



మార్గరెట్ థాచర్ (53) ఇంగ్లాండులో 'కన్సర్వేటివ్' పార్టీని ఘనంగా గెలిపించిన బ్రిటిష్ మహిళ-ఐదేళ్ళ క్రితమే అవుతానని చెప్పి మరీ బ్రిటిషు దేశానికి ప్రధాన మంత్రి అయింది. లేబర్ పార్టీని చిత్తుగా ఓడించిన యీమె ఆధునిక ప్రపంచంలో యీ అత్యున్నత పదవిని అలంకరించిన నాల్గవ ప్రపంచ మహిళ-తొలి బ్రిటిష్ వనిత - ఇక "లేబర్ అశాంతి"ని "సమ్మె"లను అధిక ధరలను ఎదుర్కోవడంలో కీ. శే. గోల్డామీర్, శ్రీమతి యిందిరాగాంధీ, శ్రీమతి సిరిమావోలో ఎవర్ని అనుసరిస్తుందో వేచి చూడాలి! గాంధీ, మావోలు పదవీచ్యుతులైనాక ప్రపంచంలో మహిళా ప్రధాని లేని లోటును యీమె తీర్చింది!

నా జీవితమే ఒక కథ

భార్య గుట్టు రట్టు చేయటమే రామూకు నువ్వుచేసిన అపకారం. నీ అందానికి ఈర్ష్య పడి, అసూయతో కత్తి కట్టింది శశిరేఖ. నువ్వూ నీరజా సిస్టర్ వాళ్ళల్లాగా రాజారావుకు, అలాంటి కొంతమంది కామ పిశాచాలకూ లొంగిపోయి వుంటే వాళ్ళల్లాగే నువ్వూ డ్యూటీ సరిగా చేయక్కర్లేకుండా, రోజుకోరకం సిల్కుచీరె కట్టుకుని సినిమాలు చూస్తూ హాయిగా గడిపేదానివి నన్ను కురూపిని చేసి భగవంతుడు అటువంటి అవకాశం యివ్వలేదు. నువ్వు నవేశంలా ఆ అవకాశాన్ని కాలదన్నుకుంటున్నావ్" కమల జీవితాన్ని కాచి వడబోసిన దానిలాగా మాట్లాడింది.

"మూడునాళ్ళ ముచ్చటయిన యీ జీవితాన్ని మనం మగాళ్ళతో తిరిగి నాశనం అయిపోవాలా?" కవిత కోపంగా అడిగింది.

"మనం ఏం నాశనం అయిపోతాం? నువ్వే చెప్తున్నావు కదా జీవితం మూడు నాళ్ళ ముచ్చట అని. అందుకే సుఖంగా దర్జాగా గడపాలి. ఆడవాళ్ళతో తిరిగిన మగాడు ఏం నాశనం అవుతున్నాడు దర్జాగా జీవితాన్ని గడుపుతున్నాడు. అలాగే ఆడది దర్జాగా బ్రతికెయ్యాలి కాని నాశనం అయి పోయానని వాపోయేంతటూరు ఇగా గా వాళ్ళ లోకం కూడా అట్లానే అంటుంది. ఎందుకో లేదా అర్థం కాదు" ఆవేశంగా అంది కమల

"నీతి నియమాలు అందరికీ ఒక్కటే. మగాడు తిరుగుతున్నాడని ఆ నెగు మనం చెయ్యకోకూడదు. ఆడది ఎంత పవిత్రంగా వుండాలనుకుంటుందో. మనం కూడా అలాగ వుండాలి అని మగవాడు మన నుండే ఆ మంచి నేర్చుకోవాలి" కవిత చెప్తూకు పోతోంది

"ఏమో బాబూ - నేను వస్తా ఆకలేస్తోంది" కమల వెళ్ళిపోయింది. కవిత ఆలోచనల్లో పడిపోయింది.

రామూ భార్యకు ఆ మాత్రం సర్దిచెప్ప లేకపోయాడా. పైగా అతనూ కలుస్తాడా. రామూనే అడగాలి యిలాగ ఎందుకు చేశావ్ అని. అదే నిశ్చయంతో కవిత రామూ వున్న వార్డు చేరింది రామూవున్న గది తలుపులు సగం తెరిచి వున్నాయి లోపలనించి రామూ అతని భార్యల నవ్వులు, మాటలు కలగలగంగా సన్నగా వినిపిస్తున్నాయి బయటనే నిలబడిపోయింది కవిత

"నిన్ను చూస్తూ నా తల దాని గుండెలకు ఆనించుకునేసరికి అవాక్కయిపోయి అలాగే వుండిపోయాను ఎంత గర్వం చూడడానికి" రామూ గొంతు విని కవిత తల తిరిగినట్లయింది

"అది వెధవవేషాలేస్తూ నామీద ఎలాంటి అభాండం వేసిందో చూశావా? మీరు నన్ను నమ్మారు గనుక సరిపోయింది లేకపోతే నా కాపురం ఏమయిపోయి వుండునో" మహాపతివ్రతలా మాట్లాడింది శశిరేఖ

"అందుకేగా దాన్ని గెటవుట్ అన్నాను నా భార్యని అవమాన పరిస్తే వూరుకునేంత చాతకాని వాణ్నేంకాదు" మగవాడి పౌరుషం రామూ మాటల్లో.

"అసలు నర్సు పని చేసే వాళ్ళంతా

నా జీవితమే ఒక కథ

లు ంతేనుట." యూరోజా కన్నాడా భర్త రేంపు కెళ్ళినప్పుడు ప్రక్క వీధిలో నే వుంటున్న పాత ప్రియుడుతో సినిమాలకు వెళ్ళే శశిరేఖ మహాసాధ్విలాగా వాపోయిండింది.

"అందుకే బాగా చేశాంలే. దాని ప్రవర్తన మంచిది కాదనీ, పేషెంట్లదగ్గర డబ్బు గుంజుతున్నదనీ, పని సరిగా చెయ్యదనీ రాశాంకదా. వెంటనే సస్పెండు చేశారు. అసలుద్యోగం కూడా పోతుంది" ఆనందంగా చెప్తున్న రామూ మాటలకు కవితకు నషాళానికంటే తెలియని కోపం వచ్చింది. రామూ ముసుగు తొలగిపోయింది అనుకుంది ... మనస్సు. "దులిపెయ్యాలి వీణ్ని" అను కుంటూ భళ్ళున తలుపు తెరుచుకు లోపలకు వెళ్ళింది. కవితను చూడగానే భార్య చేయి వదిలి సరిగా కూర్చున్నాడు రామూ.

"ఎంత వంచకుడివి రామూ. నీకేం అపకారం చేశానని యిలాగ చేశావ్" దా న్ని అరిచింది కవిత.

"అమ్మనాయనోయ్. మమ్మల్ని చంపేస్తుం దేమోనర్రోయ్" అసభ్యంగా అరవసాగింది శశిరేఖ. దానితో అందరూ పోగ కవితను తీసుకుపోయారు అక్కడ నుండి.

కవిత వుద్యోగంపోయింది అన్నారు పెద్ద డాక్టరు వాళ్ళు.

అవినీతిగా లక్షలు సంపాదిస్తున్న వాళ్ళని ప్రభుత్వం ఏంచేయలేక పోతోంది కానీ, తనలాంటి అమాయకుల జీవితాల్ని బలి గొంటుంటుంది అనుకుంది కవిత.

"ఏమిటి కవితా పెర్మిషన్ ?" ఆదుర్దాగా లోపలికి అడుగు పెడుతున్న సుందరాన్ని చూస్తూనే బావురుమంది కవిత.

"నా వుద్యోగం పోయిందండీ" వెక్కుతూ చెప్పింది కవిత.

ఒక్కసారిగా గతుక్కుమన్నట్లనిపించినా సర్దుకున్నాడు సుందరం.

కవితని బలవంతంగా సుందరానికి యిచ్చి పెళ్ళి చేశాడు కవిత అక్క భర్త మేనమామ అయిన రామ్మూర్తి. పెళ్ళయిన కొత్తలో సుందరాన్ని, రామ్మూర్తిని భోజనానికి పిలిచి "కవితా బంగారం లాంటి వాడు సుందరం. ఆ రామూగాణ్ని మరిచిపో" అంటూ కవితతో సుందరం ఎదురుగుండావే అన్నాడు రామ్మూర్తి. అలాగ తన భర

ఎదురుగుండా రామ్మూర్తి ఎందుకు అన్నాడో యిప్పటికీ అర్థం కాలేదు కవితకు. ఆ రాత్రి రామూ ఎవరు చెప్పమని సుందరం బలవంతం చేశాడు. కవిత రామూ గురించి భయపడుతూనే చెప్పింది. కాని సుందరం ఏమీ అనలేదు అంచేత యిప్పుడామె జరిగిన విషయం స్పష్టంగా భర్తకు భయపడకుండా చెప్పేసింది.

"పోనీలే ఎవళ్ళేమనుకుంటేనేం మనేం అనుకోనప్పుడు" భర్త మాటలతో మనస్సు కొద్దిగా తేలికపడింది కవితకు.

"చూశావా నే నెంత మంచివాడినో నువ్వు ప్రేమించాననుకున్న రామూ చూశావా ఎంత నీచంగా మాట్లాడడో నీ గురించి." సుందరం ఎంతో ఆదర్శవంతుడిలాగా అన్నాడు. అతని ఆ మాటలు ఆ టైములో అసందర్భంగా అప్రియంగా అనిపించాయి కవితకు.

"నీకు యిక్కడ చాలామంది డాక్టర్లు తెలుసుగదా. ప్రయివేటు ఆస్పత్రిలో ప్రయత్నించరాదూ" సుందరం కవిత యిచ్చిన కాఫీ తీసుకుంటూ అన్నాడు.

కవితకు తను కన్నెపిల్లగా కన్న కలలు గుర్తుకు వచ్చేయి. తను తాహతుకు మించని మధ్యతరగతి వాడు, తన అందానికి సరిపోయేవాడు భర్తగా రావాలనీ, ఇద్దరూ వున్నదాంట్లో సర్దుకుంటూ చిలకా గోరింకల్లా సుఖంగా జీవించాలనీ, ముత్యాల్లాంటి యిద్దరు పిల్లలతో తన జీవితం హాయిగా గడిచిపోవాలని అనుకుంది. భర్త యింటా బయటా తనకు రక్షణగా వుండాలని ఏవేవో కలలు కంది. సుందరానికి ఆ పేరు పెద్దలు ఎలాగ పెట్టారో కాని చూడ్డానికి అంద వికారంగా, గాలికి ఎగిరిపోయేటంత సన్నంగా వుండే అతనితో తన పెళ్ళి అని తెలిసినప్పుడే సగం నీరు కారిపోయింది. ఆదిలోనే హంసపాదన్నట్లు భర్త కురూపే కాకుండా, చదువు లేని నిరుద్యోగి అని తెలియగానే మొదలంటా కృంగిపోయింది. ఏమీ ఆధారం లేకపోయేసరికి భర్త తనని నర్సు ట్రయినింగుకు పంపటం, తను నర్సు అయి అతనికీ, కుటుంబానికి ఆధారంగా నిలవటం జరిగింది. తనకు చదువు చెప్పించినందుకు భర్తకు కృతజ్ఞురాలిగా వుంటూ వచ్చింది కవిత; ఆ కృతజ్ఞతగా తన జీతం అంతా అతని చేతిలో పెట్టేది.

"ఏమిటి అంతగా ఆలోచిస్తున్నావ్ — లేచి కాస్త పెసరట్టు వేయరాదూ." సుందరం అట్లాంటి మాటలతో ఈ లోకంలోకి వచ్చింది కవిత.

పెసరట్టు వేయటానికి లేచింది. ఏ పని చేస్తున్నా ఆమె ఆలోచన్లు కొనసాగుతూనే వున్నాయి. స్త్రీకి సమాన హక్కులు యిచ్చాం అంటున్నారు. ఎందులో యిచ్చారో ఏమో. పూర్వం భర్త కష్టపడి సంపాదించి తెచ్చియిస్తే, భార్య యింట్లో కష్టపడి అన్నీ అమర్చేది. అప్పుడు సంపాదించి తేవటం భర్త వంతు కాని యిప్పుడు చాలా చోట్ల భార్యాభర్త లిద్దరూ సంపాదిస్తున్నారు. యిద్దరూ బైట వుద్యోగాలు చేస్తున్నా, వంట యింట్లో పని యెక్కడో తప్ప భార్య ఒక్కతే చేస్తుంటుంది. తన ముట్టుకు తను భర్త ఎప్పుడు వూరి నుండి వచ్చి యిక్కడ వున్నా ఆదరా బాదరా అతనికిష్టం అయినవి అన్నీ అమర్చి మరీ ఆస్పత్రికి వెళ్తుంది. అంతేకాని సుందరం ఒక్కపూట కనీసం తన మనస్సు బాగు లేనప్పుడు కూడా తను చేసిపెట్టడు సరికదా. యిది చేసిపెట్టు అది చేసిపెట్టు అంటూ ఆజ్ఞలు జారీచేస్తాడు. పోనీ ఆడదానికి ఏమయినా గౌరవం యిస్తారా అంటే అదీ లేదు. ఆఫీసుల్లోకాని ఎక్కడ కానీ ఆడది వుద్యోగం చేస్తోంది అంటే ఆమె ఆత్మాభిమానం చంపుకున్న దన్నమాటే. ఎందుకో యీ తేడాలు అనిపించింది కవితకు.

కవితా, సుందరం కలసి నాలుగైదు ప్రయివేటు ఆస్పత్రులలో ప్రయత్నించారు కవితకు వుద్యోగం కోసం అక్కడి డాక్టర్లు ఎందుకుద్యోగం పోయింది అని ఆరాలు తీసి అలాంటి వాళ్ళు మాకొద్దు అని కొందరు డైరెక్టుగా, కొందరు యిన్‌డైరెక్టుగాను అన్నారు. ఆఖరికి ఎలాగైతేనేం ఒక డాక్టరు తన నర్సింగ్ హోమ్‌లో రాత్రి పగలు పనిచేయాలి అనీ నెలకు రెండు వందలిస్తానని అన్నాడు.


"అమ్మయ్య" వప్పుకుంది కవిత.

ఆ డాక్టరి చూపులకు పద్ధతికి భయపడుతున్న కవితకు ఆ రోజు రానే వచ్చింది. ఆ రోజు అతని అత్యాచారానికి బలికాకుండా ఎలాగు తప్పించుకుందో ఆమెకే తెలియదు. యింటికి వచ్చిన కవిత వెంటనే భర్త వూరుకు ప్రయాణమైంది. భర్త వున్న వూరు చేరుకునేసరికి రాత్రి ఎనిమిది దాటింది. భర్త యింటి వీధి తలుపులు వేసి వున్నాయి. తలుపు సందు గుండా దీపపు వెలుతురు కనిపిస్తోంది. తలుపు సందులో నుండి చూసింది కవిత.

మంచంమీద వల్లగా లావుగా వున్న ఒకామె పడుకుని వుంది. చంటి పిల్లకు పాలు కాబోలు యిస్తోంది. ఆమె సుందరం మేనకోడలు కదూ. సుందరం ఆమె ప్రక్కనే మంచం మీద అలాగ కూర్చున్నాడేమిటి అనుకుంది కవిత.

"ఏమండీ! అది ఎప్పుడైనా యిక్కడకు వస్తే మన గురించి చెప్తే" పార్వతి అంటోంది. తను విన్నది నిజమేనా అనుకుంది కవిత.

తన పెళ్ళికి సుందరం, అతని తల్లి



సామెతల కథలు

భగీరథ ప్రయత్నం

అష్టకష్టాలూ పడి ఒక పనిని సాధించినప్పుడు, యీ పలుకుబడిని ఉపయోగిస్తుంటాం.

సగరుని పుత్రులు మొత్తం అరవైవేల ఒకరు. వీళ్ళు చాలా దుర్మార్గులు. వీళ్ళ దుండగాలను భరించలేక, దేవతలు బ్రహ్మతో, వాళ్ళ దుండగాలను గురించి మొర పెట్టుకున్నారు. ఆ దుండగీడులనుండి కాపాడతానని దేవతలకు బ్రహ్మ అభయం యిచ్చాడు. దాని కనుగుణ్యంగా ఒక పన్నాగాన్ని పన్నాడు బ్రహ్మ. ఆ పన్నాగం ప్రకారం, సగరుని యాగాశ్వం, సముద్రతీరాన పరుగెత్తుతూ, సముద్రంలోకి దిగగానే, సముద్రం ఎండిపోవాలి. అలాగే ఆ యాగాశ్వం, సముద్రంలోకి దిగింది. సముద్రం ఎండిపోయింది.

అప్పుడు బ్రహ్మ పన్నాగం ప్రకారం, ఇంద్రుడు వాయువును పిల్చి, ఆ గుర్రాన్ని తీసుకెళ్ళి కపిలుని ఆశ్రమములో చేర్చమని చెప్పాడు. వాయువు అలాగే చేశాడు. తరువాత సగరుని పుత్రులకు, యీ అశ్వము, కపిలముని ఆశ్రమములో ఉన్నట్టు తెల్సింది. ఆ ఆశ్రమానికి వెళ్ళి, వాళ్ళు నానాగొడవ చేసారు. కపిలమునికి కోపం వచ్చింది. కళ్ళు తెరిచాడు. తపోభంగం కల్గినందుకు, కనుచూపుతోనే వాళ్ళనందరనూ భస్మం చేసాడు. అలా బ్రహ్మ, దేవతలకు యిచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు.

వాళ్ళ మనుమడే భగీరథుడు. ఇతడు నారాయణుడిచ్చిన వరప్రసాదం. ఇతడు తన పితరులైన సగర పుత్రుల వృత్తాంతమంతా విని, విచారించి, వారినందర్నీ దివికి పంపి తనకర్తవ్యాన్ని నెరవేర్చాలనుకొన్నాడు. బ్రహ్మను ఆరాధించాడు. బ్రహ్మద్వారా భగీరథుడు, తన ధర్మం తప్పక, యిష్టమొచ్చిన రీతిని 'జీవించునట్లు' వరంపొందాడు. తరువాత గంగను ప్రార్థించాడు. గంగ ప్రత్యక్షమై ఒకవరం కోరుకోమన్నది. గంగను, భూలోకానికొచ్చి, తన పితరులను పునీతులను చేయమని వేడుకొన్నాడు. ఆమె అంగీకరించింది. కాని ఆమె దివి నుండి భువికి దిగి వచ్చేటప్పుడు, ఆ భారాన్ని, శివుడొక్కడే భరించగలడనీ, మరొకరికి అసాధ్యమనీ, కాబట్టి శివుడ్ని ప్రార్థించమనీ, భగీరథుడికి సలహా యిచ్చింది. భగీరథుడు అలాగే ఈశ్వరుని ప్రార్థించాడు. శివుడు కూడా కనికరించి అంగీకరించాడు.

గంగ ఆకాశంనుండి, శివుని శిరంపై బడి, అక్కడనుండి భూమిపైకి జారింది. ఆమెను భగీరథుడు సగరుని పుత్రులు భస్మమైన స్థలానికి తీసుకునిపోతుండగా, దోవలోఉన్న జహ్నుని యాగ స్థలాన్నికూడా గంగ ముంచివేసింది. కోపంతో జహ్నుడు గంగను తన పుక్కిట పట్టాడు. మరల భగీరథుడు, జహ్నుని వేడుకొని గంగను విడిపించుకుని, తన పితరులు బూడిదై ఉన్న స్థలానికి తీసుకెళ్ళాడు. ఆ పవిత్ర జలం తగలగానే, సగరపుత్రులు స్వర్గానికి వెళ్ళారు. ఇది కథ. యీ కథ పైనుంచి వచ్చినదే యీ పలుకుబడి.

— *పద్మావతీ గంగాధర్.*

తండ్రులు, విధవాడబడుచు ఆమె కూతురు పార్వతి వచ్చారు. అప్పుడు సుందరం అతని తల్లిదండ్రులు లక్ష్మీపురంలో వుండేవారు. పెళ్ళయిన కొత్తలో తను, సుందరం అతని తల్లితండ్రులు అక్కడే కొంతకాలం వున్నారు. తరువాత తను నర్సు ట్రయినింగులో చేరటం, సుందరం వాళ్ళ అక్కడి యిల్లు అమ్మేసి వాళ్ళక్కగారి వూరు వెళ్ళటం జరిగాయి. తనెప్పుడూ అతని అక్కగారి వూరు అయిన ఇక్కడికి రావలసిన పరిస్థితి రాలేదు. అటువంటి పరిస్థితి రానీయకుండా సుందరం జాగ్రత్త పడ్డాడేమో. అనుకుంది కవిత.

"ఏమిటి మాట్లాడరు దానికి పిల్లలు పుడితే దానితో మీరు వెళ్ళిపోతే" సందేహం వెలిబుచ్చింది పార్వతి.

"ఆడదానివనిపించుకున్నావ్ పాపూ — యిప్పటిదాకా దానికి పిల్లలు పుట్టకుండా జాగ్రత్త పడలేదా. నీకు యింకొక కాన్పయితే మనకు ముగ్గురవుతారు. అప్పుడు ఆపరేషను చేయించేసుకోనూ" పార్వతిముఖం తనవైపుకు తిప్పుకుంటూ అంటున్నాడు సుందరం.

నా జీవితమే ఒక కథ

మనం స్థిరపడేదాకా పిల్లలు వద్దు కవితా అని అతను జాగ్రత్త పడుతున్నది యిందుకన్నమాట అనుకున్నది కవిత.

"నీకు దాని భయం చాలా వున్నట్టుంది. దాని మామకు మొదట్లోనే చెప్పాను. మా అక్క కూతురు పుడుతూనే నామీద అధారిటీ సంపాదించుకుంది అని 'పర్వాలేదు కవితని చేసుకో. కాని యీ విషయం కవితకు తెలీనివ్వకు. ఆమెను మెల్లిగా నర్సు ట్రయినింగుకు పంపు. ఆమె సంపాదిస్తుంటుంది!' అన్నాడు. అతనా సలహా చెప్పినందుకు కవితకు వుద్యోగం అయ్యేక కొంత కమీషన్ యిచ్చాను అది వేరే సంగతి. యిప్పుడు చూడు కవిత దగ్గర నుండి నెలకు జీతంలా డబ్బు పట్టుకవస్తున్నా. అదీ, నేను చిల్లరకొట్టు మీద సంపాదించినదీ అంతా నీ చేతిలోనే పెడుతున్నాకదా. యీ యిల్లు నీ పేర వుంది. నేను పెట్టిన చిల్లరకొట్టు నీపేర వుంది. ఇద్దరు పిల్లలున్నారు. యింక మన పెళ్ళి రిజిస్ట్రాఫీసులో దాని పెళ్ళికంటే ఒక నెలముందరే అయింది. అందుకని భార్యగా సర్వహక్కులూ నీకే వున్నాయి. ఏ నాటికైనా అది నీకు ఊడిగం చేయాల్సిందే. అంతకంటే విలువ ఎవడితో ప్రేమించిన దానికి నే నెందుకిస్తాను." పార్వతి బుగ్గలు నిమురుతూ గర్వంగా చెప్తున్న సుందరం మాటలకు పార్వతి నవ్వుతుంటే, కవిత మనస్సు కుతకుత వుడికిపోయింది. సుందరం ఎంత మోసగాడు. తనకు తెలిసినవాళ్ళు 'మీ ఆయన ఎంత మంచివాడు! నిన్నో ట్రయినింగ్‌కు పంపి అర్జనాపరురాలిని చేశాడు.' అంటుంటారు. తనూ లోగడ అలాగే అనుకుంది కాని యిప్పటికి తెల్సింది అతను స్వార్థంకోసం చదువు చెప్పించాడని.

పార్వతి ఎలాగ నవ్వగలుగుతోంది. మగవాడు ఆడదాన్ని పతనం చేస్తుంటే ఆడది ఆ పతనాన్ని ప్రోత్సహిస్తూంటుందే తప్ప కనీసం సానుభూతి కూడా చూపదు. ఏంలోకం అనుకోకుండా వుండలేక పోయింది కవిత. సరే సుందరాన్ని, తనమీద పగ. కాని

(36వ పేజీ చూడండి)

బొమ్మల మహాభారతం — కౌరవుల ఘోష యాత్ర — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



[ఇంకా వుంది]

సీరియల్

ఇది ఒక పాంథశాల

శ్యామల

(గత సంచిక తరువాయి)

"సంధ్యా!" గట్టిగా పిలిచాడు విజయ్.

ఉదయం హడావిడిగా వంట చేస్తున్న సమయం.

"ఏం కావాలి?" వంట గదిలోంచే అడిగింది సంధ్య.

"ఇటు రా! త్వరగా!"

"అబ్బబ్బ, ఏమిటండీ?" ముద్దుగా విసుక్కుంటూ వచ్చింది.

"మీ రిజల్ట్స్ వచ్చాయి భామామణీ!" నవ్వుతూ చేతిలోని పేపరు దాచేసాడు.

"త్వరగా చెప్పండి" ఆత్రంగా అంది. "మూడేళ్ళ సంవత్సరాల చదువుకీ, శ్రమకీ ఫలితం ఏమిటి?"

"అంత తేలికగా చెప్పేస్తానా?"

"ప్లీజ్, త్వరగా చెప్పరూ? బంగారు కదూ?" బతిమలాడుకుంది.

"ముందు దగ్గరగా రావాలి!" కండిషన్ పెట్టాడు. దగ్గరకు వచ్చి "ఏం కావాలి?" అని కోపంగా అడిగింది.

"అంత కోపమయితే ఎలాగమ్మా?" అంటూ చేయిపట్టి దగ్గరకు లాక్కున్నాడు. అప్రయత్నంగా వున్నదేమో, తూలి అతనిమీద పడింది. లేవకుండా పట్టుకొని, చెవిలో – "ఫస్ట్ క్లాస్ వచ్చింది మేడమ్" అన్నాడు.

"నిజంగా?!" ఆనందంతో అతని మెడ చుట్టూ చేతులువేసి అతన్ని పెనవేసుకుపోయింది.

"బుజ్జీ, చూడు. పప్పు మాడ వాసన వస్తోంది" అన్నాడు, బుగ్గమీద ముద్దు పెట్టుకుంటూ.

"పోనిద్దురూ, వెధవ పప్పు!" గాలిలో తేలిపోతున్నట్లే వుంది సంధ్యకి.

"మాడుగిన్నె తోమటానికి పనిమనిషి పోట్లాడుతుందేమో! స్టౌ ఆపేసి వస్తా" నంటూ లేవబోయాడు.

అతని మెడ చుట్టూ వేసిన చేతులు తీయకుండానే "పోనిద్దురూ, వెధవ గిన్నె!" అంది.

నవ్వేశాడు విజయ్. "ఈరోజుకి శెలవు పెట్టేస్తాను. హోటల్‌లో భోజనంచేసి, మ్యాట్నీ సినమాకు వెళ్దామా?"

"ఓయస్!" ఉత్సాహంగా అంది.

కాస్సేపటికి సంధ్య తల్లితండ్రులు, నిర్మల, రవి, సునీత అందరూ ఒకరొకరుగా వచ్చారు అభినందనలు తెలపటానికి. ఆఫీస్ టైమ్‌కి అంతా వెళ్ళిపోయారు. విజయ్, సంధ్య రెడీ అయి ఇంటికి తాళంపెట్టి బయటపడ్డారు.

ఆరోజంతా కులాసాగా తిరుగుతూ ఎంజాయ్ చేస్తూ గడిపారు. ఆబిడ్స్ వెళ్ళి హోటల్ అన్నపూర్ణలో భోజనంచేశారు మొదట. ఆతర్వాత సంధ్యకి క్రొత్త చీర కొనిపెట్టాడు బహుమతిగా. అక్కడినుంచి పబ్లిక్ గార్డెన్స్‌కి వెళ్ళి చెట్లక్రింద కూర్చుని ఐస్‌క్రీం తిన్నారు. పచ్చని గడ్డిలో పడుకుంటూ "'వివాహం విద్యనాశాయి' అంటారు కదా – అది తప్పని ప్రూవ్ చేశావు డార్లింగ్" అన్నాడు.

సంతోషంగా అంది సంధ్య "ఇలా పనీపాటా లేకుండా, చెట్టాపట్టాలువేసుకు తిరుగుతుంటే యెంత బాగుందో! జీవితం ఓ కమ్మని కల అనిపిస్తోంది!"

"ఎప్పుడూ ఇలా గేవుంటే ఎంజాయ్ చేయలేవు సంధ్యా! అప్పుడు బోర్‌కొడ్తుంది ... సంతోషం, విషాదం అనేవి జీవితపు నాణానికి రెండువైపులు. అదృష్టంకొద్దీ మనమిప్పుడు సంతోషం వున్నవైపున వున్నాం..."

"మన జీవితాలెప్పుడూ ఆవైపే వుండాలని నా కోరిక!"

"మంచి కోరికే!" నవ్వాడు.

సన్‌ఫ్లవర్ మ్యాట్నీకి వెళ్ళారు 'సంగీత్'లో.

ఆ సినిమాలో నాయికా, నాయకులు అమితంగా ప్రేమించుకొని పెళ్ళి చేసుకుంటారు. తప్పనిసరిగా అతను సైన్యంలో చేరవలసివస్తుంది. యుద్ధం నిమిత్తమై రష్యా వెళ్ళిన అతను మంచులో దాదాపుగా కొనవూపిరితో పడిపోతాడు ఓ సందర్భంలో. ఒక రష్యన్ యువతి అతన్ని రక్షించి, తన ఇంటికి తీసుకువెళ్ళి సేవ చేస్తుంది ఆ యువతినే పెళ్లి చేసుకొని అక్కడే వుండిపోతాడతను.

స్వదేశంలో అతని భార్య అతనికోసం ఎదురుతెన్నులు చూసి విసిగివేసారి వెతకటానికి బయల్దేరుతుంది చాలా శ్రమపడి రష్యాలో అతనున్న చోటు తెలుసుకొని వెళ్ళేసరికి, అతనికి మరొక భార్య, కూతురు వుండటం చూసి గిరుక్కున వెనుదిరిగి పోతుంది.

ప్రొద్దుతిరుగుడుపూవు వంటి వాడతను! ఆమెను చూసి, తను ఆమెకు చేసిన అన్యాయం గుర్తింపుకు రాగా, రష్యాలోని భార్యని, కూతురిని వదిలేసి స్వదేశం వెళ్తాడు మొదటి భార్యకోసం. "సారీ, నీతో నేను వుండలేను" అనేస్తుంది ఆమె!

హీరోయిన్‌గా సోఫియాలారెన్ అద్భుతంగా నటించింది.

"పాపం!" అప్రయత్నంగా నిట్టూర్చింది. సంధ్య చివర్లో స్క్రీన్ పైన చూపిస్తున్న ప్రొద్దుతిరుగుడు పూవులని చూస్తూ "పురుషులంతా ఇలా గాలివాటం మనుష్యులేనని పిస్తోంది!"

"నేను తప్ప" అన్నాడు విజయ్.

"అఫ్‌కోర్స్" అని అతని కళ్ళలోకి చూస్తూ సమ్మోహనంగా నవ్వింది ఆ నవ్వుతున్న పెదవులను గట్టిగా ముద్దుపెట్టుకోవాలనిపించింది విజయ్‌కి – కాని నడిరోడ్డుమీద ఆ పని చేయలేక ఆమె చేయి ప్రేమగా నొక్కి వూరుకున్నాడు.

సికింద్రాబాద్‌ని, హైద్రాబాద్‌ని కలుపుతున్న టాంక్‌బండ్ పొడవునా నడిచారు. మధ్యలో ఆగి చెరకురసం తాగుతుంటే,

"ఎలా వుంది?" అన్నాడు విజయ్.

"చెరకురసమా? తియ్యగానేవుంది, మన జీవితంలా" అని నవ్వింది.

రాత్రి భోజనాలయినాక విజయ్ బెడ్‌పైన పడుకొని పుస్తకం చదువుకుంటుంటే వచ్చింది సంధ్య. క్రొత్తచీరలో అందంగా వుంది.

"ఎలా వుంది?"

"అందంగా వుంది – మన జీవితంలా!" సాయంత్రం సంధ్య అన్న మాటలు తిరిగి ఒప్పగించాడు.

సంధ్య నవ్వింది.

నవ్వుతున్న సంధ్యను చూస్తుంటే మతి పోతున్నట్లే వుంది విజయ్‌కి. గర్భిణి అయినాక ఏదో క్రొత్త అందాలు సంతరించుకుంది అనుకుంటూ దగ్గరకు తీసుకున్నాడు.

కాలగమనమే తెలియని ఆనందవాహినిలో వున్నారిద్దరూ.

ఎవరో తలుపు తట్టినట్లయింది.

ఇద్దరూ ఉలిక్కిపడ్డారు.

"ఇంత రాత్రివేళ ఎవరు వస్తారు?" ఏదో కీడు శంకించింది సంధ్య మనసు.

విజయ్ వెళ్ళి తలుపు తీశాడు.

టెలిగ్రాం అతని చేతిలో పెట్టి, సంతకం పెట్టించుకొని వెళ్ళిపోయాడు పోస్ట్‌మాన్.

'ఢిల్లీలో ఫలానా తేది ఇంటర్‌వ్యూకి అటెండ్ కమ్మని' ఎయిర్‌ఫోర్స్ ఆఫీసునించి వచ్చిన వార్త విజయ్‌కి చాలా సంతోషమనిపించింది. ఏదో కారణాలవలన తనకు ముందుగా ఇంటర్‌వ్యూ లెటర్ అందలేదు, కాని ఇప్పుడు పిలుపు వచ్చింది!

జరిగిన కథ - 4 : అక్క నిర్మల, బావ రవిల సంరక్షణలో ఉంటున్న సంధ్యకు 'అట్టావా'లో ఉద్యోగం రాగా విజయ్‌కి తనకు జరిగిన వివాహ పూర్వాపరాలు గుర్తుకువస్తాయి. నిర్మలను చూడటానికి వచ్చినపుడే మనసులు కలిసి రిజిష్టరు మేరేజి చేసుకున్న విజయ్, సంధ్యల జీవితం సాఫీగా సాగుతుండగా, విజయ్ మిలటరీలో ఉద్యోగానికి లోగడే దరఖాస్తు చేసాడని తెలుసుకొని విస్తుపోతుంది సంధ్య. విజయ్ స్నేహితుడు రవితో నిర్మలకు పరిచయమౌతుంది.

"సంధ్యా, ఇది చూడు!" వీధి తలుపువేసి భార్య వద్దకు వచ్చాడు.

టెలిగ్రాం చదివి అలా కూర్చుండిపోయింది బొమ్మలాగా. ముఖమంతా చెమటపట్టి వుంది.

"సంధ్యా! ఏమిటలా వున్నావు?" కంగారుగా అడుగుతూ ఆమె చేతులు పట్టుకున్నాడు.

చల్లగా — మంచుముక్కల్లా వున్నాయి. పాదాలు అలాగే వున్నాయి.

"సంధ్యా! సంధ్యా! ఏమయింది?" పడుకోబెట్టి నీళ్ళు తీసుకువచ్చి ముఖం తుడిచాడు. త్వరత్వరగా నెస్‌కేఫ్ తయారుచేసి తీసుకువచ్చి త్రాగించాడు.

కొంచెం తేరుకుంది సంధ్య. "ఏమిటి భయమనిపించింది." చిన్నగా గొణిగింది.

"డాక్టరుని తీసుకువస్తాను!"

"అక్కర్లేదు! ఎందుకో భయమనిపించి అట్లా అయిపోయాను. ఇప్పుడు బాగానేవుంది..." అన్నదేకాని కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

అప్పటికే సంధ్య గురించిన కంగారులో అతనికి టెలిగ్రాం చూడగానే కలిగిన ఆనందం సగం హరించుకుపోయింది.

కళ్ళనీళ్ళు పెట్టుకునేసరికి మిగిలిన ఆనందం మాయమయిపోయింది.

"సంధ్యా, ఏడుపెందుకు?" ప్రక్కనే కూర్చుని మృదువుగా అన్నాడు.

ఆ సమయంలో అతన్ని చిరాకుపెట్టటం సరికాదనిపించింది సంధ్యకి. తెల్లవారాక తీరికగా మాట్లాడవచ్చుననుకొని "ఏంలేదు" అంటూ కళ్ళు తుడుచుకొని పడుకుంది.

మౌనంగా వున్న సంధ్యని చూస్తూ "అసలే ఉట్టిమనిషివికావు సంధ్యా! ఇవ్వాళ నిన్ను మరీ అంతగా త్రిప్పవలసిందికాదు ... అలసిపోయావు... ఏమీ ఆలోచించకు ... నిద్రపో" అన్నాడు ఆప్యాయంగా.

కళ్ళు తుడుచుకుంది సంధ్య.

ఆమె నడుంమీద జోకొడ్తూ వుండిపోయాడు. కలతబారిన సంధ్య మనస్సుని నిద్రాదేవి ఆవహించి, కాస్త విశ్రాంతి నిచ్చింది.

జరగబోయే ఇంటర్వ్యూను గురించి, ఆ జాబ్ వస్తే తనకు ఉద్యోగరీత్యా కలిగే వర్క్ శాటిస్‌ఫాక్షన్ గురించి, పెద్దజీతంలో తను సంధ్యను ఎంతగా సుఖపెట్టబోయేది అనే విషయం గురించి ఆలోచిస్తూ, మేల్కొని వుండిపోయాడు చాలాసేపు.

* * *

మర్నాడు వేకువతో మెలకువ వచ్చింది సంధ్యకి అయినా లేవాలనిపించక, కళ్ళు తెరుచుకొని ఆలోచిస్తూ పడుకుంది.

విజయ్‌కి ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగానికి ఇంటర్‌వ్యూ పిలుపు వచ్చింది.

అతను వెళ్ళాలని ఎంతగానో కోరుకుంటున్న ఉద్యోగం అది!

ఎందుకు అతనికి ఆ ఉబలాటం? తనకు నచ్చేరీతిలో పని వుంటుంది అంటాడు. వర్క్ శాటిస్‌ఫాక్షన్ గురించి మాట్లాడుతాడు.

డబ్బు బాగా వస్తుంది — నిజమే.

'ఎక్కడున్నావే గొంగళి' అంటే 'ఇక్కడే వున్నాను కంబళీ' అనే తీరు అతనికి నచ్చదు ... నచ్చదు.

ఏదో చేయాలి ... ఏదేదో సాధించాలి ... బ్రతికున్నందుకు, భగవంతుడిచ్చిన శక్తులన్నీ వినియోగించాలి.

అతనికి కల ఇంట్రెస్ట్ చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది.

పుస్తకాలంటే ప్రాణం ... అందులోనూ మనం ఎందుకు వచ్చాం ఈ భూమిమీదకు? ఎక్కడికి వెళ్తున్నాం? దీనికంతటికీ పరమార్థమేదయినా వున్నదా? వుంటే అదేమిటి? ఇటువంటి అన్వేషణ గురించి వేదాంత గ్రంథాలు మరీ యిష్టం.

బేసిక్‌గా ఇంజనీరు అతను. సైన్స్, టెక్నాలజీలలో నిత్యం ముందంజ వేస్తున్న శాస్త్ర పరిజ్ఞానాన్ని మథించాలనేది మరో ఇంట్రస్టు.

సంగీతమంటే ఎంత మక్కువ అతనికి! ? సినిమా పాటలు, లలిత సంగీతం, క్లాసికల్ మ్యూజిక్ అన్నీ విని ఆనందిస్తాడు.


ఇక స్నేహితులు, ఆటలు, పిక్నిక్‌లువంటి సరదాలు ఉండనే ఉన్నాయి.

ఇవన్నీ ఒకదానికొకటి వ్యతిరేకంగా ఉన్నట్లు మొదట తనకు అనిపించిన మాట వాస్తవం. కాని అతనిని అర్థం చేసుకుంటున్నకొద్దీ — వజ్రం అన్ని దిక్కులా ప్రకాశం విరజిమ్మినట్లే, ఇవన్నీ అతని మనోసంస్కారానికి వేర్వేరు సైడ్సు అనిపిస్తుంది.

జీవితాన్ని పూర్తిగా జీవించాలి — 'యూ మస్ట్ లివ్ ఫుల్లీ' అంటాడతను. జీవితంనించి ఆనంద రసాన్ని చివరి బిందువుదాకా పిండాలి. ఆనందమంటే స్మోకింగ్, డ్రింకింగ్ వంటివి యిచ్చే ప్లజర్ కాదు... అంతకుమించిన ఆత్మానందం.

జీవిస్తున్నప్పుడు ఎంత ఆనందంగా ఉండాలో, జీవితం ముగింపుకి వచ్చేటప్పుడు అంత ఆనందంగా ఉండాలని అతని అభిప్రాయం. ప్రాణాన్ని ఇంత తృణప్రాయంగా ఎంచాడుకనకనే సైన్యంలో చేరగలుగుతున్నాడు.

చటుక్కున ఓ సంఘటన గుర్తొచ్చింది



సంధ్యకి. తామిద్దరూ ఓ సాయంత్రం వాక్‌కి వెళ్ళివస్తున్నారు. గేట్‌వద్దకు వచ్చేసరికి కనిపించిన దృశ్యం చూసి తను హడిలిపోయింది.

తమ యింటి డాబాకు పిట్టగోడ ఇంకా కట్టలేదు. అందుకని పిల్లలెవరినీ పైకి వెళ్ళనివ్వరు. ఆరోజు ఇంటావిడ లోపల పనిలోనే ఉందో, లేక ఎక్కడికయినా వెళ్ళిందో, వాళ్ళ పిల్లలు, స్నేహితులు అంతా డాబా ఎక్కేశారు. అందరూ డాబా మధ్యలోనే ఉన్నారు. కాని, వాళ్ల అయిదేళ్ళ బాబు మాత్రం అంచుకి రెండు అడుగుల దూరాన నిలబడి ఉన్నాడు. అంచువైపుకి వీపు పెట్టుకొని ఉండటంవలన తను అంచుకి అంత దగ్గరగా ఉన్నట్లు వాడికి తెలియదు. పైన ఎగురుతున్న గాలిపటాలను తలెత్తి తదేకంగా చూస్తున్నాడు.

కొంచెం వెనక్కి వచ్చాడంటే, క్రింద పడిపోవటమే!

సంధ్య కెవ్వున అరవబోయింది. అంతలోనే తనకు తాను సర్దిచెప్పుకుంటూ "బాబూ, జాగ్రత్త! ముందుకి వెళ్ళు!" అని కేకపెట్టాలని నోరు తెరచింది.

"హుంష్! నువ్వు పిలిచావంటే బాబు వెనక్కి తిరిగి చూస్తాడు. అప్పుడు క్రిందపడే అవకాశం మరీ ఎక్కువ. పడతాడని భయమెందుకు? పడడేమో..." అతిసామాన్యంగా అన్నాడు విజయ్.

ఆ బాబు పడిపోతాడని అతనికి భయం లేదూ?! నివ్వెరపోయి చూసింది.

మాట్లాడుతూనే అతను వడివడిగా పైకి వెళ్లి ఆ బాబుని ఎత్తుకున్నాడు.

పిల్లలందరినీ పైకి వచ్చినందుకు కోప్పడి క్రిందికి దిగి పంపించాడు. డాబా తలుపు వేసి వచ్చాడు.

క్రిందనే నిలబడిపోయిన సంధ్యను సమీపించి "ఏమిటలా ఉండిపోయావు? ఇంకా భయమేనా?" అని నవ్వాడు.

"ఆ బాబు పడిపోతాడని ఎంత భయపడ్డానో--" చెమటలు పట్టిన అరచేతులు కర్చీఫ్‌కి తుడుచుకుంటూ అంది. ఆమె గుండె ఇంకా వేగంగానే కొట్టుకుంటున్నది.

"యూ సిల్లీ గర్ల్!" అంటూ చేయి పట్టుకొని ఇంట్లోకి తీసుకువెళ్ళి, ఫాన్ క్రింద కూర్చోబెట్టి, మంచినీళ్ళు యిచ్చాడు.

అదీ అతని స్వభావం!

ఏ సందర్భంలోనూ చలించడు. డేరింగ్ బ్రేవ్! కాని రెక్లెస్ కాదు... చేయవలసిన పద్ధతిలో పనిచేస్తాడు... గీతలో చెప్పినట్లు 'నీ విధి నీవు చేయి, ఫలితం గురించి ఆలోచించకు' అన్నది పూర్తిగా పాటిస్తాడు — ఇటువంటి వ్యక్తి కావాలని ఏరికోరి తనను పెళ్ళి చేసుకోవటం ఆశ్చర్యంకదూ? తన అదృష్టం!

భర్తపై ప్రేమ ముంచుకురాగా, ప్రక్కకి తిరిగి అతనిపైన చేయివేసి కావలించుకు పడుకుంది. మగతలోనే ఆమెను దగ్గరకు లాక్కుంటూ ముద్దుపెట్టుకున్నాడు.

"డార్లింగ్! విజయ్!" ప్రేమగా అనుకొంది

ఇది ఒక పాంథశాల

సంధ్య. "నీవు మనస్ఫూర్తిగా కోరుకున్నదానికి నేను అడ్డు చెప్ప(లే)ను!"

* * *

ఇంటర్‌వ్యూ డెహరాడూన్‌లో. సంధ్యని పుట్టింట్లో దింపి, వారం పది రోజుల్లో తిరిగి వస్తానని ధైర్యం చెప్పి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోమని వెళ్ళాడు విజయ్.

మధ్యాహ్నం వేళ నిర్మల ఏదో మాగ్‌జీన్ తరపున ఒక రచయితని ఇంటర్‌వ్యూ చేయటానికి వెళ్ళింది. అమ్మ భోజనం చేసి నడుం వాల్చింది. సంధ్య ఒక్కర్తే రేడియో వింటూ కూర్చుంది.

చటుక్కున ఏదో అనుభూతి — సిగ్గుతో, సందేహంతో, సంతోషంతో...ఒళ్ళంతా గగుర్పాటు చెందినట్లే అయింది... మళ్ళీ ఎంత బాగుంది బేబి ఇలా గర్భంలో కదులుతుంటే... తనకు విజయ్ మధ్య మమతల వంతెన వేస్తున్న బంగారుపాప... ఆ పాప 'నేనూ వున్నాను ఇక్కడే హుషారుగా' అంటున్నట్టు కదలటం ... తన ఆ కదలిక ఫీలవటం ... ఇదో చిత్రమైన భావన...

'పోస్ట్' అంటూ కవరు పడేసి వెళ్ళాడు పోస్ట్‌మాన్. కవరుపైన తన పేరు, అదీ విజయ్ దస్తూరి. తనకు రాస్తున్న మొదటి లేఖ.

మురిపెంగా ఆ దస్తూరిని చూస్తూ కూర్చుంది కాసేపు. తర్వాత కవరు చింపి పదిలంగా బయటకు తీసింది. నీలంరంగు కాగితాలు మూడు వున్నాయి.

"ప్రియ సంధ్యా—"

సంబోధనకే పులకించిపోయింది. ప్రేమికులకు ప్రతిదీ అపురూపంగ కనిపించటంలో విశేషం లేదేమో!

ఇంటర్‌వ్యూ విశేషాలన్నీ రాశాడు. టెక్నికల్ క్వొశ్చన్సు ఒక్కటి అడగలేదు సంధ్యా! బి. ఇ. ఫస్ట్ క్లాసు అనే డిగ్రీయే నీ నాలెడ్జిని తెలుపుతున్నదిలెమ్మన్నారు. నేను ఆ పాయింటు గురించి అడిగితే. అదీకాక, సెలెక్ట్ అయితే వాళ్ళే ట్రైనింగ్ ఇస్తారు.

ఇంటర్‌వ్యూకి వచ్చినవాళ్ళు 30 మంది. ఓ అరగంటసేపు కొంతమంది కూర్చొని ప్రశ్న లడగటం కాదు ఇంటర్‌వ్యూ అంటే. మమ్మల్ని నాల్గు రోజులపాటు మిలిటరీ బారక్స్‌లో లాడ్జింగ్ ఇచ్చారు. సమయస్ఫూర్తికి, తెలివితేటలకి, మెచ్యూరిటీకి రకరకాల టెస్టులు ఏర్పాటు చేశారు. ఉదాహరణకి ఒకటి చెప్తాను — స్క్రీన్‌మీద ఒక మాట చూపించారు; దానిని గురించి ఓ వాక్యం వ్రాయమన్నారు: సరిగా 10 సెకండ్లు అవగానే ఆ మాట మాయమయి మరొకటి వచ్చింది. దానిని గురించి వాక్యం రాయటానికీ 10 సెకండ్లే టైము. ఇట్లా వరుసగా 75 మాటలు యిచ్చారు. మేము రాసిన సమాధానాలు సైకాలజిస్ట్‌లు పరిశీలించి నిర్ణయాలకు వస్తారుట.

'ఫాదర్' అనే మాటకు ఒకడు —

'ఐ లవ్ మై ఫాదర్' అని రాశాడు. నా అభిప్రాయంలో ఆ వాక్యానికి నెగటివ్ మార్కులు వస్తాయి. ఎందుకంటే ఈ వయసులో 'ఫాదర్'ని స్నేహితుడివలె భావించాలి. కాని పసితనంలోవలె 'ప్రేమించటం'సరికాదనుకుంటూ...

ఇంకా ఇలాగే ఎన్నో విశేషాలు రాశాడు. చదివి ప్రక్కన పెడుతుంటే.

"అమ్మయ్య!" అని నిర్మల అనటం వినిపించింది

"నువ్వు ఎప్పుడొచ్చావు? చూడనేలేదు" అంది సంధ్య.

"ఆ ఉత్తరాన్ని చదివి మళ్ళీ చదివి, మళ్ళీ మళ్ళీ చదివి, రివైజు చేసి నమిలి, జీర్ణం చేసుకొని — ఈ ప్రాసెస్‌లో నన్ను చూడకపోవటం ఏమంత ఆశ్చర్యం?" నవ్వుతూ అంది. "కాని ఇందాకనగా వచ్చిన రవిగారిని కూడా చూడక పోవటం క్షమార్హం కాదు!"

అప్పుడు చూసింది మరో కుర్చీలో కూర్చొని వున్న రవిని.

"సారీ, రవీ!" సిగ్గుపడుతూ అంది.

"ఎలా వున్నాడట విజయ్? ఇంటర్‌వ్యూ బాగా అయిందా?" అడిగాడు రవి.

"ఇంకో నాల్గురోజుల్లో వచ్చేస్తారు" అంటూ అతను రాసిన విశేషాలన్నీ వివరించింది.

నిర్మల లోనికి వెళ్లి ట్రేలో టీ తీసుకు వచ్చింది.

"మీ రచయితతో ఇంటర్‌వ్యూ అయిందా?" అడిగింది సంధ్య అక్కని. "ఏమన్నాడు ఆయన?"

ఆ వివరాలన్నీ చెప్పింది నిర్మల.

"మీ తెలివితేటలు నిజంగా మెచ్చుకోదగ్గవి, నిర్మలగారూ" అన్నాడు రవి అంతా విని.

అతని చూపుల్లోని ఆరాధనను గమనిస్తూనే వుంది సంధ్య. అది గుర్తించనట్లే నిర్మల ప్రవర్తిస్తుంటే ఒళ్ళు మండింది.

ఆ రాత్రికి నిర్మలను కదిలించింది "అక్కా, రవి గురించి నీ అభిప్రాయం ఏమిటి?"

"అతను మీఆయనకు, నీకు స్నేహితుడు. నా అభిప్రాయం దేనికి మధ్యలో?" తేలికగా అనేసింది.

"అతనికి నువ్వంటే చాలా యిష్టం." ఇంకోరకంగా ప్రారంభించి చూసింది.

"నీకు మాత్రం లేదా?" కొంటెగా అడిగింది నిర్మల.

"నాకు నువ్వంటే వున్న ఇష్టానికి, అతనికి నువ్వంటే వున్న ఇష్టానికి ఎంతో భేదం వుంది." విసురుగా అంది.

"నాకు ఈ క్లాసిఫికేషన్సు తెలియవే సంధ్యా! నువ్వే వివరించి చెప్పు."

"అంటే విజయ్‌కి నాపట్ల ఎటువంటి ఇష్టం వుందో. అలాంటి ఇష్టం అన్నమాట!" క్లియర్‌గా చెప్పింది.

"విజయ్ నీకు తాళి కట్టిన మొగుడు. రవి అట్లా కాదే!" అర్థంకానట్లే అంది.

"విజయ్ నాకు తాళి కట్టలేదమ్మాయ్ మాది రిజిస్టర్డ్ మ్యారేజి." నవ్వుతూ అంది

"అమ్మో! మా బుజ్జి ఎన్ని మాటల నేర్చుకుంది!" ఆశ్చర్యం ప్రకటించింది నిర్మల "ఎవరు నేర్పించారే యివన్నీ? బొజ్జలో బుజ్జిబాబా?"

"నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం."

ఒక్క

కాంప్లాన్®


మాత్రమే బలానికి, శక్తికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.



ఒక్క కాంప్లాన్ లోనే, ప్రతి రోజూ ప్రతీ వారి శరీరానికి కావలసిన ప్రొటీనులు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి.

గుర్తుంచు కోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకికాయ-కుంకుమ పువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!



సంపూర్ణమైనది

కాంప్లాన్® సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC-32-234 TEL

ముఖం ఎర్రబడింది సంధ్యకి. అంతలోనే తనూ తమాయించుకొని ''అల్లరి చాలించి నేను అడిగేవాటికి కుదురుగా జవాబు చెప్పు'' అని ఆర్డర్ యిచ్చింది.

''చిత్తం.''

''రవి చూడటానికి బాగుంటాడుకదా ?''

''బాగా'నే' వుంటాడు.''

''ఆ 'నే' ఎందుకు ?'' విసుక్కుంది. ''ఎమ్మే చదివాడు, అది పెద్ద చదువేనా ?''

''ఎస్.''

''కాలేజిలో లెక్చరర్‌గా చేస్తున్నాడు. అది నుంచి ఉద్యోగమేనా ?''

''అఫ్‌కోర్స్.''

''నువ్వంటే ఎంతో ఆరాధన వున్నదని గమనించావా ఎప్పుడయినా ?''

అవునన్నట్లు తలాడించింది.

''అతనంటే నీకిష్టమేనా ?''

''ఎస్, మేడమ్.''

''మరి పెళ్లికి ఏమిటి అభ్యంతరం ?'

''అతన్ని గురించి అభ్యంతరంలేదు సంధ్యా — పెళ్లి అంటేనే అభ్యంతరం.'' కాస్త సీరియస్‌గా అంది.

''సంసారజీవనానికి, కెరీర్‌కి సరిపడదు సాధారణంగా. కెరీర్‌లో ఇంట్రస్ట్ నాది ... అందువలన పెళ్లికి దూరంగా వుండాలని ఆలోచన...''

''నీ తెలివితేటలను అస్తమానం పొడుగుతూ వుంటాడు రవి. నీవు ఉద్యోగంలో చేరి, ఆ లైనులో ముందుకి వెళ్తే సంతోషించి, ప్రోత్సహిస్తాడేకాని, అభ్యంతరపెట్టే సంకుచితత్వం అతనికి లేదనుకుంటా, అక్కా !''

''ఇందులో సంకుచితత్వం, విశాలత్వం ప్రసక్తి లేదు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్న కుటుంబాలెన్నో వున్నాయి. కాని నా ఆశయాలు వేరు, సంధ్యా! నేను ఉద్యోగం చేయాలనుకుంటున్నది కేవలం డబ్బుకోసంకాదు; కాలక్షేపంకోసమూ కాదు. మనో తృప్తికోసం. నేనూ ఈ సొసైటీలో ఒక మీనింగ్‌ఫుల్ పార్ట్‌ని నిర్వహిస్తున్నాననే సంతృప్తికోసం. మగవాడికి ఉద్యోగంలో పైకిపోవటం, ప్రమోషన్సు మొదలైనవి యెంత ముఖ్యమో, నాకూ అంతే ! మరొక మంచి వుద్యోగం దొరికిందంటే ఇంకో ఊరయినా వెళ్తాడు మగవాడు ... నేనూ అదే చేస్తాను. మరి నన్ను పెళ్లి చేసుకొనేవాడికి ఇదంతా నచ్చుతుందా ? భార్యకు తానే లోకం అనుకోవటంలోనే ఆనందం కలుగుతుంది సామాన్య పురుషుడికి. నేను అట్లా అనుకోలేను. నాలోకంలో భాగం భర్త — అంతేననుకుంటా. అందుకే నన్ను చేసుకొనేవాడికి సుఖశాంతులు, సేవలు అంతగా వుండవేమో ! అర్థమయిందా సంధ్యా, నేనెందుకు పెళ్లికి దూరంగా వుండదలుచుకున్నానో ?''

''కాని ... కాని, అక్కా, కొంతకాలానికి ఒంటరి బ్రతుకులో నీకూ సుఖం కనిపించదు. ఎంతటి ఉద్యోగంలో రాణిస్తున్న మగవాడయినా సంసారం కావాలనుకుంటాడు. నీవూ అలాగే

ఇది ఒక పాంథశాల

సంసారం, భర్త, పిల్లలులేని లోటు ఫీలవుతావు. ఉద్యోగం జీవితంలో పూర్తి తృప్తినివ్వదు...''

''నాకు ఇదంతా తెలుసు సంధ్యా! ప్రస్తుతానికి ఉద్యోగపర్వం గడవనీ. కొన్నాళ్ళు ఆ ఉబలాటం తీరాక అప్పుడు ఆలోచిస్తాను.''

''కాని నీవే కావాలనుకుంటున్న రవిని అప్పటిదాకా వేచివుండమనటం న్యాయమా ?''

''రవి కాకపోతే మరొకడు — చేసుకోవాలను కున్నప్పుడు దొరక్కపోతాడా ? నేను మనస్ఫూర్తిగా ప్రేమించగలిగినవాడితోనే నాకు పెళ్లవుతుంది, అసలు పెళ్ళంటూ జరిగితే !''

''అక్కా, ప్రేమింపబడటంలో వున్న మార్దవం ప్రేమించటంలో లేదు. నీ అదృష్టాన్ని గుర్తించటంలేదు నువ్వు.''

''రవికి నాపట్ల కలిగింది కేవలం పాసింగ్ ఎట్రాక్షన్ కావచ్చు. రేపు వాళ్ల అమ్మానాన్నలు పాతికవేల కట్నంతో ఓ పిల్లను ఫిక్స్‌చేస్తే వెళ్ళి తాళి కడతాడేమో ?'' నిశితంగా చూస్తూ అంది.

''అతను అటువంటివాడు కాదు. అయినా నీతో ఆర్గ్యూ చేయటం మహాకష్టం. ప్రస్తుతానికి పెళ్ళి గురించిన ఆలోచన లేదన్నావు ... బాగానే వున్నది ... కాని, అక్కా, పెళ్లి చాలా స్వీట్‌గా వుంటుంది సుమా !'' మధురంగా అంది సంధ్య.

''నీవొక స్వీట్ గర్ల్‌వి సంధ్యా! అందుకే

నీకు జీవితమే ఓ స్వీట్ గిఫ్ట్ .. మై లక్కీ గర్ల్ ... గుడ్‌నైట్ స్వీటీ.'' ఆప్యాయంగా అంది నిర్మల.

''గుడ్‌నైట్'' అని కళ్ళు మూసుకుంది సంధ్య 'నిజంగానే లక్కీ గర్ల్‌ని' అనుకుంటూ !

* * *

విజయ్ వస్తానన్నరోజుకి రైల్వే స్టేషన్‌కి వెళ్లింది సంధ్య. అతను సంధ్య వస్తుందని అనుకోలేదు. ఆశ్చర్యం, ఆనందం పెనవేసుకు వచ్చాయి.

''డార్లింగ్ ... ఇంత చక్కటి స్వాగతం లభిస్తుందని ఊహించుకోలేదు సుమా'' అంటూ సంధ్య చేతులు పట్టుకు ఊపేశాడు దగ్గరకు తీసుకోవాలనుకున్న కోరిక నిగ్రహించుకుంటూ.

''ఐ మిస్‌డ్ యూ విజయ్'' చిన్నగా అంది. ఈ పదిరోజులకే సంధ్య కాస్త ఒళ్ళుచేసినట్టు నిండుగా వున్నట్లు అనిపించింది విజయ్‌కి. అదివరకు మరీ స్లిమ్‌గా, గాల్లో తేలిపోతున్నట్లనిపించే మనిషి ఇప్పుడు ఒక్కొక్క అడుగే నింపాదిగా వేస్తూ నడుస్తూంటే ముచ్చటగా వుంది !

ఆ మధ్యాహ్నం సునీల్ వచ్చాడు. చాలా ఉత్సాహంగా వున్నాడు. కుశలప్రశ్నలు అయినాక అసలు సంగతి చెప్పాడు — ''మేరేజ్ డేట్ ఫిక్స్ అయింది మేడమ్, పై నెల్లోనే !''

''వెరీగుడ్ ! ఇక మా క్లబ్‌లో చేరతావన్న మాట'' అన్నాడు విజయ్. ''రవీ, ఇక నీదే ఆలస్యం. త్వరగా వెతుక్కో డ్రీమ్ గర్ల్‌ని.''

''డ్రీమ్ గర్ల్ దొరికింది బ్రదర్ ! కాని ఆవిడ డ్రీమ్ బాయ్ కోసం వెతుకుతున్నది ... అదే ప్రాబ్లెమ్.'' నవ్వుతూనే రవి అన్నా, ఇతని ఆరాధనను గుర్తించటంలేదు, అక్కకి ఇదేం తెలివితక్కువో అని మనసులో అనుకోకుండా వుండలేకపోయింది సంధ్య.

సునీల్ చెప్పాడు ''పెళ్లి చేసుకోవాలని అనుకోనన్నాళ్ళూ వుండటం బాగానే అనిపించింది. కాని చేసుకోవాలనుకున్నాక మాత్రం ఈ జీవితం చాలా కష్టం ! అందులోనూ మీనావంటి అమ్మాయిని వదిలి సంవత్సరంపాటు — ప్చ్ ! ఇదిగో లేటెస్ట్ లెటర్‌తో వచ్చింది'' అంటూ ఫొటో తీసి యిచ్చాడు.

మీనా చాలా అందంగా వుంది ఆ ఫొటోలో. బాబ్డ్ హెయిర్, బెల్‌బాటమ్‌లో స్టైల్‌గా వున్నా, ఆ స్టైల్ ఆమెకు సూటయినట్టే వుంది. గుండ్రని ముఖం ముద్దుగా వుంది. పెదవులపై చిరునవ్వు లాస్యమాడుతున్నది.

సునీల్ పెళ్లి ఏర్పాట్ల గురించి, హనీమూన్ గురించి, మీనా అద్భుత సౌందర్యం గురించి మాట్లాడుతూ గడిపాడు చాలాసేపు. మీనాను చేసుకోవాలనుకుంటున్న ఎందరో యువకులను కాదని, తనను ఒప్పుకోవటం తన అదృష్టమన్నాడు. కబుర్లలో టైమ్ తెలియలేదు వాళ్ళకి. ఉన్నట్లుండి అడిగాడు రవి — ''ఇంటర్వ్యూ బాగానే చేశానంటున్నావు విజయ్! జాబ్ వస్తే వెళ్తావా ? ఇంకా ఏమయినా ఆలోచించుకోవలసినది వుందా ?''

''నాకు వెళ్లాలనేవుంది కాని ఇదిగో, మా రాణిగారేమంటారోనని ఆలోచన !'' చిలిపిగా సంధ్యను చూస్తూ అన్నాడు.

''నేనంటే ఏదో భయపడుతున్నట్లు మాట్లాడ్తారు !''

''నిజంగానే నాకు భయం సంధ్యా! నీవు బాధపడ్తావేమోనని భయం...''

''నేను వద్దంటే మానేస్తారా ?''

''ఆ !''

''నిజంగా ?''

''నిజం.''

''మాట వెనక్కు తీసుకోకూడదు.''

''ఉహూఁ. సంధ్యా, నేను కొన్ని కారణాల వలన ఎయిర్‌ఫోర్స్‌లోకి వెళ్ళాలనుకున్నాను. కాని ఆ కారణాలన్నింటికంటే నీవు ముఖ్యం. మూర్ఖంగా వాదించటం, మొండిపట్టుపట్టటం నీ స్వభావం కాదు. నీవు మనస్ఫూర్తిగా వద్దంటే మానేస్తాను. నీ సంతోషమే నాకు ముఖ్యం !''

''నాకూ మీ సంతోషమే ముఖ్యం విజయ్!''

''అతిథి దేవుళ్ళ సంతోషం ఎవరికి ముఖ్యం మీలో ?'' తమ ఉనికిని గుర్తుచేశాడు సునీల్.

అంతా నవ్వేశారు.

[ఇంకా వుంది]



never say no
to
Nova*
Enjoy
Nova
ORANGE
& LIME
*Artificially flavoured

జి. వి. జి. పేజీ



'గంధర్వ కన్య'లో ప్రభ

కొత్త చిత్రాలు

లోగడ "మమత" నిర్మించిన కంచెర్ల శేఖర్‌బాబు ఇప్పుడు రాజ్‌కమల్ మూవీస్ పతాకంలో ఒక చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సి. ఆనందారామం నవల ఆధారంగా బోయిన సుబ్బారావు దర్శకత్వంలో పి. గోపాలకృష్ణయ్య నిర్మించే ఈ చిత్రంలో శ్రీధర్, నారాయణరావు, నూతన్‌ప్రసాద్, రవికాంత్, ప్రభ, సుభాషిణి ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. హనుమాన్ జంక్షన్‌వద్ద మే 21 వరకు జరిగే షూటింగ్‌తో చిత్రం పూర్తవుతుంది. పరుచూరి మాటలు, సి. నారాయణరెడ్డి, కొసరాజు, గోపి గీతాలు రాశారు. జె. వి. రాఘవులు సంగీత దర్శకుడు. ఎస్. గోపాల్‌రెడ్డి ఛాయ, కొండపనేని రామలింగేశ్వర రావు శిల్పం, బి. ఎల్. వి. ప్రసాద్ సహకార దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

ఎస్. డి. లాల్ దర్శకత్వంలో తయారవుతూన్న జాన్‌పాక్ ఫిలిమ్స్ "ఆడదానికి అందమే శత్రువు" వర్ణ చిత్రంలో మోహన్‌బాబు, నూతన్‌ప్రసాద్, చక్రపాణి, రావి కొండలరావు, నల్లాది, పొట్టిప్రసాద్, రవికృష్ణ, వీరభద్రరావు, సుప్రియ, రాజీ, పుష్పకుమారితోపాటు 30 మంది సుందరాంగనలు నటిస్తున్నారు. భమిడిపాటి రాధాకృష్ణ మాటలు, వేటూరి, జాలాది పాటలు రాశారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. శిల్పం, కూర్పు, నృత్యాలు, సహకార దర్శకత్వాలను బి. చలం, గోవిందస్వామి, శీను, నరిపెల్ల చిట్టిబాబు, శివరామకృష్ణ, ఎస్. డి. అమీర్ నిర్వహిస్తున్నారు.

కె. వాసు దర్శకత్వంలో జూన్ 1 నుంచి 30 వరకు భాగ్యనగర్ స్టూడియోలో, హైదరాబాద్ పరిసరాల్లో షూటింగ్ జరిగే శ్రీ చరిత చిత్రవారి వర్ణ చిత్రంలో గిరిబాబు, చక్రపాణి, చిరంజీవి, హేమసుందర్, శుభ, జయమాలిని, కె. విజయ నటిస్తారు. సత్యానంద్ రచయిత, చక్రవర్తి సంగీత దర్శకుడు. రామారావు ఛాయాగ్రాహకుడు.

కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలుగా ఎస్. పి. రాజారాం దర్శకత్వంలో ఎస్. పి. వెంకన్నబాబు నిర్మించే శ్రీ ఉదయ్ ఆర్ట్ పిక్చర్స్ "సమాజానికి సవాల్" రంగుల చిత్రంలో చంద్రమోహన్, సత్యనారాయణ, చిరంజీవి, నూతన్‌ప్రసాద్, రావు గోపాలరావు, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, కాంతారావు, జానకి, రమాప్రభ, జయమాలిని, రాజేశ్వరి, సుంకర లక్ష్మి, కొత్త నటి సుమలత పాత్రధారులు. జంధ్యాల రచయిత. మహదేవన్ సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, వి. జగదీశ్ కూర్పు, శీను నృత్యాలు నిర్వహిస్తున్నారు.

ఎం. ఎస్. రెడ్డి సమర్పించే "అందగాడు" వర్ణ చిత్రంలో కమలహాసన్, శ్రీదేవి, సీమ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రావి కొండలరావు, పి. ఆర్. వరలక్ష్మి పాల్గొంటున్నారు. ఇళయరాజా సంగీత దర్శకత్వంలో కమలహాసన్ ఈ చిత్రంలో స్వయంగా ఒక పాట పాడాడు కూడా. కథ, దర్శకత్వం : టి. ఎన్. బాలు.

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో మణి ఆర్ట్ ఎంటర్‌ప్రైసెస్ వారు "శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ మహాత్మ్యం" అనే చిత్రాన్ని నిర్మిస్తారు. చిల్లర భావనారాయణ రచయిత. గంటి మునుస్వామిశెట్టి, ఎం. కేశవరావు నిర్మాతలు. ఛాయాగ్రాహకుడు బాలుమహేంద్ర, సంగీత

'అందాల రాశి'లో రతి





'మనిషి–మృగము'లో కవిత

దర్శకుడు ఇళయరాజా, ఎడిటర్ భక్త, డైరెక్టర్ కె. మహేంద్ర కలిసి రూపొందించే శ్రీ సత్పురుష పిలిమ్స్ చిత్రంలో రజనీకాంత్, శరత్‌బాబు, జయలక్ష్మి, శోభ నటిస్తున్నారు. రాజశ్రీ రచయిత. మే మాసాంతానికి షూటింగ్ పూర్తవుతుందని నిర్మాత ఎ. రఘురామిరెడ్డి తెలియజేశారు.

శారద, గోకిన రామారావు, నారాయణ మూర్తి, మాడా, మహాలక్ష్మి పాల్గొనే శివజ్యోతి ఫిలిమ్స్ వారి చిత్రానికి పి. సుబ్రహ్మణ్యం దర్శకుడు. సముద్రాల రచయిత. వేణు సంగీత దర్శకుడు. అసోసియేట్ డైరెక్టర్ : కె. పి. ఆంజనేయులు. కూర్పు : రవి. నిర్మాత, సహ దర్శకుడు : ఎ. పి. రంగారావు.

"బొమ్మల కొలువు" తర్వాత "తెలుగుతల్లి"

డి. వి. ఎస్. రాజు కెమెరా స్విచ్ ఆన్, హీరో కృష్ణంరాజు తొలి క్లాప్‌లో ప్రారంభమైన అప్సర ఆర్ట్స్ "బొమ్మలకొలువు" రంగుల చిత్రంలో చంద్రమోహన్, కవిత, జగ్గయ్య, జయమాలిని, కాంచన, కాంతారావు, ప్రసాద్‌బాబు, ఈశ్వరరావు, పల్లవి, మాడా, త్యాగరాజు, ఆనందమోహన్ ప్రభృత తారాగణం. ఎం. ఎస్. అబ్బాస్ కథకు బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలు రాశారు. ఆత్రేయ గీతాలకు ఎస్. రాజేశ్వరరావు బాణీలు కూర్చారు. సహకార దర్శకత్వం, ఛాయ, శిల్పం, కూర్పులను ఇ. వెంకటేశ్వరరావు, పి. హెచ్. కృష్ణారావు, విక్రమ్, పి. భాస్కరరావు, నూరపనేని కళాధర్, మోహన్ నిర్వహిస్తున్నారు. ప్రొడక్షన్ : కె. ఎం. నాయుడు, కోటిలింగం. సమర్పణ : ఎస్. ఎస్. మూర్తి. దర్శకత్వం : కొమ్మినేని. తమ తదుపరి చిత్రం "తెలుగుతల్లి" సందేశాత్మకమైనదని తెలియజేశారు నిర్మాత వాశిరాజు ప్రకాశం.

మా వూళ్ళో మహాశివుడులో గుళ్ళోని దేవుడు ఊళ్ళోకొస్తే....?

"ఏమిటి బావా, ఇంకా ఆలస్యం ?" అని కనకారావు (వంకాయల) మందు పుచ్చుకోడానికి ఆత్రుతపడుతూంటే వినాయకరావు (అల్లు రామలింగయ్య) "అబ్బా — ఉందయ్యా! ఫారన్‌దే వుందికదా? ఎందుకు కంగారు? ఇంకా సేపుండాక మొదలుపెడదాం," అంటూండగా సాంబయ్య (సత్యనారాయణ) ప్రవేశించాడు "శివుడ్ని తీసుకొచ్చానండి," అంటూ.

"ఎవరు ? సారాకొట్టు సదాశివుడా ?" అని వినాయకరావు, "బ్రాకెట్ కంపెనీ పరమశివుడా ?" అని కనకారావు అడిగారు.

"ఆహా ! కాదండి. సాక్షాత్తూ సదాశివుడు. మన గుళ్ళో దేవుడు," అంటూ సాంబయ్య పిలవగానే శివుడు (రావుగోపాలరావు) ప్రవేశించాడు.

"శివుడి వేసకానికి మాబాగా సూటయ్యావోయ్ ! భాగోతం ఎక్కడ ఆడావు ?" అన్నాడు వినాయకరావు.

"అయితేమాత్రం — ఈ పాములూ గట్రా మెళ్ళో వేసుకొని తిరక్కపోతే, ఆడేటప్పుడు వేసుకోవచ్చుకదా ?" అన్నాడు కనకారావు

"సాంబయ్య కూతురి వివాహానికి పదివేలు ఇవ్వండి," అన్నాడు శివుడు.

వినాయకరావుకు అరికాలిమంట నెత్తికెక్కింది. "ఏమయ్యా సాంబయ్యా! నీకు మర్యాదగా వుందాంట? ఒడ్డూ పొడుగూ వున్నవాడ్ని చూసి, శివుడి వేసకం వేయించి, నాదగ్గరకొచ్చి డబ్బు గుంజాలని చూస్తావా? అంతగా అవసరమైతే ఇదిగో — ఈ వంద పెట్టుకెళ్ళు."

శివుడు మందహాసంతో "నీకు వంద నాకి పదివేలు ఇవ్వడానికి నువ్వేమన్నా సింహాచలం గాడివా ?" అంటూ వినాయకరావు వంక తిరిగి, "నీ అనుచరుడు సింహాచలం ... రెండో ఆట సినిమా ... బోడెమ్మ సత్రం ... కుంటీ, గుడ్డి బిచ్చగాళ్ళు ... కసక్ — కసక్..." అన్నాడు.

"ఇవన్నీ నీకెలా తెలుసు ?" అన్నాడు వినాయకరావు తెల్లబోతూ.

"నాకింకా చాలా తెలుసు స్మగ్లింగ్ .. చందనం లారీ...భద్రాచలాన్ని రైలెక్కించడం... ఇంకా చెప్పాలంటే — ఇతను మొన్న ఎలెక్షన్‌లో ఒక లక్ష ఇరవైమూడువేల ఆరువందల పద్నాలుగు రూపాయల అయిదునయాపైసలు ఖర్చుపెట్టాడు. నువ్వు కుండా, కుండ కింద యాభై చొప్పున మూడు లక్షల యాభై ఎనిమిదివేల ఆరు వందల తొంభై అయిదురూపాయల నలభై అయిదు నయాపైసలు ఖర్చుపెట్టావ్."

వినాయకరావు గుటకలు మింగుతూ, "ఆపండి మహాప్రభూ ఆపండి. తమరెవరో ఇప్పుడు నాకు పూర్తిగా అర్థమైంది...ఇదిగోనండి హార్డ్ కేష్. లెక్క పెట్టుకోండి," అన్నాడు నోట్ల కట్టలను సాంబయ్య కిస్తూ.

"స్వామీ ! ఇది నల్లడబ్బు కాదు కదా? మళ్ళీ ఎవరైనా పట్టుకుంటే—" అని సాంబయ్య తటపటాయించేసరికి "వాళ్ళ దగ్గర యింకా నల్ల డబ్బు ఎక్కడుంది ? పాపం — ఎలెక్షన్లో అంతా కొట్టుకుపోయింది. తీసుకో!" అన్నాడు శివుడు.

వినాయకరావు పైకి నవ్వుముఖం పెట్టి, "సార్ ! ఈ ముట్టుపక్కల ఎక్కడకొచ్చినాసరే—ఆతిథ్యం మాత్రం మీరిక్కడే తీసుకోవాలి. అప్‌స్టెయిర్ మీద ఒక రూమ్ వుంది — అటాచ్డ్ బాత్‌రూమ్ విత్ ఎయిర్ కండిషన్డ్. మీకోసమే నేను అన్ని ఏర్పాట్లూ అలా చేసి వుంచేస్తాను. మనం మనం కుటుంబీకులం. ఆత్మీయులం. క్షేమంగా వెళ్ళిరండి," అంటూ శివుడు, సాంబయ్య వెళ్ళిపోగానే కనకారావు వంక తిరిగి, "యీస్వరుడా వల్ల కాడా! వాడు సెంట్రల్ సి. ఐ. డి. ఆఫీసరయ్యా. సి. బి. ఐ ఈమధ్య ఇటువంటి వేషాల్లో కూడా తిరుగుతున్నారని ఉప్పందింది ... వాడు పొలిమేర దాటడు. సింహాచలం వున్నాడు కదటయ్యా. వాడ్ని పంపిస్తాను. తల తెప్పిస్తాను," అన్నాడు దిగ్గున లేస్తూ.

అల్లురామలింగయ్య సమర్పించే గీతా సినీ ఎంటర్‌ప్రైజెస్ "మావూళ్ళో మహాశివుడు" చిత్రంలో మురళీమోహన్, సుభాషిణి, రాజ్‌బాబు, రమాప్రభ, ప్రసాద్‌బాబు, లక్ష్మీకాంత్, గిరిజ, పుష్పలత, శ్రీలక్ష్మి ఇతర ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. రాజాచంద్ర దర్శకుడు. రచన, సంగీతం, ఛాయ, కూర్పు, శిల్పం, సహకార దర్శకత్వాలను అప్పలాచార్య, బాబూరావు, సత్యం, కన్నప్ప, కందస్వామి, భాస్కరరాజు, ఎస్. రవీంద్ర, పి. రవిరాజ్ నిర్వహిస్తున్నారు. దాసరి సత్యనారాయణమూర్తి, వేగి వీర్రాజు నిర్మాతలు. నిర్మాణ నిర్వహణ: జి. పృథ్వీరాజ్. నిర్ణేత : అల్లు అరవింద్, బి. ఎస్‌సి.



'దొంగ–దొర'లో కమల్‌హాసన్, శ్రీప్రియ



'అల్లావుద్దీన్ అద్భుత దీపం'లో జయభారతి

ఛాయలో అఘాయిత్యానికి అవాంతరం

ఛాయకు మనస్సు అల్లకల్లోలంగా వుంది. మనసారా వలచిన వ్యక్తి ఇప్పుడు తనను కాదు పొమ్మంటున్నాడు. పెద్దలు బలవంతంగా పీకల మీద కూర్చొని మూడుముళ్ళు వేయించిన చంద్ర తనకు అక్కర్లేదంటున్నాడు. పెద్దల సాంప్రదాయపు మూర్ఖత్వవలన తన యావత్ కుటుంబం బలి అయిపోతూంటే—చంద్ర అందర్నీ రక్షించాడు. అతన్ని రవి అర్థంచేసుకోలేకపోవడం తన దురదృష్టం.

ఛాయకు ఎదురుగా టేబుల్ మీద అభిమానంతో దాచుకున్న రెండు బొమ్మలు కనిపించాయి. వాటిని ఒకచోట పెట్టి, ఇన్ని తలంబ్రాలు వాటిమీద వేసి, వంటింట్లోకి వెళ్ళింది. అంతా చీకటి - ఆమె మనస్సులాగే. డబ్బాలోని కిరసనాయిలంతా ఒంటిమీద పోసుకుంది. అగ్గిపెట్టెకోసం వెతుకుతూండగా ఓ చెయ్యి దాన్ని అందించింది. "మీరా!" అంటూ చంద్రను చూసి ఉలిక్కిపడింది.

"మీ చావుకి ఎవ్వరూ కారణం కాదని మీరు రాసి చనిపోయినా—నేనే కారణం అని ఒప్పుకుంటా. పోలీసులకు లొంగిపోతాను. అందుకు మీకిష్టమైతే ప్రాణాలు తీసుకోండి..." అని



అఖిలభారత స్థాయి ఉత్తమ 'నటి'గా తెనుగుతార శారద రాష్ట్రపతినుంచి అవార్డు అందుకుంటున్న చిత్రం

క్షణం ఆగి, చంద్ర మళ్ళీ అన్నాడు: "అందుకే మిమ్మల్ని రవి దగ్గరికే వెళ్ళొద్దన్నాను. ఏ మనిషైనా సంప్రదాయానికి భిన్నంగా నడుచుకోవాలంటే -- టైమ్ పడుతుంది. ఇలాంటివన్నీ నిమిషాల మీద జరిగిపోవాలనుకోవడం కేవలం మొండితనం ... ఇలాంటి అఘాయిత్యానికి తలపెట్టనని నాకో మాట ఇవ్వండి"

"అసలు నేనెందుకు బ్రతకాలి? ఎవరికోసం? దేనికోసం? ఆ రవి కోసమా? తాళి కట్టిన మీకోసమా? రవి కోసం మీరు నా మెడలో ఈ తాడు బిగించారు. ఆ చేత్తోనే మరో ఉరితాడు కూడా బిగించండి. అసలు మీరెవరు నన్ను చావకుండా ఆపడానికి?"

"నేను ... నేను మీకు తాళి కట్టినవాడ్ని."

చంద్ర (నూతన్‌ప్రసాద్) మాటకి ఛాయ (రూప) అవాక్కయి అలాగే నిలబడిపోయింది.

డైరెక్టర్ హనుమాన్‌ప్రసాద్ దర్శకత్వంగా ఈ సన్నివేశాన్ని రూపొందించిన వెంకటకృష్ణ పిలిమ్స్ "ఛాయ" చిత్రం అతిత్వరలో విడుదలవుతుంది. పరుచూరి సంభాషణలకర్త. నిర్మాణత: వి. సత్యనారాయణరాజు. నిర్మాతలు: వి. వి. అప్పారావు, సి. హెచ్. కృష్ణమూర్తి, పాటిబండ్ల స్వరాజ్యలక్ష్మి.

* జి. వి. జి. పేజీ *

నా ఇల్లు - నావాళ్ళులో ఫస్ట్‌క్లాస్‌లో పాసయినందుకు

బహుమతి

"రేయ్! నువ్వు ఫస్ట్‌క్లాస్‌లో పాసవుతావని నాకెప్పుడో తెలుసు," అన్నాడు ఆనందరావు (గుమ్మడి).

"ప్రకాష్ పాస్‌కాకపోతే ఈ ఊళ్ళో ఇంకెవరు పాసవుతారు నాన్నా?" అన్నాడు శేషు (గిరిబాబు).

"ఏమండీ! మీరుకూడా ఏదైనా బహుమతి ఇవ్వండి," అని కనకం (రమాప్రభ) అంటే, "ఈ అరటిపళ్ళిద్దామా?" అన్నాడు గణపతి (నూతన్‌ప్రసాద్) "ఓ గుమ్మడికాయ తెచ్చి దిష్టితీసి నెత్తిన కొట్టండి," అంది హేళనగా కనకం.

ఇంతలో నిర్మల (భావన) "మనింటికి చుట్టాన్ని తీసుకొచ్చాను," అంటూ శారద (సుభాషిణి)ని తీసుకొచ్చింది.

"పుత్తడిబొమ్మలా వుంది. ఎవరమ్మా ఈ పిల్ల?" గణపతి అడిగాడు.

"ఈ అమ్మాయా?" అని నిర్మల చెప్పడానికి తటపటాయిస్తుండగా ప్రకాష్ (మురళీమోహన్) సిగ్గుపడడం చూసి, "ఇటు రారా! ఆ అమ్మాయి నీకు తెలుసా?" అడిగాడు ఆనందరావు.

"తె తె—తెలుసు...ఊఁహూఁ...తెలియదు..." తడబడ్డాడు ప్రకాష్.


"అరేయ్! నీకు తెలిసినా — తెలియక పోయినా — ఈ అమ్మాయే ఈ ఇంటికోడలు!" అంటూ తన నిర్ణయాన్ని అప్పటికప్పుడే ప్రకటించేశాడు ఆనందరావు.

ప్రకాష్, శారద సిగ్గుతో క్రీగంట చూసుకున్నారు.

రాజాచంద్ర దర్శకత్వంలో డాక్టర్ టి. కె. ఎం. ఛటర్జీ నిర్మాతగా యు. సూర్య నారాయణబాబు సమర్పించే శ్రీ పద్మావతీ ఇంటర్నేషనల్ "నా ఇల్లు – నావాళ్ళు" చిత్రంలో శ్రీధర్, రాళ్ళపల్లి, త్యాగరాజు, సావిత్రి, కె విజయ, జి. నిర్మల ఇతర పాత్రధారులు. జంధ్యాల సంభాషణలకర్త. ఆత్రేయ గీతాలకు జె. వి. రాఘవులు స్వరకల్పన చేశారు. రఘునాథరెడ్డి ఛాయాగ్రాహకుడు. కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, కోటగిరి గోపాలరావు కూర్పు నిర్వహించారు.



'ప్రియబాంధవి'లో రంగనాథ్, రూప



కార్తీక దీపం

ఈస్ట్‌మన్ కలర్

లక్ష్మీచిత్ర

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం దీపక్

కథ డా॥ప్రభాకరరెడ్డి

నిర్మాతలు జి.రాధాదేవిగుప్త, ఎ.కృష్ణయ్య



'ఆణి ముత్యాలు'లో చంద్రమోహన్, రోజారమణి


జి. వి. జి. పే జి

రంగూన్ రౌడిలో మెత్తని రౌడి

దాసరి నారాయణరావు రచన, దర్శకత్వంలో వడ్డె శోభనాద్రి నిర్మించే విజయమాధవీ కంబైన్స్ ''రంగూన్ రౌడి'' సెట్‌లో గంభీ వాతావరణం నెలకొనివుంది. కెమెరా ముందు కృష్ణంరాజు, జాన మరింత సీరియస్‌గా వున్నారు.

జానకి ''రాజా! ఏరా? ఇదేనా నువ్వు చేసే ఉద్యోగం? ఎందుకుం నన్ను మోసం చేస్తావ్? జీవితంలో నాకు ఏ ఆశా లేదురా! నీకోసం నీ ఆశతోనే బ్రతుకుతున్నానురా. నా కొడుకు ఎంత గొప్పవాడవుతాడ చూసి ఆనందిద్దామని బ్రతుకుతున్నానురా. నీ ఇష్టం...గొడవలే పడతావో తలలే తీస్తావో నీ ఇష్టం. ఇంకెప్పుడైనా 'రాజా, నువ్వేం చేస్తున్నావురా? అని నేనడిగితే మాత్రం 'ఛీ!' అను,'' అంది.

''అమ్మా, నిన్ను మోసంచెయ్యాలని, నిన్ను బాధపెట్టాలనికాదమ్మా ప్రమాణపూర్తిగా నిజం చెబుతున్నా. నేనేం చేద్దామన్నా — అంతా నన్ను 'రౌడీ' అని ముద్ర వేశారమ్మా... అన్యాయానికి ఎదురుతిరిగిన ప్రతివాడూ లోకం దృష్టిలో రౌడీ. ఒక చెంపమీద కొడితే రెండో చెంప ఇవ్వమని చెప్పావ్. కాని, ఆరోజులు వేరమ్మా. మనిషి మెత్తగా వుంటే రెండ చెంపలే కాదమ్మా, వాళ్ళంతా వాయించి పంపిస్తారు. మా షిప్ ఓనర ఒక అమ్మాయిని బలవంతం చేయబోయాడు. నేను అడ్డుకున్నాను అందుకని నామీద కేసు పెట్టి, జైలుకు పంపించాడు· నేను వాడ్ని కొట్టాను. అందుకే నేను రౌడీని ... నన్ను నమ్మి ఉద్యోగం ఇచ్చారు. అక్కడ అందర్నీ దోచుకుపోతున్నాడు సిలోన్ రౌడీ. వాడ్ని ఇప్పుడ తన్నబోయాను. అందుకు నేనిప్పుడు రౌడీ. అంతేగా నీ ఉద్దేశ్యం?.. అమ్మా, నేను అనవసరంగా ఇంతవరకు ఎవరిమీదా చెయ్యెత్తలేదు


సాటిలేని టీపొడి
బ్రూక్ బాండ్
3 రోజెస్
విశిష్టమైన నాణ్యత.
సరియైన వెలకి. చిక్కటి
మంచి డికాక్షన్
యిస్తుంది. మరియు
హెచ్చు కప్పుల టీ.
3 రోజెస్. యిదివరలో
మీరెప్పుడూ యిలాంటిది
రుచి చూసి ఉండరు.
Brooke Bond
3 ROSES
DUST TEA
Brooke Bond
3 ROSES
DUST TEA
SPECIAL QUALITY
నాణ్యతలో అగ్రత
సరియైన వెల

అన్యాయంగా ఎవర్నీ కొట్టలేదు. ఏం చేసినా - న్యాయంకోసమే చేశాను. అన్యాయం జరుగుతున్నా— నాకొడుకు పిరికిపందలా ఇట్లోనే వుండాలీ - అంటే, అలాగే వుంటాను. చెప్పమ్మా చెప్పు. ఇప్పటికే వాడు సర్వనాశనం చేస్తుంటాడు. వాడు సర్వనాశనం చేసిన తర్వాత వెళ్ళమని చెప్పినా



'చెయ్యెత్తి జై కొట్టు'లో కృష్ణంరాజు, గీత


ప్రయోజనంలేదు... చెప్పు -- వెళ్ళమంటావా, లేదా ?'' అన్నాడు రాజా.

''నిజంగా నువ్వు చేసేది మంచి పనే అయితే, ఆపే హక్కు నాకు లేదు. వెళ్ళు!'' అంది జానకి.

జి. వి. జి. పేజీ

బాలచందర్ ఏకాగ్రత

రషెస్ చూసేటప్పుడు డైరెక్టర్ కె. బాలచందర్ తన ఇరువైపులా వున్న సీట్‌లు ఖాళీగా వుండాలని కోరుకుంటారు. అప్పుడే ఏకాగ్రతతో పరిశీలించడానికి వీలవుతుందంటా రాయన. ఇంకో విషయం కూడా వుంది. ప్రేక్షకులలో పొగ తాగే అలవాటున్నవారు, ఎప్పుడెప్పుడు బయటికెళ్ళి సిగరెట్ కాల్చుకుందామా అని ఎదురు చూస్తుంటారు. తెర మీద పాట చిత్రీకరణ కనిపిస్తే చాలు -- వాళ్ళకు పోయిన ప్రాణం లేచి వచ్చినట్లుంటుంది. సీటులోంచి చివాలున లేచి వెళ్ళిపోతారు. కాని, బాలచందర్ చిత్రాల విషయంలో అలా జరగదు. ఎంచేతంటే— కొన్ని ముఖ్యమైన విషయాలను, ఒక్కోసారి ఒకటి రెండు సన్నివేశాలను కూడా ఆయన పాటల ద్వారా చెప్పిస్తారు. అంచేత, ఆ పాటలప్పుడు థియేటర్‌లో వుండకపోతే మధ్యలో కథ అర్థం కాదు. అందుకే బాలచందర్ చిత్రాల్లో పాటలు కథలో ఒక భాగమై, కథనంలో లీనమై, పాత్రపోషణలో ఒక అంశమై, చిత్రగమనానికి వేగం కల్పిస్తాయి.



నరుడా ఏమి నీ కోరికలో
హనుమంతు కోరికలు

హనుమంతు గదిలో చాపమీద పడుకొని విసుగ్గా అటూ ఇటూ దొర్లుతూన్నవాడల్లా చివాలున లేచి, కూజా దగ్గరికి వెళ్లి చూసి వచ్చి, మళ్ళీ చాపమీద చతికిలబడి, ''చివరికి కూజా కూడా ఖాళీ,'' అని నిట్టూర్చాడు. ఇంతలో ఒక ముష్టివాడు ''బాబూ, మాదాకవళం. పట్టెడన్నం వుంటే పెట్టండి, బాబూ!'' అన్నాడు. విసుగ్గా ''మరీ అంత గట్టిగా అరవకు. నీరసం వస్తోంది. గుప్పెడు మెతుకులు ఎక్కువ దొరికితే నాకు తెచ్చిపడేయ్!'' అన్న హనుమంతు ముందు ఆవిర్లు కక్కుతూన్న భోజనం వెలిసింది. ఆత్రంగా ''గుత్తొంకాయకూర ... పెరుగు'' అని లొట్టలేస్తూ అమాంతంగా స్వాహాచేశాక ''అవునూ ... ఇంత మంచి ప్లేట్లో ఇంత మంచి భోజనం ఎలా వచ్చింది చెప్మా? ఆఁ ... ఇందాక వచ్చిన భిక్షగాడు దేవుడై వుంటాడు. ఏమైనా దేవుడు మంచివాడు. చిరంజీవిగా వర్ధిల్లు!'' అంటూ దేవుణ్ణి దీవించాక ''ఇంతటి హెవీ భోజనం తర్వాత కిళ్ళీ ఇవ్వకుండా పోయాడేమిటి?'' అన్నాడో లేదో ఒక కిళ్ళీ అతని ఒళ్ళో పడింది. తీసుకొని నములుతూ, చాపమీద నడుం వాల్చాడు. ''చక్కటి స్ప్రింగ్‌కాట్, డన్‌లప్ బెడ్ వుంటే ఎంత బాగుండేది?'' అంతే. చాపతో సహా హనుమంతు పైకి వెళ్లిపోయాడు. దభాలున స్ప్రింగ్ మంచంమీద పడ్డాడు. ఊగుతూ, ''నీ లీలలు గ్రహించటం కష్టమయ్యా...బొత్తిగా గాలిలేదు,'' అన్నాడు చొక్కా బొత్తములు విప్పుతూ. పైన పంకా గిర్రున తిరగసాగింది. ''ఇన్ని సదుపాయాలు వున్న గదిలో ఈ చింపిరిగుడ్డ లేమిటి?'' అంటూండగానే గదిలో హేంగర్ పాంట్లు, షర్ట్లు వేలాడసాగాయి. హనుమంతు ఒంటిమీద సిల్కు లుంగీ, గ్లాస్కో లాల్చీ వచ్చాయి. అవి చూసుకొని మురిసిపోతూ, ''అబ్బ! సెంటు కూడానూ. పాన్పు, ఫాను, బట్టలు ... ఈరోజు మన అదృష్టం అదిరిపోతోంది. ఇన్ని సుఖాలున్న గదిలో అసలైన సుఖం లేకుండా ఒంటరిగా వుంటే ఏం బాగుంటుంది? రంభలాంటి ఒక అందమైన అమ్మాయి ఫక్కన వుంటే...'' అన్నాడో లేదో టప్పున నెత్తిమీద మొట్టికాయ పడింది. ఉలిక్కిపడి, ''అయ్యబాబోయ్! ఇదేంటిది?'' అని కళ్ళు నులుముకొని చూసేసరికి ఎదురుగా నిలుచొనున్న చిరంజీవి ''ఎవరను కుంటున్నావ్? నీకు తిండి పెట్టి బట్టలిచ్చిన దేవతరా!'' అన్నాడు మందహాసంతో. హనుమంతు అవాక్కయిపోయాడు.

ఎ. ఎన్. ఆర్ (చిరంజీవి), సారథి (హనుమంతు) నటించిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ ''నరుడా ఏమి నీ కోరిక?'' చిత్రంలో జయలలిత నాయిక. పల్లవి, రావుగోపాలరావు, పి. ఎల్. నారాయణ, దాశరథి ఇతర పాత్రధారులు. సి. ఎస్. రావ్ రచయిత. తాతినేని చలపతిరావు సంగీత దర్శకుడు. సెల్వరాజ్ ఛాయాగ్రాహకుడు. ప్రత్యగాత్మ దర్శకుడు. అనుమోలు వెంకటసుబ్బారావు నిర్మాత.



'రంగూన్ రౌడి'లో రావుగోపాలరావు, రావి కొండలరావు



డాక్టర్ సలహాలు

వి. ఎస్. ఎమ్. అనపర్తి

'ఎంపయూమా' అంటే ఏమిటి ? 8 నెలల మా పాప ఈ వ్యాధితో మరణించింది ఈ వ్యాధికి కారణమేమిటి ?

★ 'ఎంపయూమా' అంటే ఊపిరితిత్తుల పైన కప్పబడివున్న పొరల మధ్యలో చీము చేరటం.

ఈ చీము చేరటానికి వూపిరితిత్తులకు చీము పట్టటమే ముఖ్య కారణం. వూపిరితిత్తులకు చీము పట్టటానికి కారణాలు చాలా వున్నాయి. చిన్నపిల్లలలో 'స్టెఫలోకాక్కల్ న్యుమోనియా' ముఖ్య కారణం. ఇది కాకుండా టి. బి. న్యూమోకాక్కస్ మొదలగు సూక్ష్మక్రిములవల్ల వూపిరితిత్తులలో చీము చేరుతుంది.

చీము రావటానికి ముందుగా 'న్యుమోనియా' వస్తుంది. అప్పుడు సరియైన వైద్యం చేయించక పోతే చీము పడుతుంది. ఈ చీము వూపిరితిత్తుల ఉపరి భాగంలోనే వున్నప్పుడు పైన పొరలోకి జారి 'ఎంపయూమా' అవుతుంది.

కె. జె. ఆర్. — కొండాపురం

మా అబ్బాయి వయస్సు 15 సం॥లు. రెండు సంవత్సరముల నుండి వానికి చెవిలో చీము కారుతున్నది. ఎన్నో మందులు వాడాను ప్రయోజనం కన్పించలేదు.

★ చాలా రోజులుగా చెవిలో చీము కారటాన్ని 'క్రానిక్ సప్పురేటివ్ అటైటిస్ మీడియా' అంటారు.

ఇలా రావటానికి చెవులలో సూక్ష్మక్రిములు చేరటం ముఖ్యం. ఈ క్రిములు చెవుల వెనుక భాగంలో ఉన్న ఎముకకు ప్రాకి, నిరంతరం చీము రావచ్చును.

ఈ క్రిములు రావటానికి మన పాత పద్ధతులే దోహదం చేస్తాయి. చెవులు, ఏదో మిషన్ అయినట్లు నూనె వెయ్యటం, చెవి నొప్పి వచ్చినపుడు లేక అలవాటుగా పుల్లతో చెవి కెలకటం ఈ క్రిములను చెవులలోకి చేరవేస్తాయి.

ఇలా వున్నవారికి చెవులలోని చీము పరీక్ష చేయించి, క్రిములను కనుగొని వాటికి తగిన 'యాంటి బయాటిక్'లను చెవుల్లోను, నోటిగుండా వాడాలి.

ఐ. ఎల్. బి. — బొంబాయి

నాకు 22 సం.లు. ఒక సం. క్రితం నాకు మెడకు రెండు ప్రక్కలా వుండలుమాదిరిగా వచ్చినవి. ఒంట్లో చాలా నీరసముగా వుండేది. డాక్టరుకి చూపిస్తే కొన్నాళ్ళు ఇంజక్షన్‌లు చేయిస్తే కరుగుతాయని ఇంజక్షన్‌లు చేసినారు. వుండలు కరిగి నీరసము తగ్గినది. కాని ఆ ఉండలు తిరిగి వచ్చినవి. నొక్కితే నెప్పి వుంటుంది. అవి తగ్గాలంటే ఏ మందులు వాడాలి ?

★ ఈ వుండలనేవి లింఫ్ గ్లాండ్స్ వాయటమే. టి. బి. మొదలయిన రోగాలు రావటంవల్ల, ఈ గ్రంధులు వాచి, ఒకదానికొకటి అతుక్కుపోవటం, ఒక్కోసారి చీముపట్టి బయటకి పగలటం జరుగుతుంది. 1 సం.పాటు ప్రతిదినం నాలుగు 'ఐసోనెక్స్' మాత్రలు (1=100 మి. గ్రా.) స్ట్రెప్టోమైసిన్ (1 గ్రా.) ఇంజక్షన్ మొదట ప్రతి నిత్యం ఒక నెల వరకూ, తర్వాత వారానికి రెండు ఇంజక్షన్‌లూ 1 సం. ముగిసే వరకూ క్రమం తప్పకుండా విధిగా వేయించుకోవలసి వుంటుంది. ఇలా చేయటంవల్ల తిరిగి ఈ వుండలు వచ్చే అవకాశం లేదు.

ఎస్. ఎస్. ఎల్. — మంటాడ

కొన్నినెలల క్రితం నాకు 'సైనోసైటిస్' వల్ల తలనొప్పి వచ్చినది. 'అట్రివిన్' డ్రాప్స్ ముక్కులో వేసుకుంటే తలనొప్పి తగ్గిందిగాని జలుబు చేసినది. విపరీతముగా తుమ్ములు, నీరు కారటము జరుగుతోంది. ముక్కు దురదగా వుంటోంది. ఇక్కడి హాస్పిటల్‌లో కొన్ని మందులు వ్రాసిచ్చినారు అయినా పూర్తిగా తగ్గలేదు. 'ఎలక్ట్రిక్ కాటరైజేషన్' ఇస్తామన్నారు. అంటే ఏమిటి ? దీనివల్ల భయమేమీలేదుకదా ?

★ ఎలక్ట్రిక్ కాటరైజేషన్ అంటే విద్యుచ్ఛక్తిని తగిన మోతాదులో ముక్కులోని లోపలి మ్యూకస్ పొరకు క్రమంగా అంటించటం వల్ల అక్కడ వున్న కఫం మొదలైనవాటిని ఉత్పత్తిచేసే గ్రంధులను మాడ్చివేసి పని చేయకుండా చేయటమే ముఖ్య సూత్రం.

దీనివల్ల మనిషికి ఏ హాని జరుగదని హామీ ఇవ్వవచ్చును.

వి. ఆర్. — పాలమూరు

నా వయస్సు 25 సం.లు. నా కుడి చెయ్యి ఎముక భుజం వద్ద రెండుసార్లు 'తప్పి'పోయి కొన్ని క్షణాల తర్వాత దానంతట అదే సర్దుకున్నది.

ప్రస్తుతం చేయి పైకెత్తినా దేనినైనా విసిరినా భుజం జారటం జరుగుతున్నది.

★ దీనిని ఆంగ్లంలో డిస్‌లొకేషన్ ఆఫ్ షోల్డర్ అంటారు ప్రతివారికి భుజం వద్దనున్న కీళ్ళ క్రింది భాగం (అంటే చంకలలోని పై భాగం) కండరాలు మొదలయినవి ఎక్కువలేని కారణంవల్ల బలహీనంగా వుండటం సాధారణమైనదే. ఇలా బలహీనంగా వుండే కీళ్ళు పటిష్టతకు ఆధారాలయిన కండరాలు మరింత బలహీనంగా తయారయితే అడుగడుగునా, మీకు వున్నట్లే చెయ్యి పైకి ఎత్తినప్పుడల్లా కీలు జారటం జరిగే అవకాశం వున్నది. దాదాపు నెల కొకసారయినా యిలా జరుగుతూవుంటే, శస్త్రచికిత్స ద్వారా ఈ కీలుని పటిష్టం చేయవచ్చును.

—డా॥ కె. వెంకటేశ్వరరావు




జి. ఏ. జి. పేజీ

నవశక్తి పిక్చర్స్ టైగర్

ఎన్. టి. ఆర్., రాధా సలూజా, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, సుభాషిణి, రజనీకాంత్, గుమ్మడి, అంజలీదేవి, అల్లురామలింగయ్య, వంకాయల, సారథి, సాక్షిరంగారావు, కొత్తనటుడు నవకాంత్ ముఖ్య భూమికలు పోషించే "టైగర్" వర్ణ చిత్రాన్ని నందమూరి రమేష్ దర్శకత్వంలో పి. నారాయణరావు నిర్మిస్తున్నారు. మాటలు విద్వాన్ కణ్వశ్రీ, బి. యె., డి. ప్రభాకర్. గీతాలు : సి. నారాయణరెడ్డి. సంగీతం : సత్యం. కూర్పు : [illegible] నిర్వహణ : డి. కోటేశ్వరరావు, హరిప్రసాదరావు. సమర్పణ : [illegible] నాగేంద్రరావు. మూడవ షెడ్యూల్ మే 12 నుంచి జూన్ 1 వరకు జరుగుతుంది.

'ఇదో చరిత్ర'లో సరిత, రజనీకాంత్

"ఈగిల్ గార్డ్సాం గురించి నేరే చెప్పాలా?"




"ఇది అన్ని వేళల్లోనూ మీ సేవకు సిద్ధం..."

(పొద్దున్న, మధ్యాహ్నం, రాత్రిం



"ఇది సదుపాయమైనది..."

దుమ్మును ఏమాత్రం లోనికి పోనివ్వదు 24 గంటలకుపైగా వేడిని ఏమాత్రం బయటికి రానివ్వదు.



"మరేమిటనుకున్నారు, ఇది ఈగిల్ వాక్యూమ్ ఫ్లాస్క్."

EAGLE
MADE IN INDIA

ఈగిల్ శ్రేణిలో 123 వేర్వేరు నమూనాలు.

నా జీవితమే ఒక కథ

(18 వ పేజీ తరువాయి)

రామ్మూర్తి తన్నెందుకు గోతిలోకి తోయాలి. అక్క యింటికి వెళ్ళి నిలబెట్టి అడగాలి. అక్క ఎదురుగుండా అతన్ని కడిగేయాలి. సుందరం యింటి తలుపు తట్టకుండానే వెనుదిరిగి అక్కగారి వూరికి బయల్దేరింది కవిత.

"మొదట్నించీ నా మొగుడ్నెందుకు కంటావ్, నీ రాత అలాగవుంది. నీ బుద్ధి తిన్నగావుంటే సుందరం బాగానే చూసి వుండేవాడు. వెధవ పేరుతో వుద్యోగం పోగొట్టుకున్నావ్." అని రామ్మూర్తిని 'యిలాగ ఎందుకు చేశావ్' అని అడుగుతుంటే కవిత అక్క లక్ష్మీకాంతం ఎదురు తిరిగి తననే అంటుంటే కవిత నివ్వెర పోయింది. యింక అక్కడ ఒక్క క్షణం కూడా వుండలేక వెనక్కి తిరిగింది. స్వంత అక్క కూడా యిలాగ మాట్లాడింది! తను వచ్చేస్తుంటే కనీసం వుండమని కూడా అనలేదే. ఏం చేయాలి ఎక్కడికి వెళ్ళాలి. రైలు స్టేషనులో కూర్చున్నదన్న మాటే కాని కవితకు ఏం చేయాలో పాలు పోవటం లేదు.

"మీ అక్క తిట్టినంత మాత్రాన యిలాగ చేస్తావా?" రామ్మూర్తి గొంతు వినిపించటంతో తల పైకెత్తింది.

"నావల్ల నీ జీవితం పాడయినందుకు నాకు బాధగానే వుంది. తిరిగి నేనే నీ జీవితం బాగుచేస్తాను. నీకు ఆధారం కల్పిస్తాను" రామ్మూర్తి అన్నాడు.

"మామయ్యా" అతని ఆ మాటలతో దుఃఖమో తెలియదు ఆనందమో తెలియదు కాని కవిత కళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

"అవును కవితా. ఆ వెధవ సుందరంగాడి దగ్గర ఏముంది నేను నీకు అన్ని సౌకర్యాలతో యిల్లు వాకిలి ఏర్పాటు చేస్తాను. మీ అక్కతో నాకు సుఖం లేదు ఆమె యిక్కడ వుంటుంది. ప్రక్కవూళ్ళో నువ్వు వుందువుగాని. నేనే నీ భర్త ననుకో. సుఖంగా వుండు."

రామ్మూర్తి చివరి వాక్యాలు వినటంతోనే చివ్వున తలెత్తింది కవిత.

"ఛీ నీ మొహం మండా. ఫో అవతలికి" అది రైలుస్టేషను అన్న సంగతి కూడా మరిచి అరిచింది గట్టిగా. అంతవరకూ చెప్పి శ్రద్ధగా వింటున్న భర్త ముఖంలోకి చూసింది జ్యోతి.

"అబ్బ నిజంగా కథలాగే వుందే జ్యోతీ. ఏంటయినా రచయిత్రివి కదా" కుమార్ జ్యోతి ముంగురులు సరిచేస్తూ అన్నాడు.

"తర్వాత చెప్పనీయండి." జ్యోతి కుమార్ కళ్ళల్లోకి చూస్తూ అంది.

"తర్వాత కథ కేముంది. నేను చెప్పగలను. యింత దాకా ఆ కథ చీకటిలోనిది ఆ తర్వాత అంతా వెలుతురే కదా. ఆ తర్వాత కవిత అనబడే యీ జ్యోతి హైదరాబాద్ రావటం, అక్కడ యీ కుమార్ కారుక్రింద పడబోయి రక్షింపబడటం, కుమార్ మనస్సు దోచుకోవటం, అక్కడ నుండి సుఖాంతమైన ప్రేమకథ అవటం జరిగింది. అవునా, జ్యోతినిదగ్గరగా తీసుకుంటూ అన్నాడు కుమార్.

"అవునండి మీతో పెళ్ళయ్యేవరకూ యీ మగాళ్ళంతా మోసగాళ్ళు అనుకునేదాన్ని — లేకపోతే నా నేను చెప్పాను చూడండి ఆ మొగాళ్ళంతా కూడా నన్ను కబళిద్దామనే అనుకున్నారు కదా నిజంగా మీరు నన్ను రక్షించారు." ఆరాధనగా కుమార్ కళ్ళల్లోనికి చూసింది జ్యోతి.


"పిచ్చిపిల్లా. ఆ మొగాళ్ళు నిన్ను కబళిద్దామని అనుకున్నారే అనుకో, సరి శిరేఖ. పార్వతి మీ అక్కాలాంటి వాళ్ళు రక్షించ ప్రయత్నించవచ్చును కదా. వాళ్ళు కూడా నిన్ను కబళించటానికి ప్రయత్నించారు కదా. అందరిలో మంచీ, చెడు అంధ దరిలో మా వుంటాయి. యింతకీ రామ్మూర్తి నీ కలాగ ఎందుకు చేశాడంటే అతను నిన్ను పొందుదామని. కాని తానొకటి తలిస్తే, అన్నట్లు నువ్వు ఒక పెద్ద బిజినెస్ మేన్, అందగాడు యువకుడు అయిన యీ కుమార్‌కు భార్యవయి, ముద్దులయిన ముగ్గురు పిల్లలతో సుఖంగా వున్నావు" భార్య ఒడిలో తల పెట్టుకు పడుకుంటూ అన్నాడు కుమార్.

"వాళ్ళెండిబాబూ యీ కబుర్లు. నేను అర్థంలేకుండా ఒక కథ వ్రాయాలి లేవండి." జ్యోతి అతని తలను తీయబోయింది.

"యింకా వేరే కథెందుకోయ్—యిప్పుడు చెప్పిన్ కథాదు. ఆ నీ జీవితమే ఒక కథగా వ్రాసెయ్" కుమార్ హాస్యంగా అన్నాడు.

"అవునండోయ్, నా జీవితమే ఒక కథగా వ్రాస్తాను" హుషారుగా లేచింది జ్యోతి.

స్టేషన్ చిన్నబోయింది



ఉదయం ఏడు గంటలు.

రైలు రాకను సూచిస్తూ, మొదటిగంట మ్రోగింది.

రైలు రాకకోసం ఎదురుచూస్తున్న ప్రయాణీకులందరూ తమతమ సామాన్లు మరో మారు సర్దుకున్నారు.

గుంతకల్ గుంటూరు రైల్వే లైను మీద వున్న ఆ స్టేషను మరీ అంత చిన్నది - ఏమంత పెద్దది కూడా కాదు. నల్లని మైళ్ళుగా వ్యాపించిన నల్లమల కొండలు ఆ స్టేషన్‌తో ఆఖరవుతాయి. ఆ స్టేషన్‌లో రైలు ఎక్కే ప్రయాణీకులలో, బ్రతుకు తెరువు కోసం అక్కడికి పదిహేను మైళ్ళ దూరంలో వున్న పట్నానికి నిత్యం పోయి వచ్చేవారే ఎక్కువ. కొండలోని వంటచెరకు, వచ్చిగడ్డి సేకరించి మోపులుగా కట్టి రైలెక్కి పట్నంపోయి అమ్ముకునేవారు, పాలు పెరుగు తీసుకపోయి అమ్ముకునేవారు, సీజన్ టిక్కట్లు కొని పట్నంలోని కాలేజీకి పోయే విద్యార్థులు— యిలా నిత్య ప్రయాణీకులే ఎక్కువ. ఎందరికో టిక్కెట్లు వున్నా, ఏ టిక్కెట్లు లేనివారు సహితం వుండక పోరు.

రెండో గంట మ్రోగింది.

సిగ్నల్ రెక్క వాలింది.

కొన్ని క్షణాల తర్వాత రైలు భారంగా బరువుగా వచ్చి ప్లాట్‌ఫారం మీద ఆగింది. ఇంతదాక నిశ్శబ్దంగా - నిర్జనంగా వున్న స్టేషన్ నిండా కావలసినంత సంరంభం.

ప్రయాణీకులు ఆతురతతో నాయర్ క్యాంటీన్ వైపు నడక సాగిస్తున్నారు అప్పటికే రిఫ్రెష్‌మెంట్స్ స్టాలువద్ద జనం నిండిపోయ్యారు. ఒకరి వెనుకగా ఒకరు — కాళ్ళు తొక్కుతూ జనం త్రొక్కిసలాట రైలు యింకా చాలసేపు ఆపే ఏర్పాటున్నప్పటికీ, కొందరు ఆదుర్దాగా వెళ్ళిపోతుం దేమోనన్న అనుమానంతో రైలు వైపే ఒక కన్నేసి వుంచారు.

నాయర్ చేతులు రైలు చక్రాల్లా చక చక కదులుతున్నాయి. చెవులు ప్యాసింజర్ల ఆర్డర్లు వింటున్నాయి. చేతులు ఇడ్లీ, వడ, ఉప్మా, పూరీలు అందిస్తున్నాయి. మెదడు చిల్లర డబ్బులు లెక్క పెట్టి యిస్తోంది. యంత్రంలాగ పని చేస్తున్నాడు. మరో ప్రక్కన నాయర్ దగ్గర పని చేసే రామేశం కాఫీలు యిస్తున్నాడు. టిఫిన్ ...తో సర్దుకొని బాల్సు తెరిచే ...

[illegible] వెనక్కుని కున్నవారు కొందరు— ఆ ఖాళీని వెంటనే బర్తీ చేస్తున్నవారు మరి కొందరు. నాయర్, రామేశం ఎంత స్పీడుగా అందిస్తున్నారు.

గంట గణ గణ మ్రోగింది.

ఇంతవరకు అక్కడున్న కట్టెలమోపులు, గడ్డిమోపులు రైల్లోకి సర్దుకున్నాయి అనధికారికంగా, పాలు — పెరుగు గంపలు కూడా.

గార్డు విజిలు వేశాడు. రైలు భారంగా బరువుగా బయలు దేరింది. స్టేషన్‌లో క్రమంగా నిశ్శబ్దం ఆవరించింది.

నాయర్ డబ్బులు లెక్క పెట్టుకుంటు న్నాడు. రామేశం కాఫీ కప్పుల్ని సర్దుకుంటు ...వాగు మాట [illegible] నాయర్ కళ్ళు ఒక్క క్షణకాలం [illegible] వచ్చి నిరాశ ఆవరించింది [illegible] వేసుకున్నాడు. "రామేశం! నంద్యాల పాసం జర్ వచ్చే వేళకు వస్తాను. అందాక బేరాలు చూసుకుంటూ వుండు." తల వంచుకుని మెల్లిగా పోతూవున్న నాయర్ని గేటు దాటే దాక చూసి తన పనిలో లీనమై పోయాడు రామేశం.

నాయర్ వుంటున్న యిల్లు స్టేషన్‌కు చాల దగ్గరే. మొదట్లో— దాదాపు ఎనిమిదేళ్ళ క్రితం ఈ వూరు వచ్చినపుడు చిన్న పూరిపాకలో కాపురమున్నాడు. కాలం కలి సొచ్చి ఈ అద్దె యింట్లోకి మారాడు.

ఇల్లు ఏమంత కొత్తది కాకున్నా విశాలంగా వున్న పెంకుటిల్లు.

వసారాలో వున్న మంచం వాల్చుకొని అడ్డంగా పడుకున్నాడు మనసంతా చీదరగా చికాకుగా వుంది. నాయర్ కళ్ళు అనుకోకుండా గోడమీదవున్న క్యాలెండర్ మీద పడ్డాయి 26వ తేది "అంటే యింక నాలుగు రోజులే నన్నమాట" రాబోయే ఒకటవ తారీకును తలుచుకుంటేనే నాయర్ గుండెలు బలంగా కొట్టుకోవటం ప్రారంభించాయి. ఆ రోజు నుండి నాయర్ జీవితంలో చీకటి దశ మళ్ళీ ఆరంభం కాబోతోంది

రాబోయే ఒకటవ తారీఖునుండి, ఏడు గంటలకు ఈ వూరికి వచ్చే ప్యాసింజరు బండి ఎక్స్‌ప్రెస్ కాబోతుందన్న వార్త నెలరోజుల క్రితమే అధికారికంగా వెలువడింది అంటే ఆ రోజు నుండి ఆ బండి ఈ స్టేషన్‌లో ఆగదన్నమాట ఆ వార్త వెలువడినప్పుడు నుండి నాయర్ మనస్సు మనస్సులో లేదు నాయర్ స్టాలు ఆ బండి వేళలో తప్ప, మిగతా రోజంతా కలిసినా ఓ యిరవై రూపాయలకు మించి జరుగదు. "ఉదయం బండే ఆగకపోతే- పోతే..." నాయర్ అంతకు మించి ఆలోచించలేకపోతున్నాడు ఆ ఆలోచన అంటేనే గుండెల్లో భయం—

నాయర్ కళ్ళముందు గతం కదలాడిరది.

జీవితకాలంలో ఒక మనిషి ఎన్ని కష్టాలు పడడానికి ఆస్కారముందో నాయర్ అన్ని కష్టాలు పడ్డాడు. బ్రతుకు తెరువు కోసం ఎన్నెన్ని మార్గాలో త్రొక్కాడు ఏదీ వచ్చేడన్నం పెట్టలేదు. పాల్గు సంవత్సరాల నుండి ఈ స్టాలు పుణ్యమా అని కుటుంబానికి యింత గంజి పెట్టగలుగుతున్నాడు.

క్యాలెండర్ ప్రక్కనున్న ఫోటోకేసి తదేకంగా చూశాడు. అది యింట్లోంచి పారిపోయిన నాయర్ పన్నెండేళ్ళ కొడుకు ఫోటో. ఏడవతరగతిలో కొత్త పుస్తకాలు కొని యివ్వనందుకు యింట్లోంచి పారిపోయిన నాయర్ కొడుకు ఫోటో. ఆ రోజుల్లో కొడుకు చిన్నారి కోర్కె కూడ తీర్చే స్థితిలో లేడు నాయర్. వాడు కాక నాయర్‌కు యింకా యిద్దరు కొడుకులు, ముగ్గురు కూతుళ్ళు. పెండ్లి కెదిగిన పెద్ద కూతురు గుండెల మీద కుంపటిలా వుంది.

స్టేషన్ చిన్నబోయింది

"నాయర్ వున్నాడటమ్మా యింట్లో" అంటూ ప్రవేశించాడు రాజన్న లోపలికి. రాజన్న పిలుపుతో నాయర్ ఊహలు తెగిపోయి వాస్తవ లోకంలో పడ్డాడు

"రా రాజన్నా రా యిలా కూర్చో" — మంచంలో లేచి కూర్చుని సర్దుకుంటూ స్థలమిచ్చాడు

"ఏమిటి విశేషాలు" రాజన్న అడగబోయే విషయం నాయర్‌కు తెలిసినా మామూలుగా ప్రశ్నించాడు

"విశేషాలేమున్నాయి - రేపు అబ్బాయి చదువెలా అన్నదే నా బెంగ ఒకటో తారీఖు బండి సంగతి మళ్ళీ ఏమైనా తెలిసిందా - నీ మాట కాదనలేక వాడ్ని పట్నం కాలేజిలో చేరిస్తి -" రాజన్న ఆదుర్దాలో, ఆవేదనలో అర్థం లేకపోలేదు

ఒంటెద్దు బండిమీద బాడుగకు కట్టెలు తోలటం రాజన్న వృత్తి. కొడుకుని, ఎన్ని కష్టాలు పడ్డా సరే పది దాకా చదివించాడు రాజన్న వాడు పది పాసైన వెంటనే — రాజన్న వద్దంటున్నా వినక నాయర్ రాజన్న కొడుకును కాలేజిలో చేర్పించి, సీజను టిక్కెట్టు కూడా యిప్పించాడు. ఉదయం బండిలో అన్నం తీసుకొనిపోయి సాయంకాలం బండిలో తిరిగి వస్తాడు అక్కడే పట్నంలో వుండి పిల్లవాన్ని చదివించే స్తోమత లేదు రాజన్నకి. ఇప్పుడు ఆ పిల్లవాని చదువు సగంలో వుంది రేపు ఒకటి నుండి ఈ బండి ఆగకపోతే ఎలా ? ఎలా ? ?

"ఇంతవరకు యింక ఎలాటి సమాచారము రాలేదు రాజన్నా ఇవ్వాళో రేపో రావచ్చు -" నాయర్ బలహీనంగా జవాబిచ్చాడు నాయర్ రాజన్నల గొంతు విన్న సత్తెమ్మ నాయర్ యింట్లోకి వచ్చింది

"అయ్యో! రాజన్నన్నా నీ పరిస్థితి గీకలాగవుండే నా పరిస్థితి మరీ చావుగా వుంది రాబోయేది ఎండాకాలం కదా— పాలు పెరుగుకు పట్నంలో మాంచి గిరాకీవుంటుందని, ఆరు వందలు పోసి మొన్ననే ఓ పాడి పశువును కొన్నాను యిప్పుడు ఈ మదరాసు బండి ఆగకపోతే, నేనూ నా బర్రె ఆ బండి కిందపడి చావల్సిందే కదా రాజన్నన్నా-" సత్తెమ్మ తన బాధను వెళ్ళబోసుకుంది

ఆ మాట ఈ మాట మాట్లాడి రాజన్న సత్తెమ్మ వెళ్ళిపొయ్యారు. వంటింట్లో నుండి గిన్నెల చప్పుడు వినవస్తోంది నాయర్ మళ్ళీ ఆలోచనల్లో పడిపొయ్యాడు "వ్యాపారం పడిపోతే ఈ వూళ్ళో బ్రతకటం కష్టం. మరైతే ఏ వూరు వెళ్ళాలి- ఏం చెయ్యాలి- యింత మందిమి ఎలా బ్రతకాలి."

"నాన్నా! అమ్మ రమ్మంటోంది"— చిన్నామ్మాయి పిలుపు. నాయర్ అకారణంగా ఆ పిల్లను కోప్పడ్డాడు. ఆ పాప ఏడుస్తూ లోపలకు పోయింది తన చేతకాని తనానికి తనకే కోపమొచ్చింది అసహ్యమేసింది.

నాయర్ స్టేషన్ వైపు బయలుదేరాడు.

దారిలో కట్టెలు మోపే.సింహాద్రి ఎదురయ్యాడు

ఒకటో తారీఖునాటి బండి సంగతే అడిగాడు. తన గోడవంతా చెప్పుకున్నాడు.

ఎండతో ఇటుకలు

ఆఫ్రికా, ఆసియా లాటిన్ అమెరికాలలోని చాలా దేశములలో నిర్మాణసామాగ్రి చాలా ఖరీదైనది ఇటుకల తయారీకోసం కావలసినంత బంకమన్ను లభిస్తుంది. కానీ ఇటుకలు తయారుచేయడమే కష్టం. అందువలన పశ్చిమ జర్మనీలోని డార్ట్‌మండ్ విశ్వవిద్యాలయము నందలి శాస్త్రజ్ఞులు ఇటుకలను చౌకగా నిర్మించడానికి ప్రత్యేక కొలిమి తయారు చేస్తున్నారు ఇందులో ఇటుకలను కాల్చడానికి సౌరశక్తిని ఉపయోగిస్తున్నారు ఇందులో మూడు మీటర్ల వ్యాసము కలిగిన పుటాకార దర్పణముల పై పరావర్తనం చెందేవిధంగా అమరుస్తారు. రెండవ రకం దర్పణములనుండి ఈ సూర్య కిరణములు మరల పరావర్తనం చెంది కొలిమిలో కేంద్రీకరింపబడతాయి. అందువలన కొలిమిలో సుమారు ఏడు వందల డిగ్రీలు సెల్సియస్ వుష్ణోగ్రత లభిస్తుంది ఈ ఉష్ణోగ్రత వద్ద తయారయే ఇటుకలు ఎక్కువ నాణ్యతను కలిగి ఉంటాయి. ఈ విధానాన్ని యీ సంవత్సరం స్పెయిన్‌లోనూ తరువాత మిగిలిన దేశములలోను పరిశీలిస్తారు.

స్టేషన్ చిన్నబోయింది

నాయర్ ఏదో ఉపాయం చెప్పి పంపేవాడు. నాయర్ ఎప్పుడూ స్టేషన్‌లో వుండేవాడు కాబట్టి అందరూ అతన్నే అడుగుతారు.

ఈ ఎక్స్‌ప్రెస్ వార్త వెలువడిన తర్వాత ఆ వూళ్ళో చాలా సంచలనం కలిగింది. ఆ స్టేషన్‌లో బండి ఆగకపోతే ఆవూరి ప్రజలు ఎన్ని యిబ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందో అవన్నీ వివరించి, గ్రామస్థుల సంతకాలు సేకరించిన మహజరు, అటు రైల్వే అధికారులకు, ఇటు ప్రభుత్వ నాయకులకు వెళ్ళాయి. స్థానిక నాయకులు ప్రజాఖర్చుల మీద రాజధానిదాకా కూడ వెళ్ళివచ్చారు. ఇంత జరిగినా ఏది నిశ్చితమైన అభయ హస్తాన్ని అందించలేదు పైవాళ్ళు "చూద్దాం-పరిశీలిద్దాం-" లాంటిమాటలు తప్ప.

నాయర్ స్టేషన్ చేరిన కాస్సేపటికి నంద్యాల ప్యాసింజరు ఆగింది. పదహేను రూపాయల అమ్మకాలు జరిగాయి. రామేశంతో మాట్లాడదామనుకున్న మాటలు విరమించి, నాల్గు మెతుకులు కొరికి మళ్ళీ వసారా మంచంలో అడ్డంగా పడుకున్నాడు నాయర్.

ఊరివాళ్ళందరి సమస్యకు నాయర్ సమస్యకు చాలా పోలికలున్నా ఒక ప్రధాన భేదముంది. ఊరివాళ్ళకు ఉదయం బండి ఎక్స్‌ప్రెస్‌గా మారినా స్టేషన్‌లో ఒక్క క్షణమాగితే చాలు. కాని నాయర్ వ్యాపారానికి ఆ బండీ ఆ ఒక్కక్షణం ఆగినా ఆగకున్నా వృధాయే.

బండిలో కూర్చున్న ప్రయాణీకులు బండి ప్రతి స్టేషనులో ఆగితే విసుక్కుంటారు.



మానవజన్మ ఎత్తినవారిలో మంచి గుణాలతోపాటు చెడ్డ గుణాలుకూడా ఉంటాయి. మంచిగుణాలు ఎక్కువగా ఉన్నవారు ఉత్తములనీ, చెడు గుణాలు అధికంగా ఉన్నవారు అధములనీ పేరు పొందుతారు. కొందరికి తమలో ఉన్న చెడ్డగుణాలు కనిపించవు. ఇతరులలో మంచి గుణాలున్నా అవి దృగ్గోచరములుకాక నలుసంత చెడ్డగుణం ఉన్నా, అది ఎంతో పెద్దదిగనే కానవస్తుంది.

తనలో ఉన్న చెడ్డగుణాలేవో గ్రహించి, వాటిని పోగొట్టుకొనుటకు ప్రయత్నం చేసేవారు చాలా అరుదుగా ఉంటారు. కాని యితరులలో ఉన్న తప్పులను ఎంచడానికి మాత్రం వెనుతీయరు. ఇతరుల తప్పులను ఎంచడానికిముందు తన్ను తాను పరీక్షించుకోవాలి. "మనంఏమీతప్పుచేయలేదా? మనలో ఏవీ లోపాలు లేవా?" అని. అలా ఆత్మను పరిశీలించుకుంటే తనకే తన యథార్థస్థితి తెలుస్తుంది. అలా తెలుసుకున్న పిమ్మట ఇతరుల తప్పులను ఎంచడానికి బుద్ధి పుట్టనే పుట్టదు.

ఇలా అందరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలనే భగవంతుని ఆదేశం. మానవుల చేష్టల మూలంగానే ఆయన ఈ విషయాన్ని అందరికీ బోధ చేస్తున్నాడు.

ఆత్మపరిశీలన

మనం యితరుల తప్పులను చూపేటప్పుడు ఆ వ్యక్తిని చూపుడు వేలితో చూపడం సహజం. మన ప్రయత్నం అక్కరలేకుండానే ఆ వ్రేలు అతన్ని చూపుతుంది. ఆ చూపుడు వ్రేలు ముందుకు నిటారుగా సాగినప్పుడు దానిని తర్వాత ఉన్న మూడు వ్రేళ్ళూ– అంటే మధ్య వ్రేలూ, ఉంగరపు వేలూ, చిటికెన వ్రేలున్నూ వెనక్కు ముడుచుకుంటాయి. అవి తననే చూపిస్తూ ఉంటాయన్న మాట! దీని అభిప్రాయం ఏమిటంటే –

"నీవు ఒక్కసారి యితరుల తప్పులను ఎంచినావంటే - అలా ఎంచే ముందు మూడుసార్లు ఆత్మ పరిశీలన చేసుకో" అని హెచ్చరించడమే ఆ ముడిచిన మూడు వ్రేళ్ళ అభిప్రాయమున్నూ

ఈ విధంగా తన్ను తాను పరిశీలించుకుంటే తన తప్పులు తనకు బాగా అర్థమయి, వాటిని సరి దిద్దుకోవడానికి ఎంతో అవకాశం ఉంటుంది. అప్పుడు యితరుల తప్పులను లెక్కించే ఆలోచన ఉండనే ఉండదు.

పూజ్యులు శ్రీ సత్య సాయిబాబా ఒకప్పుడు ఆత్మ పరిశీలన ప్రాముఖ్యాన్ని పయి ఉదాహరణతో చాలా చక్కగా వివరించారు.

ఏ సందర్భంలోనైనా సరే–తన్ను తాను పరిశీలించుకోవడం ఎంతో అవసరం!

కాని అదే బండి ఆగకుండా పయనిస్తే యిలా వుసూరుమనే ప్రాణాలు ఏన్నెన్నో వూరూర.

వీధిలో కలకలమయితే, ఆలోచనలతోనే కన్నుమూసిన నాయర్‌కు హఠాత్తుగా మెలుకువ వచ్చింది.

సాయంకాలం బండి దిగిన విద్యార్థులు– గోల గోలగా గట్టిగా మాట్లాడుకుంటున్నారు.

"ఒరే! మంచిగా మర్యాదగా చెపితే ఎవరు వినుకుంటార్రా ఈ రోజుల్లో. రేపు ఒకటిన ఎలా ఆపరో చూద్దాం. స్టూడెంట్స్ తడాఖా ఏమిటో చూపిద్దాం..." ఓవిద్యార్థి తీవ్రంగా మాట్లాడుతున్నాడు.

నాయర్ బయటకు తొంగి చూసి రాజన్న కొడుకును పిలిచాడు. "ఏంలేదు. ఇందాకా స్టేషన్ మాష్టరు చెప్పాడు– రేపు ఫస్టునుండి బండి ఆగదట. అధికారికంగా యిప్పుడే మెసేజి అందిందట–"

"అలాగా"– నాయర్ ముఖంలో కత్తివేటుకు నెత్తురుచుక్క లేదు. ఇన్నాళ్ళుగా మినుకు మినుకు మంటున్న ఆశాజ్యోతి పూర్తిగ ఆరిపోయింది. భవిష్యత్తు అంధకారంగా కనబడింది ఇంట్లోకి కూడాపోకుండా తిన్నగా కాళ్ళీడ్చుకుంటూ స్టేషన్‌కు పోయాడు. రామేశం స్టాల్లో ఓ మూల దిగులుగా కూర్చున్నాడు. రామేశానికీ ఎవరూ లేరు. ఏన్నో ఏళ్ళు నాయర్‌దగ్గరే పని చేస్తున్నాడు.

"రామేశం–" పిలుపు కొత్తగా వుంది.

"నీకీవిషయం–" నాయర్ అర్ధోక్తిగా ఆపాడు. "ఇప్పుడే తెలిసిందయ్యగారూ–"

"రామేశం! నిన్ను పొమ్మని చెప్పనికి నోరు రావటం లేదు. అయినా తప్పదు. నా భవిష్యత్తే నాకు స్పష్టంగా లేదు– ఏం చేద్దాం. అన్నీ ధైర్యంగా ఎదుర్కోవాలి. నీకు రావలసిన డబ్బులు తీసుకో–" ఈ మాటలంటున్నపుడు నాయర్ కళ్ళలో తిరిగిన కన్నీరు చూసి రామేశం తలవంచుకుని కన్నీళ్ళు తుడుచుకున్నాడు.

క్యాలండర్ కాగితం తిరిగింది.

ఉదయం ఏడు గంటలు.

ప్రయాణీకు లెవ్వరూ లేరు. కట్టెల మోపులులేవు. పాలు పెరుగు బుట్టలులేవు. విద్యార్థులు లేరు.

గేటు దగ్గర దిగులుగా నుంచున్న రాజన్న, సత్తెమ్మ, సింహాద్రి యింకా ఎందరో...

రైలు గర్వంగా వేగంగా వెళ్ళిపోయింది.

స్టాల్‌లో ఒంటరిగా నుంచున్న నాయర్ తన శూన్యపు దృక్కులతో స్టేషనంతా కలయ జూశాడు.

చిన్నబోయిన స్టేషను ఎంతో విర్జివంగా వుంది.

ధన దాహం !

అమృత్‌సర్‌కు చెందిన ఓమ్ ప్రకాష్ అనే యువకుడు పెళ్ళయిన రెండున్నర ఏళ్ళనుంచీ తన భార్య రీటాను ఆమె తండ్రివద్ద నుంచి డబ్బులు తీసుకురమ్మని వేధించేవాడట. రీటా గత రెండున్నర ఏళ్ళలో మొత్తం పద్దెనుగువేల రూపాయలు తెచ్చిందట తండ్రివద్ద నుంచి. ఇంకా ఇంకా తెమ్మంటే పాపం ఎవరు డబ్బు పంటపండిస్తున్నారా! వాళ్ళు గాదిందట. దాంతో ఆమె భర్తతోపాటు ఆయన తల్లి, ఇద్దరు చెల్లెళ్ళు కలిసి ఆమెకు చితక బాదారట. అయినా రీటా చెల్లించనందువల్ల ఓమ్‌ప్రకాష్ యిద్దరు చెల్లెళ్ళు కలిసి ఆమెని జుట్టు పుచ్చుకుని బరబరయీడ్చుకుంటూ పెరట్లోకి లాక్కుపోయారట. కిరసనాయిలు డబ్బాలో సిద్ధంగా వున్న ఆమె అత్తగారు డబ్బాడిబ్బున రీటామీద అభిషేకం చేసినట్లు పోసేసిందట. ఆమెబర్త ఓమ్ ప్రకాష్ మహదానందంతో అగ్గిపుల్ల గీసి, ఆమె మీద విసిరాడట. చీరకొంగు భగ్గున అంటుకోగానే, ఆమె ధైర్యంగా దానిని ఆర్పి వాళ్ళందర్నీ నెట్టుకుని తలుపులేసుకుని నేరుగా పోలీసుస్టేషనుకు పరుగున చేరి మొరపెట్టుకుందట— ఆయురస్తుం ప్రదుష్టతి అంటారందుకే!

విద్యావంతుని విలువ !

ఇండియాలో ఎం. బి. ఏ. పరీక్ష ప్యాసయిన ఓ బృహద్బుద్ధిమంతుడు ఓ సంవత్సరం పాటు ఒకచోట పనిచేస్తే, ఆనక తను నెలకు వెయ్యిన్నర సంపాదించగలుగుతాడట. అదే ఓ సామాన్యుడైన వనివాడు సౌదీఅరేబియాకు పోతే అన్ని ఖర్చులూ పోనూ నెలకు వెయ్యిన్నర మిగుల్చుకోగల్గుతాడట. ఏంచేస్తాం ప్రయోజనమేమి! మనం పనిచేసే కంపెనీ సొంతదారుకు మనం బిడ్డగా పుట్టి వుండుంటే బావుండేదిది కదా!

రోడ్డు రోమియోల బెడద !

ఆడవారిని ఏడిపించే రోడ్డురోమియోలను కఠినంగా శిక్షించడానికి ఢిల్లీ పోలీసు చాలా తీవ్రంగా పని చేస్తోందట. వియ్యంలో బెడ్డలా అలాంటి రోమియోలను ఏరి జైల్లో పారేస్తోందట. తమ కంపెనీలో పనిచేసే ఆడపిల్లలు యిళ్ళకు వెళ్ళేటప్పుడు రోమియోలు ముసిరి, ఫూపిరిసలపకుండా చేసేటయితే ఆత్మసంరక్షణార్థం చిన్నచిన్న బాష్పవాయుగుళ్ళ ఆ ఆడపిల్లల వ్యానిటీ బ్యాగుల్లో భద్రపరచుకోడానికి దానిని సప్లై చేయవచ్చునా అని అమెరికాకు చెందిన ఓ కంపెనీ ఆలోచిస్తున్నదట. భళి భళి!!

వైద్యసౌకర్యం !

ఇంత వైద్యసౌకర్యాలధికమయ్యాయని మనం సంతోషించాల్సి వున్న యీ రోజులలో కూడా మన దేశంలో వైద్యసౌకర్యాలు చాలకపోవడంవల్ల కొన్ని వూళ్ళలో రోగులు టపటపమని చనిపోతున్నారట. అమెరికాలో మందులు, వైద్య సౌకర్యాలూ అధికంగా వుండడం వల్ల రోగానికి కావలసినంత కన్నా ఎక్కువ వైద్యసౌకర్యం పొందడం వల్ల అక్కడ ఏటికి అయిదు లక్షలమంది చనిపోతున్నారట. తిండిలేకా కొంతమంది, తిండెక్కువయీ కొందరూ చస్తుంటారు కదా!

దేశంలో 6 కోట్ల పశువు !

ప్రపంచంలో వున్న 13 కోట్ల పశువులలో (పాలిచ్చునవి) మన దేశంలో 6 కోట్ల పశువులున్నాయట — నమ్మాలా!!



పెద్దబిల్లు ఓ ఐ బస్సులు అ

మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక జూనియర్ మంత్రి గారు గడచిన పదినెలలలో యాభై ఏడువేల ఏడు వందల డెబ్బయ్యెనిమిది రూపాయల టెలిఫోను బిల్లు చేసుకున్నారట. కొమ్ములు తిరిగిన పెద్ద మంత్రులు బిల్లులు కూడా ముప్పయివేలు దాటలేదాయెను. ఈ బిల్లును బట్టి యీ మహనీయుడు నిద్ర వేళల తప్ప తక్కిన వేళలలో ప్రతిరెండు నిముషాలకూ ఫోనుప్రయోగించి వుంటుండాలట! హాచినీ!

నర్సుల హాస్టల్లో అఘాయిత్యం !

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన బస్తి అనేవూరిలో ఓ పాత మేడలో ఇరవయ్యయిదు మంది నర్సులు నివాసముంటున్నారట. ఆ మేడ నర్సుల హాస్టలు అని వూరు వాళ్ళు అంటుంటారట. దానికి రామ్‌చందురి అనే చౌకీదారు కూడా వున్నాడట. ఆ నర్సులలో బీనారాజకుమారి అనే అమ్మాయి చాలా అందంగా, శిల్ప సుందరిలా వుంటుందట. ఆ పిల్లకు సంతోష్‌సింగ్ అనే ఒకతనితో ప్రేమాయణం సాగిలోందట. ఈ విషయం సంతోష్ సింగ్‌కు వ్యతిరేకపార్టీకి తెలిసి, ఆ గ్యాంగులీడరు కింకార్‌సింగ్ ఓ పథకం వేశాడట. ఆ పథకం ప్రకారం ఫిబ్రవరి 25వ తేదీ రాత్రి 10 గంటల పది నిముషాలకు అతడు తన అనుచరులతో ఆ భవనంలోకి ప్రవేశించాడట. చౌకీదారుకు కత్తులూ, పిస్తోళ్ళూ చూపి భయపెట్టి, క్రింద ఓ గది తలుపు తోసి, లోపలకు నెట్టి వేశాడట. ఆ గదిలో ఉదుగురు ఏంగ్లో క్రిస్టియన్ నర్సులు ఉన్నారట. ... నిద్రకు ఉపక్రమించబోతున్నారట. ముఖాలకు ముసుగులు వేసుకుని కత్తులు, పిస్తోళ్ళతో జొరబడ్డ ఆ ఆగంతకులను చూసి భయంతో కెవ్వుమని అరిచారట. ఆ ఏడుగురు ఆడపిల్లల్ని ... బయట ... లోగా ఓ ... దాక్కున్నారట. ... మిగిలిన ... రాక్షసులలా ప్రవర్తించి, ... పోయారట. భారతదేశంలో వ్యక్తి స్వాతంత్ర్యం మెండు కదా!

కత్తులు కటారతో కాలేజీకి !

చికాగోలో కాలేజీ స్టూడెంట్స్ కాలేజీకి వెళ్ళేటప్పుడు పిస్తోళ్ళు, కత్తులూ కూడా తీసుకు వెళ్తున్నారట. ... అంగా ... ! అనేందుకు!

రికార్డు డ్యాన్స్ !

సేలంకు చెందిన తిరుచెంగోడులో ఓ ఆడ పడుచు అందాల బొమ్మలు "సుడాంగన్నై" అనే రికార్డు పాటకు ఒళ్ళు మరచి, ... నృత్యం అనబడే డ్యాన్సు చేస్తుంటే పోలీసులు వారిని పట్టుకుపోయారట— పోలీస్టేషన్లో ఆడించుకోడానికా లేదు ! విచారించడానికి.

పెళ్ళి పిల్లని ఇష్టమనంటే మొహమాట పడిపోతాడు శేఖర్. ఏవూ మనఃవూ చెప్పలేక పోయాడు.

'మౌనం అర్ధాంగీకారం'' మధ్యవర్తి అనగానే చిరునవ్వు ఒకటి విసిరేశాడు. ''కానివ్వండి'' అన్నాడు మధ్యవర్తి తొందర పెట్టేస్తూ.

'ఈ ఆస్తంతా అతనిదే కదా. కాని ఇవ్వడం ఎందుకు బాగుండదు. అయినా అది ఇప్పుడు దొరకడంలేదు'' అన్నారు చలపతిగారు, అతనికి కాబోయే మావగారు.

''మావగారు హాస్యప్రియులే'' అన్నాడు శేఖర్ వెంటనే అందుకొని

వెంటనే సంబంధం కలిపేసిన అల్లుణ్ణి చూసి ఉక్కిరిబిక్కిరైపోయి ''అల్లుడూ'' అన్నారు చలపతిగారు.

కాదనలేక పోయాడు శేఖర్.


ఎలా అనగలడు?

ఆస్తీ పాస్తీ లేనివాడు. నెలకు అయిదు వందల జీతగాడు నా అన్న వాళ్ళు ఎవరూ లేనివాడు. ఆస్తీ అంతస్తూ వున్నవారు, పదిమంది వున్నవారు, ఒక్కగా నొక్క కూతుర్ని ధర్మంగా చేసుకుంటానంటే ఎలా అనగలడు. మీరు అనగలరా?

కులమూ వేరుకాదు. గోత్రమూ ఒకటి కాదు. మెజారిటీ వుంటే ఎన్ని చట్టాలు అయినా తేలిగ్గా చేసి పారేయవచ్చు అన్నట్టు, డబ్బున్నవాళ్ళు అనుకోవాలేగాని, పెళ్ళి కొడుకు రెడీగా వుంటే పెళ్ళి ఆగుతుందా! ఆగదు సరికదా, ఎమర్జెన్సీలో సైనిక పటాలం దిగినట్టు కొత్త కొత్త హంగులు ఆర్భాటాలు పుట్టించి, మతి మతిలో వుంచకుండా, ఏది ఎందుకు అనేది తెలియకుండా జరిగిపోయింది.

పెళ్ళి అయిన తరువాత, అల్లుడిని ముద్దుగా సోఫాలో కూర్చోబెట్టి, ''ఎక్కడో వుండడం ఎందుకు? ఇక్కడే మా ముందు వుండిపోతే ముద్దూ ముచ్చటగా వుంటుంది. ఉద్యోగం పురుష లక్షణం అన్నారు కాబట్టి చేసుకో. లేకపోతే ఈ ఆస్తిపై అజమాయిషీ చేసుకో. ఏమంటావు'' అన్నారు చలపతిగారు. తన మావ ఇల్లరికం వచ్చాడు. తానూ వచ్చాడు. అల్లుడు కూడా వస్తే బాగుండునని ఆయన ఉద్దేశ్యం.

''ఇల్లరికమా! ఛస్తే వుండను'' అనేశాడు శేఖర్.



''ఇల్లరికం ఏమిటి అల్లుడూ, భలే వాడివే'' పెద్ద పెట్టున నవ్వేశారు ''అయినా శుభమా అని పెళ్ళి జరిగితే చావు మాటెందుకు వచ్చింది'' బాధపడిపోతూ అన్నారు.

''సరే నీ ఇష్టం. పెద్దవాడివి కాబట్టి చెప్పాను.''

అల్లుడికీ, కూతురికీ ప్రత్యేకంగా భోజనం వడ్డిస్తూ, తలుపువారగా నిలబడి అత్తగారు అదే మాట అన్నారు. భార్య

శేఖర్ ముఖంలోకి చూసింది. సమాధానం రాలేదు.

ఆ రాత్రి విడిగా కూర్చొని, శేఖర్ కళ్ళలోకి చూస్తూ "చక్కగా ఇక్కడే

మంచి రోజు

వుండిపోదామండీ! వీళ్ళెవరూ లేకపోతే నా కోసం బెంగుండదు. మీరేమో పగలంతా



తీసుకు వెళ్ళిపోతారు" అంది గోముగా.

"ఇల్లరికమని ముందే చెప్పివుండాల్సింది. ఇష్టమైతే ఒప్పుకునే వాడిని. ఇప్పుడు ఇలా ముడులు వేస్తారని అనుకోలేదు" అన్నాడు సీరియస్‌గా.

"మీరు మరీనండీ. ఇందులో తప్పేం వుంది?"

"ఇందులో తప్పేం వుంది? నేను పెళ్ళి చేసుకునే వాడినే కాదు."

"పెళ్ళి మీరు చేసుకున్నారా? మావాళ్ళే చేశారు," నవ్వింది భార్యామణి.

"జోకులొద్దు."

"అబ్బ, అంత కోపం ఏమిటండీ" అంది అతని ముక్కు పట్టుకు లాగుతూ.

"ఇక్కడే వుండిపో మనవడా" అంది చలపతి అత్తగారు తెల్లారేక. ఇంటి ఆనవాయితీ ఎక్కడ పోతుందో అని ఆవిడ బాధ.

వీళ్ళందరికి సెలాకోలంగా వుందా? ఆ క్షణం నుంచి మావగారిల్లు భయంకరంగా కనిపించింది. పారిపోదామనుకున్నాడు. అలా చేస్తే పిరికివాడుగా జమ కడ్తారని భయపడ్డాడు. చెప్పి వెళ్ళటమే ధైర్యవంతుల లక్షణమనుకున్నాడు.

"మీ అమ్మాయిని ఎప్పుడు పంపుతారు?" అని, "నేను రేపు వెళ్ళిపోతున్నాను" అన్నాడు శేఖర్.

"ఒకసారి ఆలోచించుకో అల్లుడూ. ఒక అయ్యచేతిలో పెట్టాక మా అభ్యంతరం ఏముంటుంది? నువ్వు ఎప్పుడంటే అప్పుడే" అన్నారు చలపతిగారు ప్రయాణమయ్యే శేఖర్‌తో.

"సరే! మంచిరోజు నిర్ణయించండి."

ముందు బెట్టు చేసినా ఇల్లరికం రావడానికి ఒప్పుకున్నాడు. అల్లుడు అనిపించుకున్నాడు అనుకున్నారు చలపతిరావుగారు. ఒకసారి తనూ ఇలా అన్నవాడే.

అల్లుడంటే మజాకా అనుకున్నారా? ఇల్లరికం రావాలా? వీలా దిగివచ్చారో. ఎప్పుడంటే అప్పుడు పంపుతారట అనుకుంటూ కొత్త బట్టలు తీసుకుని శేఖర్ వెళ్ళాడు.

కేలండర్‌లో కాబోలు రెండు చిరిగాక "ఫలానా ఆదివారం మంచిది. అన్ని ఏర్పాట్లు చేశాం" అంటూ మావగారి నుంచి ఉత్తరం వచ్చింది. అవసరమైన ఏర్పాట్లు చేశాడు.

ఆదివారం వచ్చింది. వస్తారనుకున్న

వాళ్ళు రాలేదు. ఏ అవాంతరం వచ్చిందో— కంగారు పడ్డాడు శేఖర్.

ఏర్పాటు చేశామని వ్రాశాం. అల్లుడు రాలేదేమిటి? శెలవు దొరకలేదా? ఇంకా ఉద్యోగం ఎందుకు? వెధవ ఉద్యోగానికి రిజైన్ చేసి రాక— చలపతిగారి ఆలోచనలు సాగుతున్నాయి.

"ఎందుకు రాలేదో" అని శెలవు పెట్టి వెళ్ళాడు శేఖర్.

"అల్లుడెందుకు రాలేదు చెప్మా" అనుకుంటూ చలపతిగారు బయల్దేరారు.

మనకోసం మావగారు వెళ్ళారని తెలిసి వుండమని బతిమాలినా వినకుండా వెనక్కి మళ్ళాడు.

శేఖర్ బయల్దేరి వెళ్ళాడని విని చలపతిగారు తిరుగు ప్రయాణం కట్టారు.

ఒకరిని ఒకరు కలుసుకోలేదు.

మూఢం వచ్చేస్తుందికాబట్టి మంచి ముహూర్తాలు కుదరడంలేదని చలపతిరావుగారు వుత్తరం వ్రాశారు.

మూఢం వెళ్ళిపోయింది మెల్లిగా.

పండుగకి రమ్మని పిలుపు వచ్చింది.

కొత్త అల్లుడు వెళ్ళకపోతే మర్యాదగా వుండదని వెళ్ళాడు.

పత్తిడిచేస్తే మొదటికే మోసం వస్తుందని ఎవ్వరూ ఇల్లరికం ప్రసక్తి తీసుకురాలేదు. పండగ అయిపోయింది. ముహూర్తం పెట్టించమని చెప్పి వెళ్ళిపోయాడు శేఖర్.

మూడు నెలలయినా ముహూర్తంమాట రాయలేదు చలపతిగారు.

తిక్కరేగి పురోహితుడితో సంప్రదించి మావగారింటికి వెళ్ళి, "శ్రీమతి లేదు తీసుకుపోవాలి" అని తొందర చేశాడు.

ఇంట్లో అందర్నూ ముక్కుమీన వేలేసుకున్నారు.

అందరికన్నా ముందు తేరుకున్న చలపతి "అదేంటి అల్లుడూ ప్లేటు ఫిరాయించేవు. ఇంత కోపం రావడానికి మేము ఏం తప్పు చేశాం" అన్నారు.

"ప్లేటేమిటి? ఫిరాయించడం ఏమిటి??" అని చుట్టు పక్కల చూశాడు. ఏ ప్లేటూ కనిపించలేదు.

చలపతిగారు వివరించేరు.

"నేనిలా అనుకొని అలా చెప్పాను. మీరు

అలా అనుకుంటే ఎలా కుదురుతుంది" అన్నాడు శేఖర్.

వాదిస్తే రంగం చెడుతుందని వూరుకున్నారు.

వీళ్ళ తెలివి నా ముందా — కాలరు సరిచేసుకున్నాడు.

మర్నాడు పురోహితుడు వచ్చి, లెక్కలు కట్టి, అమ్మాయిజాతకానికి ఈ ముహూర్తం పనికి రాదు అన్నాడు.

"ఇంటికెళ్ళి లెక్కకట్టి చెబుతా" అని వెళ్ళిన పురోహితుడు మర్నాడు కూడా రాలేదు.

శేఖర్ కబురు చేశాడు.

శ్రాద్ధ కర్మలకి పొరుగూరు వెళ్ళారని, వారం రోజులదాకా రారని జవాబు వచ్చింది.

ఇదేం అపశకునం శేఖర్ గొణుక్కున్నాడు.

"మేము తెలియజేస్తాం. కంగారు పడకు అల్లుడూ" అన్నారు వెళ్ళిపోతున్నశేఖర్‌తో.

రోజులు లెక్కపెడుతున్నాడు శేఖర్. అవి రెండు నెలలుగా మారాయి. భార్యవచ్చే సూచనలు కనిపించలేదు.

మావగారి ముందు చిటపట లాడాడు.

ఆయన మాట మాట లాడకుండా, "ముహూర్తాలేవో వున్నాయిగాని సరిపోడంలేదు."

"ఆదివారం ప్రయాణం చేయిద్దామంటే పడమర దిక్కుకి ప్రయాణ వారశూల. వెళ్ళకూడదు అంటున్నారు."

"సోమవారం మాకు అచ్చిరాలేదు."


"మంగళవారం నాడు పుట్టింటి ఆడబడుచుని ఎవరూ పంపరు. అది నీకూ తెలుసు."

"బుధవారం మా వూళ్ళో సంత జరుగుతుంది: ఆవేళంతా హడావుడి."

"గురువారం ప్రయాణం కమ్మందామంటే వృత్తి మెతకరోజు. వ్యవహారం నామ్మడుగా వుంటుంది."

"శుక్రవారం పసుపూ కుంకుమ పెట్టి కూడదు అంటారు. అదీగాక శుక్రవారం ప్రయాణము వారశూల."

"శనివారం దుర్ముహూర్తాలయి శని పట్టుకుంటే ఏడేళ్ళవరకు వదలదు



మంచి రోజు

అంటారు. ఎలా అల్లుడూ" అని చలపతి నిట్టూర్పు విడుస్తున్నారు.

"అలాగా! మరి ఎప్పుడు కుదురుతుందిట?" వ్యంగ్యంగా అన్నాడు శేఖర్.

"వీలు చూసుకొని బుధవారం రాజీ పంపాలి. ఆ రోజున మంచి ముహూర్తం చూడమని శాస్త్రులుగారికి చెప్పాను."

"తొందరగా చూడమనండి" గుడ్ బై చెప్పాడు శేఖర్.

పోస్టాఫీసుల్లో కవర్లు ఖర్చు అవుతున్నాయి. పోస్టుమెన్ శ్రమ పడుతున్నారు.

నాలుగు కబుర్లు పంపితే ప్రయోజనం లేని సమాధానాలు వచ్చాయి. శేఖర్ విసిగిపోయాడు.

పెళ్ళి సమయంలో వున్న మధ్యవర్తిని కలుసుకొని, మరో పెళ్ళిచేసుకోబోతున్నట్టు తెలియజేశాడు.

మధ్యవర్తి కంగారుపడి అడిగేడు.

"అదంతే. ఆ అమ్మాయితో కాపురం నాకునచ్చలేదు. నేను చేయలేను. ప్లీడరుతో సంప్రదించాను. విడాకులకి నోటీసు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు" చెప్పాడు.

విషయం వైర్‌లెస్‌లా వెళ్ళిపోయింది.

సారె పుచ్చుకొని, కూతురితో హడావుడిగా వచ్చేశారు చలపతిగారు.

"అదికాదు అల్లుడూ, ఏదైనావుంటే మనం మనం చూసుకోవాలి, చర్చించుకోవాలి. అంతేగాని, వాళ్ళముందు వీళ్ళముందు అంటే పరువు ప్రతిష్ఠలు దెబ్బతినవూ. నవ్వులపాలయిపోమూ" అన్నారు మెల్లిగా ఇల్లరికం రానంటున్న అల్లుడితో.

శేఖర్ నవ్వి వూరుకున్నాడు.

నాకు ఏమీ బాగుండదన్న శేఖర్ భార్య ఇద్దరు పిల్లల తల్లి అయి, సంసారాన్ని బాగానే లాగుకొస్తోంది.

"మీ నాన్నకి హఠాత్తుగా మంచిరోజు నిలా కుదిరిందోయ్" అనేవాడు శేఖర్ అప్పుడప్పుడు నవ్వుతూ.

ఆవిడ మూతి మూడు వంకర్లు తిప్పేది.

"మా యింటి దగ్గర వుండిపోతే, హాయిగా వుండేది. ఇల్లరికమూ అంటూ బెట్టు చేశారు." శేఖర్ మూడ్ బాగున్నప్పుడు ఇప్పటికీ దెప్పుతూనే వుంటుందావిడ.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

వి. వి. ఎస్ ఆర్ అత్రి

యవ్వనంలో 18—22 ఉన్న యువకుడికి అత్యవసరమైనది ఏమిటి చెప్తారా?

చదువు. చదువు. చదువు. ఈ వయస్సులో చదువు రాకపోతే— భవిష్యత్తులో బాధపడతారు.

జి వి ఎల్ ఎన్ ఎస్. బరంపురం

అఖిల భారత తెలుగు రచయితల సమ్మేళనంలో లక్ష మెదళ్ళకు ఒకే కదలిక కల్గింది. అదే మీతో చెప్పనాండీ! రమాలక్ష్మి అరుద్రలు హాజరు కాకపోవడం. ఎందుకంటే అంతదంపతి ఛమ్మకు దిగవలసి వచ్చింది? •

లక్ష మెదళ్ళ నిజంగా ఒక్కడ ఒక్కలాగే కదిలితే— ఇదిగో నా సమాధానం స్వామీ! 1 నేను మొదటే రాలేనని ప్రకటించి రాశాను. 2 రైలు మా తొంగరిది కాదు ఒక్క రోజులో దూర ప్రయాణపు టిక్కెట్టు కొనేసి ఫారం పట్టుకుని ఎక్కి కూర్చుండుకు! దేనికైనా నాల్గు రోజులైనా వ్యవధి ఇవ్వరే రాలేదని ఆడి పోసుకోడం— అన్యాయం కూడా. అయినా సభలు సవ్యంగా జరిగాయి కదా. దేశానికి అది ముఖ్యం గాని మా 'దంపతి సమ్మె కాదని లక్ష మెదళ్లలో కదలికను తెలియచెప్పండి.! (లక్ష మెదళ్ళ అతిశయోక్తి బాగుంది నాకు!)

వి ఆర్ ఆర్. కలకత్తా

మనిషికి సంతృప్తి ఎప్పుడు కల్గుతుంది?

కష్టం, దుఃఖం కర్తవ్యం యింకా వుండాలని పిస్తుంది. గుడి ప్రాపుగారి కథ విన్నారెప్పుడూ వినలేదా!

సంసారం అంటే ఎలా వుండాలి?

పది చక్రాలు మీద సాగే బండిలాగా సాఫీగా వుండాలి. మధ్య గోల కాకూడదు. కింకిల్లా డుతూ వుండాలి. పాటా మంటిడి చోటులేని సంసారం ముసగడానికి సిద్ధపడుతున్న నావ— అని గ్రహించాలి.

జి. సి. పి. ఆర్. ప్రొద్దుటూరు

మీరు ఫిలిం సెన్సారు సభ్యులు కదా! అడ దంటే అలుసా సినిమా మా ముందు కొచ్చిన ప్పుడు— సినిమా మొత్తం ఎందుకు బహిష్క రించలేదు? లేక మీరా రోజు వెళ్ళ లేదా?

రెడ్డిగారూ— సెన్సారు గురించి ముందు తెలుసుకోవాలి. 1 ఏ ఒక్క సభ్యుడికీ చేతిలో అధికారం వుండదు. కాబినేట్ బాధ్యత లాగే— బాధ్యత అందరిదీను. ఏ ఒక్కరిదీకాదు కూడా. 2 ఏ చిత్రం పూర్తిగా బహిష్క రించే హక్కు బోర్డుకి లేదు. (బహిష్కరింప చేయగల శక్తి ప్రేక్షకులకి వుంది— అది మీకు తెలియదు!) 3 ప్రతి కట్ చేసిన భాగం గైడ్‌లైన్సుని అతిక్రమించి వుండ కూడదు. నిర్మాతగారు ప్రతి కట్‌కీ ట్రైబ్యునల్ వారిదాకా వుంటే కోర్టుకి వెళ్ళ వచ్చును. 4 అందరు సభ్యులూ అన్ని సినిమాలూ చూడరు. మెజారిటీ అభిప్రాయానికే ప్రాతినిధ్యం. ఇక ఇలాంటి సంకెళ్ల నడుమ— సంఘంలో ఆడ దంటే వున్న మహా గౌరవం దృష్ట్యా సినిమాల్లో స్త్రీని ఎలా చిత్రిస్తారో చిత్రించి చూపిస్తున్నందుకు మీలాంటి ప్రేక్షకులు— డబ్బిచ్చి చూస్తున్నారు కదా!! చూడండి ఈ సారి చూడదగని, చూపదగని దృశ్యాలు, మాటలు, పాటలు చూశామనుకున్నప్పుడు యిలా ఒకటీ అరా సభ్యులకి రాసి ప్రయోజనం లేదు. వేలాది మంది రీజియనల్ ఆఫీసర్, ఫిల్మ్ సెన్సారు బోర్డు, శాస్త్రిభవన్, 35 హాడ్డోస్ రోడ్డు, మద్రాసు— 7. కి ఉత్తరాలు రాసిపడేయండి లేదా మీ సమీపాన శాఖామంత్రుల దృష్టికి తీసుకు రండి. లేదా థియేటర్ ముందు ధర్నాకి దిగండి.

కె వి. కె జడ్చెర్ల

మనిషి మనిషితో మనసు విప్పి మాట్లాడ లేక పోవడానికి కారణం ఏమిటి?

నిజం భరించలేని పిరికితనం, నిజాయితీని శంకించే సంకుచితత్వం.. యివి ప్రముఖంగా వున్నప్పుడు ఎలా/ఎండె గుండెతో మాట్లాడు తుంది?

మానవ జీవితానికి పరమావధి ఏమిటి?

స్వసుఖం. పరనింద!

మానవులకు, దానవులకు, దేవులకు పోలిక లేక తేడా ఏమిటి?

ఏం లేదు— ప్రతి జీవిలోనూ ఈ మూడూ కద్దో గొప్ప తేడాలు వుంటూ వుంటాయి.

సి. హెచ్ ఎస్ ఆర్. డోర్నకల్

ఈ రోజుల్లో ఆడవాళ్ళు దొంగతనం చేయ డం కూడా సమాన హక్కు అంటారా?

కాదు— ప్రతి మొగవాని వెనుకా వో స్త్రీ వుండే తీరు తుందన్న దానికి నిదర్శన.

ఏ. వి. ఎస్. ఆర్. హిందూపూరు

మన దేశంలో సగం జనాభా ఏమీ గడించ కుండా కేవలం తినడమే వృత్తిగా కలవాళ్ళట, వాళ్ళే స్త్రీలట, కామెంట్ స్కీజ్?.

రోజులు మారేయట, సంపాదించిన దాన్ని కూడా లాక్కు తినే బలగిల్లాంటి జాతి కొత్తగా బయల్దేరిందట! మీకింకా తెలియదా?! ●



ఉత్తమ నటిగా 1978 సం. జాతీయ బహుమతి పొందిన శ్రీమతి శారదను యిటీవల మద్రాసులో 'కళాసాగర్' సంస్థ ఘనంగా సన్మానించింది. పట్టు శాలువ, పంచలోహముల ప్రత్యేక విగ్రహంతో ఊర్వశిని సత్కరిస్తున్న శ్రీమతి లలితా రత్నం బి. వి. ఎస్. ఎస్. మణిని ఫొటోలో చూడవచ్చును.

'గుండె' ఆగిపోతే రోగి మరణించినట్లేనా ? . . .

గుండె కొట్టుకోడం నిలిచిపోయి — ఊపిరి ఆడటం మానేయగానే — వైద్యులు రోగి "మరణించా"డని ప్రకటించేస్తారు కాని, ఇది సరికాదని, ఈ రెండు ప్రక్రియలు నిలిచిపోగానే, జీవకణాలలో రసాయనిక ప్రక్రియ నిలిచిపోదనీ, వెన్నుపాముకు మెదడుకు సందేశాలంది శరీరం పని చేసే అవకాశాలు పూర్తిగా 'చచ్చి'పోవని ఈ మధ్యనే మాస్కోలో సమావేశం ఐన "పునరుజ్జీవన వైద్య శాస్త్రవేత్తలు" చర్చించి ఒక తీర్మానానికి వచ్చారు. ఈ సభలో పోలెండు, తూర్పు జర్మనీ, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఇటలీ మొదలైన అనేక దేశాల నుండి వచ్చిన వైద్యనిపుణులు పాల్గొన్నారని — ఎ. పి. ఎన్. విజ్ఞాన శాస్త్ర వ్యాఖ్యాత శ్రీ ఎస్. వినోకురోగా ఒక ప్రత్యేక వ్యాసంలో వివరంగా రాశాడు.

వైద్యరీత్యా "మరణించిన" రోగికి వెంటనే ఆధునిక పరికరాలు, అత్యున్నత స్థాయి నిపుణుల చికిత్స లభ్యమైతే "మరో సారి" మృతుడు లేచి బతికే అవకాశాలు వుంటాయని— ఈ "మళ్లీ ప్రాణంపోసే" వైద్య శాస్త్ర వేత్తల అభిప్రాయం. ఈ అకాడమీ మెంబరైన డాక్టర్ వ్లాడిమిర్ నెగోవ్స్కీ అభిప్రాయంతో ప్రాణవాయువు తీసుకోలేకపోయినంత మాత్రాన రోగి చనిపోయినట్లు కాదు. మరో పది పదిహేను నిమిషాల దాకా "రోగి"కి వైద్యులు తమ శక్తి, విజ్ఞాన తపస్సును ధారపోసి బ్రతికించే అవకాశాలుంటాయి.

డా. నెగోవిస్కీగారు తమ పరిశోధనాలయంలో కొందరు రోగుల్ని "వైద్యు"లు "మరణించాడ"ని ప్రకటించిన తర్వాత 8 నుంచి ఇరవై నిమిషాల లోగా కొందరికి తిరిగి కొంత కాలమైనా ప్రాణ మొచ్చేలాగ చికిత్స చేశారట !

ఐతే తిరిగి బ్రతికిన రోగికి గల అసలు రోగాన్ని నిరోధించి దానివల్ల శరీరం విషపూరితం కాకుండా, మెదడు "పాడై"పోయి రోగి తిరిగి పరలోక యాత్రోన్ముఖుడు గాకుండా చెయ్యడమే ఇప్పుడు సాధ్యం కాకుండా వుంది. ఆదిశలోనే ఈ "పునరుజ్జీవన వైద్య నిపుణులు" అహోరాత్రాలు తమ కృషి సాగిస్తున్నారు.

"చనిపోయాడు" అని మామూలు డాక్టర్ చెప్పాక — మరో ఐదునుంచి ఇరవై నిమిషాల లోగ, మెదడు పని చేసి తిరిగి సందేశాలు పంపి, గుండెని వెన్ను పామునీ "మేల్కొలి"పే దిశలో కొనసాగే అపురూపమైన కృషి ఈ వైద్యుల కీర్తిగా వస్తుంది. [★★★]

అవీ - ఇవీ - అన్నీ

శ్రీపాదవారి చిన్న కథలపై పరిశోధన : పిహెచ్ డి.

కథకచక్రవర్తి, గౌతమి కథకులు స్వర్గీయ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి చిన్న కథలపై సమగ్ర పరిశీలన వ్రాసి సమర్పించినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం (వాల్తేరు) వారు, కాకినాడ పి. ఆర్ ప్రభుత్వ కళాశాల తెలుగు లెక్చరర్ శ్రీ చామర్తి కనకయ్యకు 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' డిగ్రీ ఇచ్చినట్లు ప్రకటించారు.



శ్రీ కనకయ్య, 'కనక్ ప్రవాసి' అనే కలం పేరుతో కథకునిగా, విమర్శకునిగా తెలుగు పత్రికా పాఠకులకు చిరపరిచితులు. 'అద్దానికి అటూ ఇటూ', 'పతివ్రత', 'ఒప్పందం' మొదలైన కథా సంపుటాలు ఇదివరలో వీరు ప్రకటించారు.



గుజరాత్ రాష్ట్రంలో కూచిపూడి నాట్య గురువుగా అపురూప సేవలు చేసిన శ్రీ సి.ఆర్. ఆచార్య రాష్ట్రపతినుంచి అవార్డు స్వీకరిస్తున్న దృశ్యం.

సౌరశక్తితో బ్యాటరీలు

రోజు రోజుకు ప్రపంచం ప్రగతిపథంలో ముందుకు సాగుతూనే యున్నది. వచ్చే తొమ్మిది వందల ఎనభై ఐదవ సంవత్సరం నాటికి తయారవుతుందని అనుకున్న సౌరశక్తి బ్యాటరీలు పశ్చిమ జర్మనీలోని హీల్ బ్రాన్‌లో అప్పుడే తయారు చేశారు. ఇవి తయారు చేయటం కూడా చాలా చౌక. ఒకనాటి సౌరశక్తిని తయారు చేయడానికి యాభై ఐదు పర్యాయాలు మార్కులు మాత్రమే అవుతుంది. అంతరిక్షంలో ఉపయోగించడానికి తయారు చేశారు. బాన్ యొక్క పరిశోధనా వ్యవహారాల మంత్రిత్వశాఖ మామూలు విద్యుత్ స్టేషన్లకు అయ్యే ఖర్చుకోటి సౌరశక్తిని తయారుచేసే కర్మాగారములు అభివృద్ధి చేయడానికి తలపెట్టిన కార్యక్రమాలలో యీ పౌకరకం సౌరశక్తి బ్యాటరీలు తయారయినాయి. అంతేగాదు హీల్ బ్రాన్ శాస్త్రజ్ఞులు ప్రపంచ వసుంధరంతా సౌరశక్తి బ్యాటరీల ద్వారాలను తయారుచేయగలరని ఆశిస్తున్నారు.

అరటికాయ సూప్

కావలసిన వస్తువులు : అరటికాయ కోరు ఒక కప్పు, సన్నని, ముక్కలుగా తరిగిన ఉల్లిపాయలు పావుకప్పు, నూనె ఒక టేబుల్ స్పూను, కొద్దిగా రోస్టు చేసిన బ్రెడ్ ముక్కలు తగినన్ని, పాలు మూడు టేబుల్ స్పూన్లు, తగినంత ఉప్పు, మిరపపొడి, మిరియాల పొడి.

తయారుచేసే విధానము : బాణలి పొయ్యిపై పెట్టి నూనెపోసి కాగాక ఉల్లిపాయ ముక్కలు, అరటికోరువేసి కలుపుతూ బాగా వేయించాలి. ఈ మిశ్రమం వేగాక కొద్దిగా నీరుపోసి, దానికి ఉప్పు, మిరియాల పొడి కూడా వేసి మరిగనివ్వాలి. అరటికాయ కోరు బాగా ఉడికాక పాలుపోసి మరో రెండు నిమిషాలు సగనివ్వాలి. తర్వాత మిరప్పొడి, రోస్టు చేసిన బ్రెడ్ ముక్కలు వేసి మరోసారి బాగా కలిపి దింపేసి, వేడిమీదనే సర్వ్ చేయాలి.

— గార్ల సరస్వతి

సీరియల్

ఈ వారం (4 5- 79) పత్రికలో సీరియల్ 'జీవిత మాధుర్యం' రచన యర్రగుంట్ల వరలక్ష్మీదేవిగారు ఇప్పటి వరకూ చాలా బాగా, మనుష్యులను ఆకర్షించేటట్లుగా వ్రాశారు కాని ఈ వారం సీరియల్ కేవలం అరుణాదేవి, వినోదమూర్తి సీరాద అసహ్యం, కలగటానికే అన్నట్లు రెప్పలని తెలిసిపోతుంది. అందరి దృష్టిలో ఇప్పటి వరకూ ఎంతో

ఉత్తరాలు


అస్పష్టమైన వడవడలో ఉన్న వినోదమూర్తిని, చంచల స్వభావిగా చిత్రీకరించారు ఎంత ప్రాముఖ్యం వ్యక్తంలో ఉన్నా, మనుష్యులను గుర్తించక పోవటం, అసాధారణంగా సినిమాల్లో జరుగుతాయి. అందులో అశోక్‌ని దగ్గర ఉంచాలని అనేది రచయిత్రిగారి ఉద్దేశ్యం అయ్యి ఉండాలి

కవిత, (విశాఖపట్నం.)


సీరియల్, 'ఇది ఒక సింధూరం' మనుష్యుల్ని ఆకట్టుకుంది దానికోసం పత్రికకోసం ఎదురు చూడవలసి వస్తుందేమో అనిపిస్తోంది.

ఇక 'జీవిత మాధుర్యం' అసాంగా సాగిపోతున్నారేమో అనిపిస్తోంది కథలు రెండూ బాగున్నాయి. జి. వి. జి గారి సీరీస్ మనుష్యుల్ని ఆకట్టుకుంటోంది. కథల సంఖ్య ఎక్కువ చేస్తే బాగుంటుంది

ఎల్. సంధ్య (రాజమండ్రి)



Printed and Published by S Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


కొన్ని ఆకర్షణలు
మా ఊరి సమస్య
అరణ్య కాండ
ఇది నారీ దృక్పథం
మద్రాసు సినీ డైరీ
విజయవాడ సినిమా వార్తలు
గ్రంథ సమీక్షలు
వారఫలాలు
డాక్టర్ కబుర్లు
ప్రేక్షకుల తీర్పు
ఆయుర్వేద సుభాషితాలు